ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సుముద్ర గర్భంలో 900 అడుగుల లోతున భారీ బిలం 5లో
పాడేరు ఘాట్‌లో దుర్ఘటన.. ముగ్గురు మృతి 7లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

27-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 86, పేజీలు : 10+4 వెల : 6.50

## ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా

### కృష్ణాజిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత
### విజయనగరంలో అతితక్కువ
### ఫలితాలు విడుదల చేసిన మంత్రి బొత్స



**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు బుధవారం సాయంత్రం విడుదలయ్యాయి.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విడుదల చేసారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 61శాతం ఉత్తీర్ణత,రెండవ సంవత్సరంలో 72శాతం ఉత్తీర్ణత లభించింది. గతనెలలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. కేవలం 22 రోజుల్లోనే ఇంటర్మీడియెట్ బోర్డు ఈ ఫలితాలను విడుదల చేయడం గమనార్హం.మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 4.33లక్షల మంది హాజరయ్యారు.ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 3.79మంది హాజరయ్యారు.వృత్తి విద్యా కోర్సులకు 83,749 మంది హాజరయ్యారు.ఈ ఏడాది పరీక్షా సమయానికి నిమిషం ఆలస్యమైన అనుమతించని పరిస్థితులున్నాయి,ఇంటర్ మొదటి సంవత్సరంలో 2.66 లక్షల మంది, సెకండ్ ఇయర్‌లో 2.72లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. లభించిన సమాచారాన్ని అనుసరించి ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ ఫలితాల్లో విద్యార్థినిలే అత్యధికంగా ఉత్తీర్ణత ≫2

# పిల్లలందరూ లీడర్లు కావాలి

### ప్రతి విద్యార్థి సత్యనాదెళ్ల అవ్వాలి
### మంచి జరిగితే మీరే నా వెంట రండి
### నార్పల సభలో సిఎం జగన్
### వసతి దీవెన కింద బటన్ నొక్కి నిధులు మంజూరు చేసిన సిఎం



బుధవారం నార్పలలో జరిగిన విద్యార్థి వసతి దీవెన కార్యక్రమంలో నిధులు విడుదలచేస్తున్న సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో :** నా ధైర్యంమీరే.. నా ఆత్మ విశ్వాసంమీరే..నా నమ్మకం మీరే.. మీ అందరి తోడు జగనన్నే కావాలి, మీ ఇంట్లో జగనన్న వల్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో మేలు జరిగిందో లేదా చూడండి. మంచి జరిగిందని నమ్మితే.. మీరే సైనికులుగా నా వెంట రండి. మీ జగనన్న ఎవరినీ నమ్ముకోలేదు. ఆ దేవుడిని నమ్ముకున్నాడు. ప్రజలైన మిమ్మల్ని నమ్ముకున్నాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అబద్దాలను, మోసాలను నమ్మకండి రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని మోసపూరిత మాటలతో మీ ముందుకు వస్తాడని ఆయన ప్రజలకు హెచ్చరించారు.

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో విద్యార్థి వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేసే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ≫2

# పేలిన పాతర

- చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం
- 10 మంది జవాన్లు, డ్రైవర్ హాతం
- దురదృష్టకర చర్య: సిఎం భూపేష్ బఘేల్
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరా

**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోసారి పంజా విసిరారు. అదును చూసి భద్రత బలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడు జిల్లాలోని అరస్‌పూర్ ప్రాంతంలో బుధవారం జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈఘటనలో 11మంది జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్ టీంకుచెందిన వారుగా గుర్తించినట్లు ఆర్మీ అధికారులు,బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.మృతులలో 10 మంది డీఆర్జీ జవాన్లు, 1 డ్రైవర్ ఉన్నట్లు అధికారికంగా వెల్లడించారు. వీరిలో హెడ్ కానిస్టేబుల్‌లు జోగా సోధి, మున్నా రామ్‌కడ్తి, సంతోష్‌తమో, కానిస్టేబుల్‌లు దుల్గో మాండవి, లక్ష్మ మార్కం, జోగా కవాసి, హరిరామ్ మాండవి, రాజురామ్ కర్తమ్, జైరా పొడియం, డ్రైవర్ ధనిరామ్ యాదవ్‌లుగా గుర్తించినట్లు వివరించారు. కాగా మృతదేహాలను, క్షతగాత్రులను రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ≫2



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## యర్రగొండపాలెం ఘటనపై గవర్నర్‌కు టిడిపి ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అరాచకాలు హద్దులు దాటుతున్నాయని టిడిపి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు చేసారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించిన టిడిపి నేతలు స్వయంగా విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు పత్రాన్ని అందజేసారు. అనంతరం ఆ పార్టీ నాయకులు వర్లరామయ్య, బొండా ఉమా, పీతల సుజాత రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ ఉద్దేశపూర్వకంగా పోలీసుల సహకారంతో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. యర్రగొండవాని పాలెంలో మంత్రి సురేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడులు నిర్వహించారన్నారు. ఇదే అంశాన్ని గవర్నర్‌కు వివరించామన్నారు.ఆయన సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి తమ పార్టీ కార్యకర్తలపైన, ప్రశ్నించిన వారిపైన జరుగుతున్న దుర్మార్గపు దాడుల గురించి వివరించామన్నారు. గవర్నర్ తమ మాటలు సానుకూలరీతిలో విన్నారన్నారు. యర్రగొండపాలెం ఘటనను తీవ్రంగా తీసుకుంటున్నామన్నారు.




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



బుధవారం బాదల్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# బాదల్‌కు ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పంజాబ్ సిక్కు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ భౌతిక కాయాన్ని ప్రధాని మోడీ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మొహాలిలోని ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన మహానేతకు ఆయన ఘననివాళి అర్పించారు. బాదల్‌మృతికి సంతాప సూచకంగా పంజాబ్‌ప్రభుత్వం బుధవారం సెలవు ప్రకటించింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు రాష్ట్రంలో ఒక్కరోజు బాదల్‌కు గౌరవ సూచకంగా మూసివేసారు. చండీఘర్‌పోలీసులు కూడా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు పలు మార్గదర్శకాలు జారీచేసారు. అకాలిథల్‌పార్టీ కేంద్ర కార్యాలయం సెక్టార్ 28 నుంచి ఈ ట్రాఫిక్ సూచనలు అమలుకువస్తాయి. బాదల్ భౌతిక కాయాన్ని కేంద్ర పార్టీకార్యాలయానికి సందర్శకుల వీక్షణార్థం తీసుకువస్తున్నారు. గురువారం ఆయన స్వగ్రామం ముక్త్‌సర్ జిల్లాలోని బాల్‌గ్రామంలో అంత్యక్రియలునిర్వహిస్తారు. బాదల్ పంజాబ్‌కు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసారు. 1970ల్లో కేంద్ర మంత్రిగాకూడా పనిచేసారు. పార్టీరహితంగా ఆయన మృతికి వివిధ ప్రముఖులు,నాయకులు సంతాపాలుప్రకటించారు. ప్రధానిమోడీతోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్‌మాన్ ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాష్ట్రంలో దిగ్గజ నేతగా వెలుగొందన ప్రముఖ నేత తమకు లేకుండా పోయారని పంజాబ్‌సిఎం నివాళి అర్పించారు.

# మే 1 నుంచి వేసవి సెలవులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు వేసవి శెలవులను ప్రకటించింది. మే1వ తేదినుంచి జూన్11వ తేది వరకు ఈ సెలవులు కొనసాగుతాయి.ఆ మేరకు ప్రభుత్వం పాఠవాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.తిరిగి పాఠశాలలు జూన్ 12వ తేది సోమవారం నుంచి ప్రారంభమవుతాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ పేరిట విడుదల చేసిన ఉత్_ర్వుల్లో వెల్లడించింది.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉత్తర్వులకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ హెచ్చరించింది. ప్రస్తుత విద్యాశాఖకు సంబంధించిన తుది పరీక్షలు ఈ నెల 29న ముగుస్తాయి.వేసవి శెలువులు అనంతరం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే నూతన విద్యాసంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యాకానుకను అందించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది.ఇప్పటికే పాఠశాల విద్యార్థులకు అందించే స్కూల్‌బ్యాగులు,షూలు,ఏకరీతి దుస్తులు,స్టేషనరీ తదితరంశాలపై సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.వేసవిలో విద్యార్థులు బయటకు రాకుండా వారిలో సృజనాత్మకతను పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# పిల్లలందరూ లీడర్లు కావాలి

మేరుగ నాగార్జున, రాష్ట్ర విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులు పాల్గొన్న సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీరుపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పంచతంత్రంలో పులి, బంగారు కడియం కథ చెప్పి, ఆ కథలో ముసలి పులి తరహాలోనే చంద్రబాబుతీరు ఉందని ఆయన వివరించారు. క్రమం తప్పకుండా నరమాంసం తినే పులి ముసలిది అయిపోయింది. వేటాడే శక్తి, పరిగెత్తే ఓపిక పులికి పోయింది. ఉన్నచోటనే కూర్చుని నాలుగు నక్కలను పులి తోడేసుకుంది. మనుషులను ఎలా తినాలని ప్లాన్ చేసింది. బంగారు కడియం ఆశ చూపి మడుగులోకి మనుషులను దింపి చంపితినేది. దీంతో ఆ పులిని నమ్మేవారు కాదు. అయినా సరే ఆగక నేను సీనియర్ మోస్టు పులిని ఈ అడవిలో 40 ఏళ్ల ఇండస్ట్రీ అనే మాటలు చెప్పేది. నేను గతంలో నరమాంసం తినేవాన్ని ఇప్పుడు మంచోన్ని అయిపోయాను, ఇప్పుడు తినదలచుకోలేదని చెప్పేది. ఆ విధంగా ఆ పులి నమ్మించి కాస్తో కూస్తో నమ్మేవాళ్లు బంగారు కడియాల కోసం మడుగులోకి దిగితే.. మళ్లీ పులి చంపుకుని తినేది ఈకథ ద్వారా ఆ ముసలిపులి ఎవరంటే.. టిడిపి నేత చంద్రబాబుఅని కథ చెప్పి సీఎం జగన్‌మోహన్ రెడ్డి వివరించారు. అపద్దాలు ఆడే వారిని వంచకులను వెన్నుపోటు పొడిచే వారిని మాయమాటలు చెప్పే వారిని ఎలాంటి పరిస్థితుల్లో నమ్మవద్దని, ఆ ముసలాయన ఎవరో కాదు నారా చంద్రబాబునాయుడు అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సబికులకు వివరించారు. జాబు రావాలంటే బాబు రావాలని, చంద్రబాబు మళ్లీ చెబుతున్నాడు. ఆ మనిషికి ఇంకా బుద్దే రాదని గతాన్ని గుర్తుకు తెచ్చుకోమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో ఉన్న బంగారు తిరిగి రావాలంటే.. బాబురావాలి, పిల్లలకు ఉద్యోగాలురావాలంటే బాబురావాలని టిడిపి అధికారంలోకి రాక ముందు ప్రకటనలు ఇచ్చారని టిడిపి అధికారంలోకి వచ్చాక ఏమి చేయలేదన్నారు. నెలనెలా నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేశారు. ఎన్నికలకు ముందు పింఛన్లు ఇస్తానని, పొదుపు సంఘాలకు ఏదో చేస్తానని హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత పొదుపు సంఘాలకు 14,200 కోట్లు మాఫీ చేయలేదని, సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేశాడని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత చంద్రబాబునాయుడు పాలనపై విరుచుకు పడ్డారు. ఇదే పెద్ద మనిషి మళ్లీ టేపరికార్డు ఆన్ చేశారని, అవే డైలాగులు చెబుతున్నాడని ఆయన మాయ మాటలు, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

**మన పిల్లలంతా సత్యనాదెండ్లలా తయారు కావాలి :**

మన పిల్లలు అత్యుత్తమంగా తీర్చి దిద్దేలా వైఎస్సార్సీ ప్రభుత్వం విద్యా సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ ప్రయత్నాలు కేవలం ఉద్యోగాల కోసం కాదు, లీడర్లుగా వారిని తీర్చి దిద్దాలని తపన పడుతున్నానని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మన పిల్లల్ని లీడర్లుగా చేసేందుకే జగనన్న ఆలోచిస్తున్నాడు. మన పిల్లలంతా మైక్రో సాఫ్ట్ సత్యనాదెండ్లలా తయారు కావాలి. ఒక్క సత్యనాదెండ్ల నాదెండ్ల కాదు, ప్రతి ఒక్కరూ సత్యనాదేండ్ల కావాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల హర్ష ధ్వనుల మధ్య వెల్లడించారు. స్కూళ్లల్లో ఐఎఫ్‌పి ప్యానల్స్ పెడుతున్నాం, డిజిటల్ క్లాసురూముల ద్వారా పాఠాలు చెప్పబోతున్నాం, రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లతో ప్రైవేట్ స్కూల్స్ పోటీ పడాల్సి వస్తుందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా ఇస్తున్నాం. వచ్చే జూన్ నెల నుంచి నాడు-నేడు మొదటి దఫా పూర్తి చేసుకున్న 15,750 స్కూళ్లలో 6వ తరగతి ఆపై చదువులకు సంబంధించి దాదాపు 30,230 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ లాక్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నాం. డిజిటల్ బోధన వైపు ప్రభుత్వ స్కూళ్లు అన్ని అడుగులు వేస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లల్లో మొదటి సారి సబ్జెక్టు టీచర్స్‌ను తీసుకొచ్చిన ఘనత ఈ నాలుగేళ్ల పాలనలో కనిపిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో రోజుకో మేనూతో గోరు ముద్ద కనిపిస్తోంది. ప్రభుత్వ బడులన్నీ నాడు-నేడుతో రూపురేఖలు మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ స్కూళ్లు కూడా పిల్లలకు ట్యాబులు ఇవ్వక తప్పదు. వారు కూడా 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయనవెల్లడించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన వివరించారు. ప్రపంచంలో లీడర్లుగా చేసేందుకే నేను కృషి చేస్తున్నా, మీ అందరికీ ఒక్కటే చెబుతున్నా నాలెడ్జి ఈజ్ ఏ పవర్ అంటారు. ఎడ్యుకేషన్ ఈజ్ ఏ నాలెడ్జ్ అన్నది గుర్తు పెట్టుకోవాలి, మీరు ఎదగాలి. మీ జగనన్న మీ గురించి ఆలోచన చేస్తోంది ప్రపంచంలో బ్రతకడానికి మాత్రమే కాదు ప్రపంచంలో మిమ్మల్ని లీడర్లుగా చేసేందుకు మీఅన్న ఆలోచన చేస్తున్నాడని ప్రతి విద్యార్థి తనకు తాను నిరూపించుకోవా లన్న నిశ్చయం ఉండాలన్నారు. మంచి డిగ్రీలు కూడా మీ చేతిలోకి అందుబాటులోకి వస్తే.. ఆ తర్వాత ప్రపంచం మీ చుట్టూ తిరుగుతుందని ఆ విషయాలు గుర్తించుకుని బాగా చదవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈసభలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామ చంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, పోతుల సునీత, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం నార్పలలో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

# సిఎం హెలీ కాప్టర్‌కు సాంకేతిక లోపం

## రోడ్డు మార్గాన నార్పల నుంచి పుట్టపర్తికి వెళ్లిన సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనలో హెలీక్యాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో నార్పల నుంచి పుట్టపర్తికి రోడ్డు మార్గాన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గాన వెళ్లిన సమయంలో ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి వద్ద రైతులు తమకు నష్ట పరిహారం ఇవ్వాలని సిఎం కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదల ఇళ్ల స్థలాల కోసం 210 ఎకరాలు ఇచ్చామని, దానికి పరిహారం ఇవ్వలేదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. సిఎం కాన్వాయ్‌ను రైతులు అడ్డుకునే ప్రయత్నం చేయగా సిఎం జగన్ భద్రతా సిబ్బంది వారిని పక్కకు లాగి పడేశారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అనంతపురం జిల్లాపర్యటనకు వచ్చారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేశారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత బుధవారం నార్పలలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్‌కు మద్యాహ్నం 1:10కి చేరుకున్నారు. అక్కడ హెలీప్యాడ్ వద్ద 1:10 నుంచి 3:20 వరకు దాదాపు రెండు గంటల 10 నిమిషాలు సమయం వెచ్చించి వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడివిడిగా మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకోవడం విశేషం. ఆ తర్వాత నార్పల హెలీప్యాడ్ నుంచి హెలీ కాప్టర్‌లో పుట్టపర్తికి వెళ్లాలనుకుంటే హెలీ క్యాప్టర్‌కు సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో బుధవారం మధ్యాహ్నం 3:20 గంటలకు నార్పల హెలీ ప్యాడ్ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి రోడ్డు మార్గాన బయల్దేరి వెళ్లారు.

# కొలిక్కి రాని ఏపి భవన విభజన సమస్య

## వారం తరువాత మరో సారి తెలుగురాష్ట్రాల అధికారుల సమావేశం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన సమస్య ఒక కొలిక్కి రాలేదు.బుధవారం ఎపి భవన్ విభజనపై కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ జిందాల్ అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమావేశం ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది.మరో వారం తరువాత తిరిగి సమావేశం కావాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం తరపున ఉన్నతాధికారులు ఆదిత్య నాథ్‌దాస్, ప్రేమచంద్రారెడ్డి, రావత్, హిమాన్షు కౌశిక్, తెలంగాణా ప్రభుత్వం తరపున రామకృష్ణా రావు, గౌరవ్ ఉప్పల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. తొమ్మిదేళ్లుగా ఒకే ప్రాంగణంలో ఏపీ, తెలంగాణా భవనాలు కొనసాగుతున్నాయి. తాత్కాలికంగా 58:42 నిష్పత్తి పద్ధతిలో గదుల విభజన, నిర్వహణ జరుగుతుంది. ఎపి విభజన తరువాత, విభజన చట్టం అమలుపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టింది.దేశరాజధానిలోని ఏపీ భవన్ విభజనపై తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులతో కేంద్రం సమావేశాలను నిర్వహిస్తూ వస్తుంది.ఈ అంశంపై ఇప్పటి వరకు ఏ సమావేశంలోను ఇరు రాష్ట్రాలు ఒక అభిప్రాయానికి రాలేదు.ఈ క్రమంలో నేటి సమావేశంలో పలు కొత్త ప్రతిపాదనలు తెర పైకి వచ్చినట్లు సమాచారం.ఢిల్లీలోని సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఏపీ భవన్ స్థలాన్ని జనభా నిష్పతిన పంచాల్సి ఉంటుంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 734896
2nd Prize Rs.7000/- 05281
3rd Prize Rs.3500/-
00796 24143 31860 36373 39504
57136 64163 81032 92761 98927
4th Prize Rs.200/-
1935 1945 3912 4062 4340 4854 5607
5628 5813 7858
5th Prize Rs.100/-
0417 1980 3245 3779 4064 4694 5512
7033 8289 9044
6th Prize Rs.50/-
0080 1508 3022 3802 5744 7672 8972
0142 1517 3160 3980 5909 7886 9154
0292 1654 3279 4413 5915 7920 9351
0476 1801 3284 4445 6053 7926 9369
0538 1897 3348 4465 6182 7949 9580
0717 1974 3364 4787 6206 8023 9728
0719 2195 3408 5148 6245 8094 9791
0810 2201 3433 5202 6280 8142 9799
0838 2465 3463 5245 6536 8436 9809
0864 2629 3673 5262 6801 8478 9918
0890 2656 3685 5484 6983 8628
0944 2730 3716 5505 7001 8640
1021 2907 3725 5613 7011 8852
1245 2952 3781 5668 7068 8884
1289 2967 3796 5736 7141 8934

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 229753
2nd Prize Rs.7000/- 81905
3rd Prize Rs.3500/-
08084 28344 32940 37095 43585
49393 52161 83712 83911 87464
4th Prize Rs.200/-
0141 0749 0934 2188 2250 3580 4614
6367 7234 8438
5th Prize Rs.100/-
0611 0922 2319 4513 5377 5422 6109
6916 7074 9251
6th Prize Rs.50/-
0102 1978 3844 5269 6948 8369 9338
0225 2022 3857 5303 6968 8398 9345
0374 2136 3975 5341 6990 8475 9361
0559 2148 4015 5369 7109 8544 9394
0743 2175 4030 5512 7119 8545 9722
0938 2318 4289 5579 7378 8724 9724
1005 2418 4344 5584 7446 8826 9743
1035 2539 4499 5909 7505 8831 9889
1291 2706 4508 6235 7535 8862 9944
1353 2900 4610 6249 7691 8864 9979
1357 3032 4689 6415 7720 8939
1526 3104 4795 6420 7831 9024
1683 3110 4907 6532 8181 9186
1906 3134 5160 6810 8293 9213
1950 3464 5206 6938 8296 9249

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 513864
2nd Prize Rs.7000/- 92600
3rd Prize Rs.3500/-
03577 08277 28559 48015 49657
54012 55561 57109 62595 78907
4th Prize Rs.200/-
0708 1916 2320 2778 4219 6876 7065
7245 7448 7955
5th Prize Rs.100/-
0043 0729 0921 1375 3597 4807 6439
6550 8475 8691
6th Prize Rs.50/-
0291 2133 3321 4851 6011 7120 8717
0417 2237 3366 4862 6153 7195 8892
0435 2268 3453 4967 6178 7196 8979
0489 2461 3538 5015 6302 7215 9237
0569 2491 3743 5055 6313 7365 9274
0584 2592 3813 5060 6453 7486 9630
0839 2647 3965 5177 6511 7659 9699
0906 2671 4023 5191 6542 7730 9711
1051 2686 4040 5291 6588 7748 9781
1078 2771 4178 5294 6926 7792 9852
1091 2846 4191 5335 6952 7984
1172 2929 4349 5400 7007 8163
1380 3043 4400 5437 7022 8438
1715 3095 4401 5584 7079 8521
1883 3143 4809 5672 7082 8658

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 342414
2nd Prize Rs.7000/- 95518
3rd Prize Rs.3500/-
29002 41488 46111 48451 59037
60661 82202 87248 87655 92854
4th Prize Rs.200/-
0322 0540 2032 2197 2684 3381 4547
5822 7905 8415
5th Prize Rs.100/-
0234 0244 0333 0656 1258 2733 3037
4687 5567 7568
6th Prize Rs.50/-
0003 1554 2579 3863 5404 7594 9275
0183 1611 2658 3923 5572 7671 9355
0260 1684 2890 4001 6010 7891 9433
0290 1819 2929 4105 6340 7917 9488
0317 1884 3114 4246 6386 7988 9552
0342 1947 3157 4291 6388 8091 9575
0475 1983 3230 4341 6401 8195 9712
0553 1998 3327 4415 6498 8444 9750
0722 2189 3388 4529 6534 8472 9790
0787 2219 3425 4675 6603 8536 9854
1087 2257 3550 4783 6726 8566
1162 2267 3637 5147 7280 8838
1497 2322 3669 5155 7440 9041
1515 2328 3718 5198 7515 9042
1534 2389 3787 5397 7570 9141

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 654489
2nd Prize Rs.7000/- 52993
3rd Prize Rs.3500/-
00050 09381 15926 23788 30980
31193 46113 57256 68822 88720
4th Prize Rs.200/-
0826 1904 2131 2787 3022 5541 8371
9202 9310 9840
5th Prize Rs.100/-
0027 1896 2537 3266 4445 5163 6348
7365 8724 9388
6th Prize Rs.50/-
0127 1833 2828 4307 6425 7466 8760
0272 1836 2896 4528 6632 7469 8778
0401 1909 2958 4949 6676 7495 8974
0514 2086 3156 5030 6781 7516 9184
0516 2237 3187 5085 6830 7537 9242
0716 2328 3323 5218 6840 7550 9371
0762 2382 3326 5279 6898 7681 9389
1085 2436 3709 5286 6947 7722 9489
1142 2464 3765 5362 6998 7740 9572
1224 2524 3849 5581 7015 7879 9755
1277 2541 3868 5651 7019 7919
1287 2586 3940 5657 7143 7921
1477 2598 4031 5869 7215 8009
1609 2620 4080 6123 7336 8380
1798 2650 4299 6352 7338 8578

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 158247
2nd Prize Rs.7000/- 65171
3rd Prize Rs.3500/-
13034 14808 17147 34695 37915
63660 68712 69411 70417 94048
4th Prize Rs.200/-
0588 5296 5449 5588 6167 6648 6738
7820 8192 8893
5th Prize Rs.100/-
0624 1713 3367 4123 4717 7738 8199
8424 9178 9952
6th Prize Rs.50/-
0064 1440 2416 3276 5113 6382 8875
0250 1575 2490 3310 5150 6683 8920
0341 1582 2523 3373 5214 6973 9156
0403 1595 2575 3467 5243 7415 9282
0471 1615 2638 3676 5410 7502 9395
0545 1675 2775 3799 5492 7512 9652
0578 1778 2827 3800 5590 7694 9745
0609 2045 2921 4031 5954 8061 9886
0803 2064 2932 4298 6000 8105 9908
0904 2107 3003 4327 6107 8207 9933
1032 2143 3036 4476 6116 8230
1172 2244 3081 4561 6211 8252
1189 2386 3102 4594 6264 8502
1244 2387 3150 4655 6334 8671
1391 2408 3172 5072 6370 8771

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 194267
2nd Prize Rs.7000/- 55412
3rd Prize Rs.3500/-
09847 25770 35679 37418 38792
49015 54127 68535 84158 88334
4th Prize Rs.200/-
0072 2991 3980 4486 4556 5558 6359
7544 7719 7924
5th Prize Rs.100/-
0605 1141 2031 3527 4132 4865 6498
7958 8356 8804
6th Prize Rs.50/-
0099 1498 3640 4480 5781 7058 8951
0282 1727 3713 4517 5865 7097 8998
0297 1739 3714 4594 6097 7143 9349
0459 1751 3717 4694 6106 7181 9451
0487 1813 3738 4832 6258 7182 9547
0798 1818 3876 4935 6350 7230 9563
0805 2077 3879 5074 6400 7338 9638
0845 2144 3940 5119 6408 7800 9737
0903 2220 3983 5163 6472 8074 9902
0936 2443 4090 5323 6544 8096 9910
1133 2712 4128 5500 6645 8323
1136 2726 4136 5564 6914 8413
1205 2940 4147 5640 6971 8439
1260 3147 4350 5645 7014 8463
1486 3263 4389 5732 7021 8656

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 583143
2nd Prize Rs.7000/- 28123
3rd Prize Rs.3500/-
00700 01557 04706 30042 41435
50218 54195 60816 85403 96508
4th Prize Rs.200/-
0273 0844 0945 1399 1950 5909 7915
8757 9327 9762
5th Prize Rs.100/-
0185 0312 0569 1100 4928 4965 6820
8340 9688 9995
6th Prize Rs.50/-
0025 1556 3650 5345 6448 7647 9164
0174 1576 3667 5415 6469 7797 9189
0231 1797 3702 5549 6686 7961 9190
0325 2043 3931 5589 6698 8041 9274
0775 2084 4112 5590 6907 8064 9319
0808 2359 4183 5771 7045 8085 9466
0862 2366 4413 5772 7052 8140 9511
0911 2377 4422 5866 7083 8554 9567
0923 2462 4676 6011 7112 8705 9701
1010 2747 4689 6118 7216 8743 9986
1200 2823 4806 6134 7227 8926
1261 3199 4889 6146 7293 8960
1274 3257 4978 6154 7294 9104
1288 3538 4988 6189 7457 9143
1475 3562 5045 6437 7474 9152

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 663435
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
11565 15202 22445 44312 54880
69449 73003 85398 87980 91558
4th Prize Rs.200/-
2569 4659 5790 7506 7886 8072 8126
8433 8681 8688
5th Prize Rs.100/-
0052 0886 2636 2697 2941 3787 4366
6547 9063 9609
6th Prize Rs.50/-
0048 1049 2782 4346 6128 8160 9576
0054 1191 2996 4475 6221 8233 9591
0064 1256 3015 4626 6389 8254 9636
0165 1385 3391 4708 6456 8637 9701
0190 1507 3651 4791 6650 8698 9794
0235 2092 3652 4925 6799 8852 9804
0239 2141 3658 5112 6915 8903 9846
0360 2162 3676 5156 6978 8939 9894
0487 2201 3805 5561 7069 8973 9921
0502 2242 3894 5590 7088 9110 9980
0558 2312 4010 5662 7250 9253
0564 2443 4051 5863 7422 9267
0662 2544 4110 5939 7468 9364
0909 2549 4201 6010 7639 9392
0952 2567 4242 6104 7769 9454

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 742224
2nd Prize Rs.7000/- 53477
3rd Prize Rs.3500/-
15400 39856 48057 52368 66269
70376 79003 80138 86316 96987
4th Prize Rs.200/-
1286 1445 1651 3438 3922 6131 8167
8925 9074 9275
5th Prize Rs.100/-
0341 3781 3886 4314 4668 4760 5249
6087 9324 9664
6th Prize Rs.50/-
0003 1172 2714 4758 6126 7688 9186
0239 1179 2823 4994 6305 7751 9332
0255 1475 3075 5009 6319 7793 9355
0275 1681 3275 5067 6384 7802 9388
0350 1748 3312 5167 6736 8063 9434
0411 1785 3412 5244 6950 8106 9599
0462 1849 3482 5248 7110 8160 9700
0481 1871 3571 5313 7283 8355 9761
0492 1972 3699 5426 7295 8423 9872
0567 2047 3841 5502 7342 8432 9984
0695 2153 4048 5543 7563 8553
0889 2175 4211 5733 7580 8751
0907 2336 4409 5746 7597 8826
0948 2463 4448 5894 7645 8865
0984 2513 4551 5954 7650 9020

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 965621
2nd Prize Rs.7000/- 76634
3rd Prize Rs.3500/-
19600 21239 32411 32717 43536
54380 65114 76245 87802 98988
4th Prize Rs.200/-
0975 1886 2203 4721 5263 5310 5455
6921 7565 9759
5th Prize Rs.100/-
1388 2543 7268 8163 8403 8496 8597
8738 8959 9433
6th Prize Rs.50/-
0078 1032 2864 4179 5410 7110 9223
0173 1112 3109 4230 5461 7181 9262
0177 1211 3169 4263 5480 7407 9385
0227 1387 3172 4278 5622 7556 9490
0446 1492 3366 4281 5912 7844 9639
0450 1642 3403 4284 6026 8124 9668
0511 1729 3408 4337 6159 8375 9702
0568 1753 3547 4351 6294 8379 9729
0651 1968 3551 4432 6383 8545 9874
0732 2124 3566 4468 6430 8795 9955
0825 2412 3571 4697 6569 8823
0862 2578 3593 4795 6640 8843
0917 2600 3604 4938 6685 8856
0967 2682 3674 4986 6744 8984
1005 2713 4042 5324 6909 9175

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 831730
2nd Prize Rs.7000/- 42791
3rd Prize Rs.3500/-
18315 29108 29830 31337 31995
42624 53607 64932 86420 97343
4th Prize Rs.200/-
0651 1860 3100 4154 5180 7221 7529
8559 9133 9562
5th Prize Rs.100/-
3741 5066 5146 5215 6026 6350 7357
7780 7858 8598
6th Prize Rs.50/-
0227 1643 3320 4730 5720 6821 8980
0282 1816 3364 4771 5944 6921 8990
0354 2297 3386 4782 6047 6930 8991
0393 2368 3393 4804 6060 7329 9159
0406 2385 3477 4879 6080 7548 9235
0470 2478 3573 4919 6208 7809 9312
0540 2483 3783 5104 6249 7915 9420
0627 2500 3849 5204 6275 7945 9542
0742 2572 3867 5277 6446 8076 9643
0829 2649 3955 5494 6488 8205 9858
0841 2734 3970 5515 6523 8317
1042 2812 4109 5520 6540 8341
1051 2860 4201 5565 6550 8648
1225 2894 4614 5641 6588 8921
1571 3019 4627 5667 6674 8952

# పేలిన పాతర

అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు. అరన్‌పూర్‌లో మావోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృందం నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వందలాది మంది బలగాలు సంఘటన స్థలానికి చేరుకుని కూంబింగ్ చేపట్టారు. ఈ ఘటనపై ఐజి దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్ట్ క్యాడర్ ఉన్నారని సమాచారం అందిందని చెప్పారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం దంతేవాడ నుంచి డిఆర్‌జీ ఫోర్స్ ఆపరేషన్ ముగించుకుని వెనుదిరిగి వస్తున్న సమయంలో మావోయిస్ట్‌లు ఐఇడిని పేల్చారని ఆయన వివరించారు. కాగా ఇటీవల కొంతకాలంగా పోలీసులకు మావోయిస్ట్‌లకు మధ్య దాదాపుగా యుద్ధవాతావరణం నెలకొంది. గత వారంలో మావోయిస్ట్‌లు ఒక లేఖ విడుదల చేస్తూ కామ్రేడ్స్‌ను హతమార్చిన పోలీసులపై ప్రతీకార చర్య త్వరలోనే ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. ఘటన జరిగిన వెంటనే చత్తీస్‌గడ్ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మావోయిస్ట్‌లు ఒక పథకం ప్రకారం పోలీసులను అక్కడికి రప్పించి మందుపాతర పేల్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించారు. క్షతగాత్రులను వెంటనే రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించడంతో పాటు వారికి ప్రత్యేక చికిత్స సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. మరోపక్క అదనపు బలగాలను ఆ ప్రాంతంలో మోహరింపచేశారు. మావోలు అక్కడి పరిసరాల్లోనే సంచరిస్తూ ఉంటారని, వారిని పట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. మావోల కదలికలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని ఆయనఅన్నారు. పోలీసులను హతమార్చిన మావోయిస్ట్‌లను వదిలిపెట్టేది లేదని, వారికి పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని ఆయన అన్నారు,

**ఘటనపై కేంద్ర హోం మంత్రి ఆరా ..**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన నక్సల్స్ ఘాతుకంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రితో చరవాణి ద్వారా సంప్రదించి సమాచారం తెలుసుకున్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ బలగాలకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని, నక్సలెట్‌ల ఏరివేతకు పూర్తి సహకారం అందిస్తామని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కాగా ప్రధాని మోడీ ఈ ఘటనపై స్పందించారు. అమరవీరుల త్యాగం వృధాకాదని అన్నారు. పోలీసుల మృతి పట్ల ప్రధాని సంతాపం ప్రకటించారు,

# బాలికల హవా

సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 58శాతం, విద్యార్థినిలు 65శాతం ఉత్తీర్ణత సాధించారు.అదే ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 68శాతం ఉత్తీర్ణత సాధిస్తే.విద్యార్థినీలు 75శాతం ఉత్తీర్ణత సాధించారు.వృతి విద్యాకోర్సుల ఫలితాలను కుడా విడుదల చేసారు.గతంలో ఎన్నడులేని విధంగా ప్రధమ,ద్వితీయ సంవత్సరాల ఇంటర్ ఫలితాలను ఇంటర్‌బోర్డు ఈ ఏడాది ఒక్కసారే విడుదల చేసింది. ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే కృష్ణా జిల్లా 83శాతం ఉత్తీర్ణత్తో మొదటి స్థానంలో నిలిచింది.విజయనగరం జిల్లా 57శాతం ఉత్తీర్ణత్తో ఆఖరి స్థానంలో నిలిచింది.78శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లా ద్వితీయ స్థానం,77శాతం ఉత్తీర్ణతతో పశ్చిమగోదావరి జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది.ఇక ఒకేషనల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 36,031 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 17,507 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరంలో మొత్తంగా 49శాతం ఉత్తీర్ణత లభించింది.ఒకేషనల్ ఇంటర్ రెండవ సంవత్సరానిగాను 31,293 మంది పరీక్షలకు హాజరయ్యారు. 19,430 మంది పాస్‌గా 62శాతం ఉత్తీర్ణత లభించింది.ఫలితాలను విడుదల చేసిన అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాసంవత్సరానికి ఏ మాత్రం ఇబ్బందిలేకుండా ఇంటర్ ఫలితాలు వెల్లడించామన్నారు.గత ఏడాది మీద గణీయంగా ఉత్తీర్ణత పెరిగిందన్నారు.సప్లిమెంటరీ పరీక్షలను మే 24 తేది నుంచి జూన్ 1వ తేది వరకు నిర్వహిస్తామన్నారు.సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ జూన్ 5వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటిగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిలోఆ నిర్ణయించినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.షెడూ ్యల్ విడుదల కాకముందే ఎవ్వరు అడ్మిషన్లు తీసుకోవద్దని ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్‌బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిరావు అన్ని కళాశాల యాజమాన్యాలకు స్పష్టం చేసారు. జూన్ 1కి ముందు తరగతులు నిర్వహించవద్దన్నారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు,ఎయిడెడ్,కేజీబీవీలు,హైస్కూల్ ప్లస్, ఏపీఆర్‌జెసీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, రైల్వే, సాంఘిక సంక్షేమం,గిరిజన సంక్షేమం ఆశ్రమ కళాశాలలు, వృత్తి విద్యాజూనియర్ కళాశాలలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ ఎస్ఎస్ఏఎస్ బీడీ శ్రీనివాస్,ఎండీఎం డైరెక్టర్ నిధి మీనన్,పాఠ్యపుస్తకాల ముద్రణా సంస్థ డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**27-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
సప్తమి మ.12-45; పునర్వసు ఉ.06-26
వర్జ్యం మ.03-17 ల 05-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు. స్త్రీలకు సమస్యలు.

**సింహం:** ఉన్నతాధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది.శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. కుటుంబ గౌరవం వృద్ధి.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### సులభ్ కార్మికులు నిరవధిక సమ్మెచేసినా....

# తిరుమలలో పారిశుధ్యం భేష్!



## నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది 24 గంటలూ సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సులభ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె నాల్గవరోజుకు చేరుకున్నా కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దపీట వేస్తోంది. ఇందుకు అవసరమైన అదనపు కార్మికులను తిరుపతి నుంచి తిరుమలకు డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి, టిటిడి వసతి సముదాయాల్లో ఆరోగ్యవిభాగంలో పారిశుధ్యంవిధులు నిర్వహిస్తున్న సుమారు 500మంది కార్మికులు కొండపై చెత్త, వ్యర్థాలను తొలగించేందుకు ఉపక్రమించారు. నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ కొండపై వెంకన్న ఆలయం పరిసరాల్లో, మాఢవీధులు, భక్తుల సంచారం ఉండే పద్మావతి అతిధిగృహాలు, సిఆర్ఒ, పిఎసిలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు తదితర ప్రాంతాల్లో ఈ అదనపు సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. తిరుమలలో ఆరోగ్య విభాగం, అన్నప్రసాదం భవనం, క్యాంటీన్‌లు, కౌంటర్లలో సులభ్ ప్రైవేట్ సంస్థ తరపున కాంట్రాక్టుకార్మికులుగా సుమారు 3వేలమంది వరకు మూడుదశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మూడు షిఫ్టుల్లో ఈ సిబ్బంది దేవదేవుడు గోవిందుని ఆలయం పరిసరాలు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూకాంప్లెక్స్, బహిరంగ ఉచిత మరుగుదొడ్ల నిర్వహణ, తిరుమలలోని టిటిడి అధికారుల కార్యాలయాలలో, పలుప్రాంతాల్లో చెత్త తరలింపు, ఘాట్‌రోడ్లపై చెత్తతొలగింపు తదితరచోట్ల అంకితభావంతోసేవలందిస్తున్నారు.

అయితే కాంట్రాక్టు సంస్థ కార్మికుల చాకిరీని దోచుకుంటోందని, కనీసం సదుపాయాలు వారాంతపు సెలవులు, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించలేదు. ఇటీవల పలుఏజెన్సీల క్రింద ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని శ్రీలక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పోరేషన్ క్రింద విలీనంచేశారు. వీరికి అన్ని సదుపాయాలు, దర్శనం, సబ్సిడీ విధానంలో లడ్డూకార్డు తదితర సౌకర్యాలు టిటిడి యాజమాన్యం కల్పించింది. ఇదే సదుపాయాలు కల్పించాలని సులభ్‌కార్మికులుఉన్నఫళంగా నాలుగు రోజులుగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు, సమ్మె విరమించాలని టిటిడి అధికారుల విజ్ఞప్తిని కార్మికులు ఖాతరుచేయలేదు. దీంతో టిటిడి తిరుమల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ డిప్యూటేషన్‌పై తిరుపతి నుంచి కార్మికులను తీసుకుంది.

**నాలుగుషిఫ్టుల్లో 24గంటలు సేవలు:** తిరుమలకొండ ప్రాధాన్యత, పవిత్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల రద్దీకి తగ్గట్లు పారిశుధ్యసేవలకు అదనపు కార్మికులను నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ పనిచేసేలా చూస్తున్నారు. పుణ్యక్షేత్ర పరిశుభ్రతపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టి సారించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, అధికారులను పర్యవేక్షించేలా సూచనలు చేశారు. ఇదే సమయంలో ఓవైపు వేసవిసెలవులు, మరోవైపు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ పర్యటన ఉండటంతో అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు ఎక్కడా చెత్తతో అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. కొండపై బహిరంగ మరుగుదొడ్లను శుభ్రం చేయడం, రోడ్లు శుభ్రం చేడం తదితర పనులు చేస్తున్నారు. నాలుగుయంత్రాలతో ఎప్పటికప్పుడు కొండపై రోడ్లను శుభ్రం చేస్తున్నారు. తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు మెరుగుపడటంతో భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## కోదండరామునికి శోభాయమానంగా పుష్పయాగం

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసునక్షత్రాన బుధవారం సాయంత్రం శోభాయమానంగా పుష్పయాగం నిర్వహించారు. మొదటగా అర్చకులు 108సార్లు విష్ణు గాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతిఅయిన పుల్లుడు అనే దేవుడ్ని ప్రసన్నం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల ప్రకృతిమాత పులకించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా స్వామివారు కరుణిస్తారని నమ్మకం. కోదండరామస్వామి పుష్పయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం 10గంటల నుంచి సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుంచి ఊంజల్‌మండంలో అర్చకుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగాజరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 11రకాల పూలు, ఆరు రకాల పత్రాలు, మొత్తం 3టన్నుల పుష్పాలతో స్వామిఅమ్మవార్లకు సువాసనల పుష్పాలతో యాగం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పా లను విరాళంగా అందించారు. ఆద్యంతం శోభాయ మానంగా పుష్పయాగంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ప్రధాన అర్చకులు, టిటిడి ఉద్యానవన విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆలయ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, భక్తులు పాల్గొన్నారు. ఈ యాగం నిర్వహణ వల్ల ఆలయంలో అధికారులు, అనధికారులు, భక్తులు, అర్చకుల వల్ల జరిగిన సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

## సిఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

**విజయనగరం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు మే3వ తేదీన సిఎంజగన్ వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం యావత్తూ నిమగ్నమైంది. కేవలం వారం రోజులు మాత్రమే సమయం వుండటంతో పలువురు జిల్లా ఉన్నతాధికారులు భోగాపురం మండలంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగే ఎ.రావివలస గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ బుధవారం శంకుస్థాపన జరిగే ప్రాంతంలో వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలను ఇతర పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. వందలాది వాహనాల్లో ప్రజలు ఈ కార్యక్రమానికి తరలి రానున్న దృష్ట్యా అందుకు తగిన పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే నిమిత్తం పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకోనున్న దృష్ట్యా హెలిపాడ్ నిర్మాణం చేసే ప్రాంతాన్ని మార్కింగ్ చేసి హెలిపాడ్ నిర్మాణ కార్యక్రమాలను రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. విజయశ్రీ తదితరులు పరిశీలించారు. సిఎం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో ఏర్పాట్లు, సభాస్థలి వద్ద వేదిక ఏర్పాట్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన దొర తదితరులు పర్యవేక్షించారు.

## పాలసేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్



సమావేశంలో ప్రసంగిస్తున్న యూనియన్ చైర్మన్ చలసాని

**విజయవాడ, ఏప్రిల్26, ప్రభాత వార్త ప్రతినిధి:** కృష్ణా మిల్క్‌యూనియన్ పాలసేకరణ ధరలను పెంచింది. బుధవారం జరిగిన యూనియన్ 30వ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుపక్షపాతిగా పేరు పొందిన కృష్ణా మిల్క్ యూనియన్‌వారిశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సేకరణ ధరను పెంచిందన్నారు. ఇకపై లీటరుకు 10 శాతం వెన్నగల పాలకు కిలోకి రూ.20 ధరను పెంచి కేజీ ఫ్యాట్ రూ.800గా, ఆవుపాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 రేటును పెంచి రూ.278గా నిర్ణయించి నట్లు తెలి పారు. పెంచిన ధరలు మే1వ తేదినుంచి అమలుపర్చాలని సమావేశం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల సమితి(యూనియన్)కు రూ.16కోట్లు అదనపు భారం పడుతున్నప్పటికి రైతు శ్రేయస్సు దృష్ట్యా ఈ సాహసోపేత నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

తమ సమితి 2022-23 ఆర్థికసంవత్సరంలో టర్నోవర్ రూ.1100 కోట్లుపైగా సాధించడం జరిగింద న్నారు. గత ఏడాదితో పోలిస్తే 10శాతం వృద్ధి ఉందని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో లీటరు రూ.8 పాల సేకరణ ధరను పెంచడంతో పాటూ రైతులకు 55కోట్లు బోనస్ చెల్లించామ న్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1250 కోట్లు టర్నోవరు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లా వీరవల్లిలో సమితి నిర్మిస్తున్న నూతన డెయిరీ సంబంధిత పనులు వేగవంతంగా చేపడుతూ 2023లో ప్రారంభించడానికి చర్యలుతీసుకుంటున్నామన్నారు.

## నిత్య కల్యాణం: పార్వతీ పరమేశ్వరుల వైభవం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నిత్యం పరివార దేవతల పూజలతో పాటు నిత్యకళ్యాణం సేవలకు భక్తులనుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలోని మూకతీర్థం పక్కనే నిర్వహించే 'నిత్యకళ్యాణోత్సవానికి' భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆలయంలో కంచుగడప నుంచి ప్రవేశించగానే ఆకాశవినాయక ఆలయం పక్కనే స్వామి అమ్మవార్ల 'నిత్యకళ్యాణసేవ' నిర్వహిస్తారు. ఇది భక్తులకోసం ఏర్పాటు చేసిన సేవ. ఈ సేవలకు రోజు రోజుకు విశేష స్పందన వస్తుంది. మన సంప్రదాయానికి అద్దం పట్టే రీతిలో నిర్వహిస్తున్నారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురుదక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణకార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.



## మా అబ్బాయిల చిత్రాలు విజయవంతంకావాలి

### - తిరుమలలో నాగార్జున దంపతులు

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల్ నటించిన "ఏజెంట్" చిత్రం, నాగచైతన్య నటించిన "కస్టడీ"చిత్రం విజయవంతం కావాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని సినీనటుడు అక్కినేని నాగార్జున, అమల తెలిపారు. త్వరలో ఈరెండుచిత్రాలు విడుదలవుతున్నాయన్నారు. అఖిల్, సాక్షివైద్య జంటగా నటించిన ఏజెంట్ చిత్రం నేడు విడుదలవుతోందన్నారు. యేడాదితరువాత తిరుమలకు వచ్చి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అక్కినేని నాగార్జున, అమల విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## 14 జిల్లాల్లో రూ.925 కోట్లతో మంచినీటి పథకాలకు టెండర్లు

### జలజీవన్‌మిషన్ ద్వారా పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 14 జిల్లాల్లో జలజీవన్‌మిషన్ ద్వారా మంచి నీటి పథకాలు ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ బుధవారం టెండరుఉత్తర్వులను జారీ చేశారు. శ్రీకాకుళం, విశాకపట్టణం, కాకినాడ, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, పశ్చిమగోదావరి, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 55 ఎల్‌పిసిడి సర్వీస్ లెవల్‌తో పాటు నూరు శాతం ఎఫ్‌హెచ్‌టిసి ద్వారా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. మండలాలవారిగా 99 ప్యాకేజిలుగా ఈపనులనువిభజించారు. ఈమేరకు టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. మే 1 నుంచి 20వ తేది వరకు గుత్తేదారులు టెండర్లలో పాల్గొనవచ్చు అని టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## డిఆర్ఎం కార్యాలయం మార్గంలో చలివేంద్రం ఏర్పాటు

**గుంటకల్లు రైల్వే, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో, రాయలసీమ జిల్లా నుంచి తమ తమ అవసరాల నిమిత్తం నిత్యం రైల్వే డివిజనల్ కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగించే వినియోగదారుల దాహార్తిని తీర్చేందుకు, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లురైల్వే డివిజనల్ కేంద్రంలో భారత స్కౌట్స్, గైడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక చలివేంద్రాన్ని డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక రైల్వే డిఆర్ఎం కార్యాలయానికి వెళ్లే మార్గంలో భోలు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వేసవి కాలమంతటా నిర్విరామంగా కొనసాగించాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, రైల్వేకు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, పుష్పరాజ్, మురళీధర్, స్కౌట్స్, గైడ్స్, ప్రతినిధులు ఎడ్వర్డ్, విజయకళ, రైల్వే ఇన్స్‌టిట్యూట్ కార్యదర్శి మల్లిఖార్జున, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి దాడులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి బుధవారం దాడులు నిర్వహిస్తుంది. ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుంటుందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో అవినీతికి హద్దులేకుండా పోతుందనే అభియోగాలు వచ్చాయి. ఆయా కార్యాలయాలో పారదర్శకత పూర్తిగా లోపించిందనే విమర్శలు వెల్లువెత్తాయి, ఆ దిశలో ఎసిబి 14400 కాల్‌సెంటరకు ఎసిబి యాప్‌కి పలు ఫిర్యాదు చేరాయి. వీటన్నింటిని గమనించిన తరువాత భారీగా ఫిర్యాదుల వచ్చిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపైన, తహసీల్దార్ కార్యాలయాలపైన ఆకస్మిక తనిఖీలకు డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆదేశాలు జారీచేసారు. దాంతో అధికారులు నేడు దాడులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయం (ఎస్ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్ఆర్వో, అనంతపురం రూరల్ ఎస్ఆర్వో, విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్ఆర్వో, నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ రోజు రాత్రవుతున్నఈ దాడులు కొనసాగుతున్నాయి, ఆయా కార్యాలయాల్లో రికార్డులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లా మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయంలోను, శ్రీకాకుళం జిల్లా జలుమూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పదు



బుధవారం వేంపల్లెలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నాయకులు

### అవినాష్‌రెడ్డిపై సిబిఐకి ఎందుకు కక్ష ఉంటుంది?

### ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం నాది కాదు

### సునీతకు త్వరలో న్యాయం జరుగుతుంది

### మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

**వేంపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ఆర్‌సిపీ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్టు ఖాయమని టిడిపి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) వ్యాఖ్యానించారు. బుధవారం వేంపల్లె టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి గత రెండేళ్ల నుండి ఈ కేసుకు సంబంధించి సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయని మాట్లాడటం సమంజసం కాదన్నారు. తన అన్న అధికారాన్ని వాడుకుని వివేకానందరెడ్డి హత్యకేసు నుండి బయటపడే వాడిని అని ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పకనే చెప్పారని తెలిపారు. రాత్రికి రాత్రే మర్డర్‌కు ప్లాన్ చేసి రక్తపు మరకలను తుడిచిన నీగురించి ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసునని ఆయన ఆరోపించారు. నీ మంచితనం గురించి తెలియడానికి నువ్వేమీ పుచ్చలపల్లి సుందరయ్య లేక తరిమెళ నాగిరెడ్డివా అని ప్రశ్నించారు. వివేకా హత్యకేసులో సాక్ష్యాలను తుడిచి డెడ్‌బాడీకి కుట్లు వేసి హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన వారిపై మాకు కోపం ఉంటుందే తప్ప, వ్యక్తిగతంగా ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఎలాంటి కోపం తమకు లేదన్నారు. మాపై నిందలు మోపి రాజకీయంగా జిల్లాలో మళ్లీ తిరగాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి భావిస్తున్నారు. పులివెందుల ప్రజలు అంత అమాయకులు కాదని, సరైన సమయాన్ని వేచి చూస్తున్నారే తప్ప మరోటిలేదని, సరైనసమయంలో సరైన సమాధానం చెబుతారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి తప్పుఏశారు కాబట్టి సిబిఐ మీపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిబిఐకి మీపై ఎందుకు కక్ష ఉంటుందో సూటిగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మిగతా వైఎస్సార్సీకి చెందిన ఎంపీలపై సిబిఐ ప్రశ్నించడం లేదని, వివేకా హత్య కేసులో సంబంధం ఉంది కాబట్టే సిబిఐ ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిపై దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి సంబంధం లేని మాపై ఆరోపణలు చేస్తోంటే మా కుటుంబ మానసిక పరిస్థితులపై కూడా ఒకసారి ఆలోచించాలని కోరారు. అలాగే ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం తనది కాదని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీతకు త్వరలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. పులివెందుల ప్రజలు అవినాష్‌రెడ్డి మాటలకు మోసపోవద్దని, త్వరలోనే వీళ్లకు బుద్ధిచెప్పే సమయం వస్తుందని, సరైన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు.

**చీప్ ట్రిక్స్ మానుకోవాలి**

రాజకీయ రంగప్రవేశం చేస్తున్న డాక్టర్ సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు వేయడం దిగజారుడుతనమని, దీనివెనుక ఉన్న వారు ఇలాంటి ఛీప్ ట్రిక్స్ మానుకోవాలని బీటెక్ రవి సూచించారు. ఈ పోస్టర్లకు, టిడిపికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. నిజానికి తన అన్న అధికారంలో ఉన్నప్పటికీ, అవన్నీ వదులుకుని తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన వారిపై న్యాయం పోరాటం చేస్తున్న డాక్టర్ సునీత లాంటి వ్యక్తులు పార్టీలోకి వస్తున్నారంటే ఎటువంటి అభ్యంతరాలు చెప్పాల్సిన అవసరం ఉండదన్నారు. రాజకీయ పార్టీలకు న్యాయ పోరాటం చేసే వ్యక్తులే కావాలన్నారు. ఇంతవరకు వారితో ఎలాంటి సంప్రదింపులు చేయలేదని, వారికి రాజకీయ ప్రవేశం చేయాల్సిన యోచన కూడా లేదని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనరురామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు ఆర్.వి.రమేష్, శేషారెడ్డి, పాపిరెడ్డి, గణేష్‌నాయక్, చెంద్రాయుడు, గోపాల్‌రెడ్డి, దక్కా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బహిరంగసభ



### సభకు రానున్న రాహుల్

**విజయవాడ,ఏప్రిల్26, ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. ఈ సభకు రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కర్ణాటక ఎన్నికల తరువాత ఈ సభను ఏర్పాటు చేస్తా మన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జై భారత్ సత్యాగ్రహ్ సభను విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేసారు. 1921 సంవత్సరంలో జాతీయ పతాకాన్ని ఎగరువేసిన ప్రదేశంలో సభను నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉందన్న వాళ్లకు ఈ సభ కనువిప్పు కలిగించిందన్నారు. అన్ని జిల్లాల్లో ఇలాంటి సభలు నిర్వహి స్తామన్నారు. నియోజకవర్గం స్థాయిలో పార్టీ నేతలతో సమీక్ష చేస్తామన్నారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చే విధంగా పెద్దలతో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేసారు. కర్ణాటకలోని 12 జిల్లాల్లో తెలుగువాళ్ల ప్రభావం ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో మే1 నుంచి తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానన్నారు. ఇప్పటికే రఘువీరారెడ్డి, శైలజానాథ్, మస్తాన్‌వలీలకు కొన్ని ప్రాంతాల్లో బాధ్యతలు ఇచ్చినట్లు చెప్పారు. ఎపికి బిజెపి తీరని అన్యాయం చేసిందన్నారు. విభజన చట్టంలోని ఉన్న అంశాలను అమలుచేయలేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులపై ఒక్కసారి ఆలోచనచేయాలని సూచించారు. అనేక బిల్లులపై చట్టం చేసిన బిజెపి ఎపి విషయంలో మాత్రం మాట తప్పిందన్నారు. పోలవరం, ప్రత్యేకహోదా, స్టీల్‌ప్లాంట్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో మోడీ ప్రజలను మోసం చేసారన్నారు. తెలుగు ప్రజలంతా భారతీయ జనతాపార్టీకి అటు కర్ణాటక ఎన్నికల్లోను, ఎపి సార్వత్రిక ఎన్నికల్లోను గట్టి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మెరుగైన పరిస్థితుల్లో ఉందన్నారు.


MAHADHAN

**NOTICE**

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited & Mahadhan Farm Technologies Pvt. Ltd., brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Name of Fertiliser | Total N (%) | Total $P_2O_5$ (%) | Total $K_2O$ (%) | Total S (%) |
|---|---|---|---|---|
| NPK 14:26:13 | 14 | 26 | 13 | - |
| NPK 8:27:22 | 8 | 27 | 22 | - |
| NPKS 7:0:40:12 | 7 | 0 | 40 | 12 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing :** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured by -* MAHADHAN FARM TECHNOLOGIES PVT. LTD. Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

*Marketed / Imported & Marketed by -* MAHADHAN AGRITECH LIMITED Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

www.mahadhan.co.in

వార్త

పిల్లలు సమాజ వాతావరణానికి అలవాటుపడే ప్రక్రియలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిస్తారు.

-మీరా యన్.మహాలే

# ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలలేమా?


ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో కొనసాగుతున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మొదటిసంవత్సరం చదువుతున్న పిజి విద్యార్థి డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మళ్లీ అన్నివర్గాల్లో చర్చనీయాంశమైంది. వేధింపుల కారణంగానే ప్రీతిఆత్మహత్యకు చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రీతి బంధువులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాస్తవంగా చూస్తే కాకతీయ వైద్యకళాశాలలో మొదటిసారి సంవత్సరం ఒక విద్యార్థిన్ని సీనియర్లు ర్యాగింగ్ చేసిన సంఘటన 2021లోనే తీవ్ర చర్చకు దారితీసింది. అప్పుడే అధికారులు సకాలంలో స్పందించి పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టి ఉంటే ఇప్పుడు ప్రీతి సంఘటన జరిగి ఉండేదికాదనే వాదనను తోసిపుచ్చలేం. దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2017లో ర్యాగింగ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా 901 ఫిర్యాదులు అందాయి. 2022 నాటికి వాటిసంఖ్య 1094కు పెరిగినట్లు గత యేడాది రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవి అధికారిక రికార్డులు మాత్రమే. ఎన్నో సంఘటనలు రికార్డులోకి ఎక్కడం లేదు. కొన్ని కళాశాల యాజమాన్యాలు రాజీపేరుతో వెలుగు చూడకుండా చేస్తున్నాయి. ఫలితంగా ఈ ర్యాగింగ్ కొన్ని కాలేజీల్లో శృతిమించిపోతున్నది. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే, మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. అందుకు ప్రీతి ఆత్మహత్యను ఉదహరించవచ్చు. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. అందుకే నిందితులు ఏదో రకంగా చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఈ ర్యాగింగ్‌పర్వంలో ఎక్కువశాతం మంది నిందితులు రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి బాధితులు వెనుకంజవేస్తున్నారు. కొందరు విద్యార్థులు ఈర్యాగింగ్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు వినడానికే జుగుప్సాకరంగా ఉంటున్నాయి. ఈ వికృత చేష్టలను వీడియోలో టేప్ చేసి దాంతో జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే తలంపే సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నది. ర్యాగింగ్ పేరుతో తమపై జరుగుతున్న అమానుషాన్ని కొందరు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లినా వారు కాలేజీ యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినాఅంతగా పట్టించుకున్న దాఖలాలు కన్పించడం లేదు. కొన్నిసార్లు పోలీసులు రంగప్రవేశం చేసి నిందితులను అరెస్టు చేసి దర్యాప్తుచేసిన తర్వాత కూడా యాజమాన్యాలు స్పందించడం లేదు. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న వీరిని విద్యార్థులుంటే విద్యార్థి లోకానికే అగౌరవం. ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడిసిన్‌లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రాను రాను అన్ని కాలేజీలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకుఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీలోనికి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టి నలుగురు కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఆ తర్వాత శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను నిరోధించేందుకు పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతికి అడ్డుకట్టవేసేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం జరిమానాలతోపాటు కఠిన జైలుశిక్షలు విధించవచ్చు. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో సంఘటనలు జరిగాయి. రాక్షసక్రీడ ఇంతగా వికృతరూపం దాలుస్తున్నా కారకులకు న్యాయస్థానాల ముందు శిక్షలు వేయించలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమబిడ్డలు తమకళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికి తీరుతుంది? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పుడే, నిందితులకు శిక్షలు పడినప్పుడే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం.

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి అట్టే ఇబ్బంది ఉండదు.



సర్దార్ వల్లభాయ్ పటేల్

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వీధి దీపాల ఏర్పాటుకు గడువు కావాలా?

రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. హైకోర్టు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి కోర్టు ఆర్డర్ వేసిన తర్వాత కూడా రాజధాని ప్రాధికారిక సంస్థ పదేపదే గడువు కోరడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములు కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అమ్మకానికి పెట్టిన పాలకులు వీధి దీపాల ఏర్పాటుకు ఇంకా గడువు కోరడం సిగ్గు చేటు. ఆపైన మూడు రాజధానులు, మూడు కాపురాలు అంటూ సొల్లు కబుర్లు చెప్పడం ప్రజలను వెర్రివాళ్లగా భావించడమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దయనీయ స్థితిలో ప్రభుత్వాస్పత్రులు!

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగ పరీక్షా కేంద్రాల దుస్థితిపై లోకాయుక్త సుమోటోగా కేసునమోదు చేసింది. నిజానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనూ కనీస సౌకర్యాలు లేవు. ఎసిలు పనిచేయవు. విద్యుత్ కోతలు, సిబ్బంది కొరత, నిధులు పక్కదారితో పేదప్రజలకు వైద్యసేవలు మృగ్యమైపోయాయి. వైద్యశాఖ ఉన్నతాధికారులు మాత్రం మన రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్ అంటూ బడాయి కబుర్లు చెబుతున్నారు. అధికారుల తప్పుడు సమాచారంతో ప్రభుత్వం అభాసుపాలవుతుంది. ముఖ్యమంత్రి, మంత్రులు తరుచు ఆస్పత్రులను తనిఖీ చేస్తేనే అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-జి.భారతిదేవి, కర్నూలు

### డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలి

ఈ సృష్టిలో మానవుని జీవ పరిణామం ఎలా జరిగింది అనే విషయాన్ని గూర్చి లక్షల్లో పరిశోధనలు జరిగాకే డార్విన్ సిద్ధాంతం వాస్తవమనే విషయాన్ని ఎంతో మంది శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. కానీ ఈ రోజు ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి పాఠ్యపుస్తకాల్లోంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం సరైనది కాదు. 1800 మంది శాస్త్రవేత్తలు దీన్ని విమర్శించారు. కాబట్టి శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల్లో కొనసాగించాలి. పాఠ్యపుస్తకాల్లో నుంచి ఇలాంటి ముఖ్యమైన సిద్ధాంతాల వల్ల పిల్లలు ఎంతో నేర్చుకుంటారు. సంక్షిప్తంగానైనా పాతసిలబస్‌ను పిల్లలకుఅంద చేయాలి. ఏకంగా సిలబస్‌లోని అంశాలనుమార్చడం సరికాదు.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### న్యాయం ఖరీదు?

వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడు అవినాష్‌రెడ్డి అరెస్ట్, విచారణలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. విచారణ ఎలాజరపాలో కోర్టుసిబిఐని ఆదేశించడం సామాన్యులకు సైతం ఆశ్చర్యంకలిగించింది. గతంలో సిబిఐ విచారణలో ఓ జడ్జిగారు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం గుర్తుకు వస్తుంది. మరి వివేకానందరెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించకపోతే పరిస్థితి ఏమిటి? సామాన్యులు న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగలరా? ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఉంటుందా? ఇలాంటి పరిణామాలు మన ప్రజాస్వామ్యం ప్రమాదం అంచుకు చేరిందన్న భయాన్ని పెంచుతున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఈ వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రధానంగా రైతులు పెద్దస్థాయిలో నష్టపోతున్నారు. చేతికి అంది వచ్చిందనుకున్న పంట నీటిపాలు అయింది. రాళ్ల వానకు కోతకు వచ్చినవరిపంట గింజలన్నీ నేలరాలిపోయాయి. ఈ అకాల వర్షా లకారణంగా ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇక ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోతున్నాయి. అకాల వర్షాల కారణంగా మామిడిపండ్లు కూడా పాడైపోయేపరిస్థితి ఏర్పడింది. పత్తి, మిర్చి ఇతరవాణిజ్య పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ వర్షాల కారణంగా పంటలకు తెగుళ్లు వ్యాపించే అవకాశం ఎక్కువ. పంటలను అమ్ముకునే సమయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరం. కాబట్టి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. పంట నష్టాన్ని త్వరగా లెక్కించివారికి తగిన ఆర్థికసహాయాన్ని అంద చేయాలి. లేకుంటే రైతులు ఆత్మహత్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

దేశ జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. పెట్రోల్‌బంకులలో వాహనదారులకు తగిన వసతులునిబంధనల ప్రకారంతప్పనిసరిగా ఉండాలి. వాటిలో వాహనాలకు సంబంధించిన ఎయిర్ మిషన్‌తో ఉచితంగా వాహనాలకు ఎయిర్ పెట్టాలి. తాగునీరు సౌకర్యం కల్పించాలి. ధరలసూచికబోర్డులను ఏర్పాటుచేయాలి. మరుగుదొడ్లను నిర్మించాలి. వాహనదారులకు ప్రభుత్వం నిర్ణయించిన అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సేద్యాన్ని కాపాడకపోతే దేశానికి అధోగతే!

**ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.**



గౌని ఐలయ్య

పంతొమ్మిది వందల తొంభైఐదులో ప్రపంచవాణిజ్య సంస్థలో మనదేశం భాగస్వామిగా మారిన తర్వాత వ్యవసాయానికి గడ్డుకాలం ప్రారంభమైనది. 2014 నుండి బిజెపి పాలనలో అది మరింత సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది. 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొంటున్న వేళ రైతుల ఆత్మహత్యల పరంపర జోరందుకొంటుంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ మొత్తం వ్యవసాయ రంగాన్నే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చట్టాలను తీసుకొచ్చాడు. ఉత్తరభారత రైతాంగం వీరోచితంగా పోరాడి, సంవత్సర కాలంపాటు కేంద్ర ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకొనేలా చేసింది. రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని రైతు పోరాట నాయకులకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం 18 నెలలు గడిచినా దాని అమలుకు పూనుకోలేదు. బడ్జెట్లో వ్యవసాయరంగానికి, దాని అనుబంధ రంగాలకు కోతలు పెడుతూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు వ్యవసాయ పరికరాల ధరలను విపరీతంగా పెంచుతూ సేద్యాన్ని భారంగా మారుస్తున్నారు. గ్రామీణ పేదలకు వేసవిలో పనులు కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. 1991 నుండి విత్తన ఉత్పత్తి పరిశ్రమలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు. 1997 నుండి విద్యుత్ రంగంలో సంస్కరణలను అమలు చేస్తూ ఇప్పుడు ఏకంగా రైతులపై పెను భారాన్ని మోపే నూతన విద్యుత్ సవరణ బిల్లును సిద్ధం చేశారు. పెట్టుబడిదారులకు భారీ రాయితీలు, రుణమాఫీలు ప్రకటిస్తూ, రైతాంగానికి కనీస సాయం అందించడానికి ముందుకు రావడం లేదు. ఇతర దేశాలలో రైతులకు 25 శాతం నుండి 60 శాతం వరకు సబ్సిడీలిస్తుంటే మనదేశంలో ఈ సబ్సిడీ నాలుగు శాతానికి మించడం లేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర లభించక దేశంలో యేటా రెండు లక్షల 28వేల కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రైతు పంటలకు మద్దతు ధర కల్పిస్తామని గంభీర ప్రకటనలు చేసిన మోడీ ప్రభుత్వం తాముఅలాంటి హామీ ఇవ్వలేదని సుప్రీం కోర్టుకు చెప్పడం భావ్యంకాదు. వ్యవసాయరంగంలో క్రమంగా ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతుంటే ప్రైవేట్ పెట్టుబడులు యేటేటా పెరుగుతున్నాయి. అటు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, ఇటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ ఫలితంగా రైతులు అప్పుల సుడిగుండంలో కూరుకుపోతున్నారు. దేశంలో 46శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పుల భారాన్ని మోయలేక వ్యవసాయాన్ని వీడలేక సతమతమవుతున్న




రైతులు ఆత్మహత్యల బారినపడుతున్నారు. సగటున రోజుకు 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. దేశంలో చోటు చేసుకొంటున్న ఆత్మహత్యలలో 11 శాతం రైతులవేనంటే ప్రమాద ఘంటికలు ఏ స్థాయిలో మోగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వారిని పట్టించుకొనే నాథుడే లేదు. ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం కూడా వీరికి అందడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మాటలకు ఆచరణకు పొంతన లేదు. రైతు రాజ్యం అంటూ దేశవ్యాప్తంగా ఉదరగొడుతూ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చిన ఆయనకు రాష్ట్రంలోని రైతుల గోస పట్టడం లేదు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతుల లక్షల రూపాయల రుణమాఫీ హామీ నేటికీ అమలు కాలేదు. రైతుబంధు, కౌలు రైతులు, పోడు రైతులకు ఇవ్వకుండా భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వర్తింప చేస్తున్నారు. రైతుల పంటలు కొనడానికి తాము మిల్లర్లమా, వ్యాపారులమూ కాదని, ఎవరి పంటలను వారు ఎక్కడైన అమ్ముకోండని చెపుతున్నారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కువ, తక్కువ తేడాలు తప్ప ఇప్పటివరకు పాలకులందరూ వ్యవసాయరంగాన్ని బలిపీఠంపై ఎక్కించడంలో భాగస్వాములే. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నడిపిన మహత్తర పోరాటం భారత రైతాంగానికి ఆదర్శప్రాయమైనది. ఆమార్గంలో ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయాన్ని, రైతును కాపాడుకోగలుగుతాం. బలమైన రైతాంగ పోరాటాల ద్వారానే ఇప్పటివరకు సాధించుకొన్న అరకొర చట్టాలను రక్షించుకోవడంతోపాటు కనీస మద్దతు ధర, రైతు రుణవిముక్తి చట్టాలను సాధించుకోగలుగుతాం. భూమిని సామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా దక్కించుకోవాలంటే రైతు కూలీలు, పేదలు ఐక్యంగా పోరాడాలి. ఆవైపుగా రైతుకూలీలను సంఘటిత పర్చాల్సిన బాధ్యత రైతుకూలీ, సంఘాలపై ఉన్నది. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల ప్రేరణతో పురుడు పోసుకొన్న ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేడు అఖిలభారత రైతుకూలీ సంఘంగా అభివృద్ధి అయి రైతుకూలీల పోరాట వేదికగా కొనసాగుతున్నది. ఆలేరులో రాష్ట్ర మహాసభలలో ఉద్యమాన్ని సమీక్షించుకొని తగిన పోరాట కర్తవ్యాలను రూపొందించుకోబోతున్నది. ●

# చరిత్రను వక్రీకరిస్తున్న పాఠ్యాంశాలు!

**ముచ్చుకోట సురేష్‌బాబు**

కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందున పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక, శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది. 2018లో భారతీయ జనతాపార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ 'రుషుల వారసులని' కోతులు కాదని తాను నమ్ముతున్నాని చెప్పారు. 2021-22 విద్యాసంవత్సరం నాటికి తొమ్మిదోవ, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని సిలబస్ నుండి తొలగించబడింది. 2022-2023 నాటికి పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి డార్విన్ సిద్ధాంతం పరిణామం, అంశం పూర్తిగా తొలగించబడింది. ఇప్పుడు లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో లేదా అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు. వారు 11వ తరగతి, 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాలను విషపూరితం చేయడం ద్వారా భారతదేశం నైతికతపై దాడి చేస్తోంది. పాఠ్యపుస్తకాల్లో మార్పులను ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్‌రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భారతదేశ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కి అనుబంధంగా ఉన్న 24వేల కంటే ఎక్కువ పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్సీ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని 14 రాష్ట్రాలలో కనీసం 10 పాఠశాల బోర్డులు తమ తరగతి గదులలో ఎన్సీఆర్టీ పుస్తకాలను కూడా ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్సీఆర్టీ చర్యను సైన్స్ కమ్యూనిటీ నిందించింది. ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గరికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం విద్యను అపహాస్యం అని పేర్కొంటూ దేశవ్యాప్తంగా 1800మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్స్ ప్రముఖులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌ని విమర్శిస్తూ బహిరంగ లేఖ రాశారు. 9, 10 తరగతుల పాఠ్యపుస్తకాల నుండి చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించవద్దని



అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని ప్రముఖ సైన్స్ సంస్థల నుండి సంతకం చేసిన వారితో పాఠ్యాంశాల నుండి ఎవల్యూషన్ మినహాయింపుకు వ్యతిరేకంగా ఒక అప్పీల్ అనే శీర్షికతో బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటీ ఏప్రిల్ 20 నాటి పత్రికా ప్రకటనలో ఉంది. సాంకేతికత, విద్యార్థులు సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే వారి ఆలోచనా ప్రక్రియలలో తీవ్రంగా వికలాంగులుగా ఉంటారని శాస్త్రీయ సంఘం భావిస్తోంది అని లేఖ పేర్కొంది. సిద్ధాంతం ఔచిత్యాన్ని వివరిస్తూ లేఖ జోడించబడింది. జీవ ప్రపంచం నిరంతరం మారుతున్నది వాస్తవం. పరిణామం అనేది జోక్యం అవసరం లేని చట్టం. నిర్వహణ ప్రక్రియ. మానవులు కొన్ని కోతిజాతుల నుండి ఉద్భవించారని డార్విన్ తన సహజ ఎంపిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుండి హేతుబద్ధమైన ఆలోచనకు మూలస్తంభాలు. కొవిడ్-19 తర్వాత విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించేందుకు పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించే ప్రభుత్వ సంస్థ అయిన ఎన్సీఆర్టీ నిర్వహించిన హేతుబద్ధీకరణ వ్యాయామంలో భాగంగా కంటెంట్ ముఖ్యమైన అధ్యాయాలను తొలగించడం జరిగింది. ఎన్‌సిఇఆర్‌టి పత్రం ప్రకారం 10వ తరగతి పాఠ్యపుస్తకాలలోని హేతుబద్ధీకరించబడిన కంటెంట్ జాబితాలో సైన్స్ పాఠ్యపుస్తకంలోని 9వ అధ్యాయనం, ఇంతకు ముందు హెరెడిటీ అండ్ ఎవల్యూషన్ పేరుతో హెరెడిటీతో భర్తీ చేయబడింది. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామప్రక్రియపై అవగాహన కీలకం. డార్విన్ శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్‌దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది. సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన. ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది అని లేఖలో పేర్కొన్నారు. 10వ తరగతి తర్వాత జీవశాస్త్రాన్ని అభ్యసించని విద్యార్థులను ఈ కీలకమైన రంగానికి గురిచేయకుండా చేయడం విద్యను అపహాస్యం అని పేర్కొంది. విద్యార్థులు పాఠశాలలకు తిరిగి వచ్చినప్పటికీ మహమ్మారి సమయంలో తీసుకున్న తాత్కాలిక చర్యలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు విద్యావేత్తలు వాదించారు. రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలనే రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలాకాలంగా ప్రచారం జరుగుతుంది. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరిస్తుందని, అలాగే కొవిడ్ మహమ్మారి బారిన పడిన విద్యార్థులపై పని భారాన్ని తగ్గిస్తుందని పేర్కొంది. ఇది 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తుగ్లక్లు, ఖిల్జీలు, ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. లోడిస్ ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్లు, విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ●

# సామాన్యుడికి భారంగా రైలు ప్రయాణం!

**రావుశ్రీ**

ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా భారత్ పేరు పొందింది. అనేక లక్షల మంది ఉపాధి పొందుతూ గత దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. ఇక దీనికి అనుసంధానంగా అనేక లక్షల మంది తినుబండారాలు, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ జీవనయానం కొనసాగిస్తున్నారు. బ్రిటిష్‌వారు మొదట్లో మనదేశ సంపద, ప్రకృతి వనరులు, ఖనిజాలు వంటివి దోపిడీ చేసే నిమిత్తం ఈ రైల్వేవ్యవస్థ నిర్మాణం చేసినా, తరువాత కాలంలో మనదేశంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సాధనంగా ఆనాటి నుంచి నేటివరకు ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా చౌకగా ప్రయాణం చేయడానికి, సురక్షితంగా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు రైల్వేకు మించిన వేరొక ప్రయాణ సాధనం లేదంటే అతిశయోక్తి కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వేశాఖలో అనేక ఆధునీకరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా బొగ్గుతో నడిచే ఇంజన్ల స్థానంలో డీజిల్ ఇంజన్లు, తదుపరి ప్రస్తుతం చాలా రైళ్లు విద్యుత్‌తో నడుస్తూ దూర ప్రాంతాలను అతి తక్కువ సమయంలో చేరవేయడం జరుగుతుంది. ముఖ్యంగా మీటర్‌గేజ్, బ్రాడ్‌గేజ్‌గా మార్చుట, సింగిల్ లైన్ వ్యవస్థను డబుల్ లైన్‌ఏర్పాటు చేయడం, రైళ్లు నడిచే వేగం పెంచుట, కొన్ని రైళ్లను పొడిగించుట జరుగుతుంది. ఇక వస్తు రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా అనేక ప్రాంతాలకు వివిధ వస్తువులను ఎగుమతి, దిగుమతి చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూర్చుకుంటూ దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా రైల్వే దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. ఇక గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న సరళీకరణ విధానాలు, రైల్వేవ్యవస్థపైన ప్రభావం చూపుతూ లాభాల్లో నడుస్తున్న రూట్లో కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల రైల్వే అస్థిత్వానికి ప్రమాదం ఉందని అందరూ గ్రహించాలి. ఇప్పటికే అనేక విభాగాల్లో కేటరింగ్, టికెట్స్, మోయింటైనెన్స్, కోచ్ తయారీ, లైన్లు, వర్క్‌షాప్ వంటివి ప్రైవేటీకరణ చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో విభాగాల్లో ప్రైవేటీకరణ చేయడం జరగబోతోంది. ఎంతో ప్రెస్టీజియస్‌గా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారై ప్రవేశపెట్టినా, తరచూ మన ప్రధాని జెండా ఊపి ప్రారంభించిన వందేభారత్ రైలు సామాన్య ప్రజలకు ఆమాటకొస్తే మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నమాట వాస్తవం. ఎక్కువ ధరలతో చాలా మంది



నడ్డివిరిచే ప్రయాణాలు. అనగా ధనికులు, భూస్వాములకు మాత్రమే ఈ ప్రయాణాలు అనుకూలం. అనగా అనాదిగా పేదలకు, అల్పాదాయ వర్గాలకు అనుకూలంగా, సౌకర్యంగా ఉండే రైలు ప్రయాణం బహుభారం కానుంది. కరోనా పుణ్యమా అని ఇప్పటికే ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసి పేదలకు చౌక ప్రయాణం దూరం చేశారు. వృద్ధులకు, ఇతర మినహాయింపు ఇచ్చేవారికి ఇచ్చే సౌకర్యాలు, రాయితీలు రద్దు చేశారు. ఇదేనా నేటి పాలకులు, ప్రభుత్వాలు సామాన్య, వృద్ధులకు ఇచ్చే బహుమతి? ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యసమర యోధులు, రాజ్యాంగ ఆశయాలు సామాన్య ప్రజలకు అన్ని వసతులు అనగా విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ఆకాంక్షిస్తూ ఉంటే వాటినే ఖరీదైన వాటిగా, అందుబాటులో లేకుండా చేయడమా నేటి పాలకుల విధానం. ప్రతీదీ ప్రైవేటీకరణ చేయడానికా ఈ ప్రభుత్వాలకు అధికారం కట్టబెడుతుంది. పౌర సమాజం కూడా నేటి ప్రభుత్వాల విధానాలపై విశ్లేషణ చేయాలి. వాస్తవాలను గ్రహించాలి. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ఇటీవల కాలంలో 2.40 లక్షల కోట్ల రూపాయలు అనగా 25 శాతం పైబడి లాభాలతో రైల్వేశాఖ ఉందని గణాంకాలు చెబుతున్నాయి. పేద ప్రజల నడ్డివిరిచి సంపాదించే ఈ లాభాలు ఎవరి కోసం అనేది అందరూ ప్రశ్నించాలి. ఒక పక్క బుల్లెట్ ట్రెయిన్ అని, మరొక పక్క వందే భారత్ అని నూతన రైళ్లు ప్రస్తుతం ఆధునిక కాలంలో అవసరతల రీత్యా అవసరమే కానీ అదేసమయంలో పేద, సామాన్య ప్రజలకు రైల్వే ప్రయాణం భారం చేయడం సమంజసమా? ఒక పక్క దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. కానీ నేటికీ మనదేశంలో మూడు పూటలా తిండిలేనివారు 22 కోట్ల మంది ఉన్నారు అనే విషయం మరువరాదు. అభివృద్ధి అంటూ జాతీయ రహదారులు, పెద్దపెద్ద విగ్రహాలు భవనాలు నిర్మాణాలు విమానాశ్రయాలు వంటివి ప్రపంచానికి చూపెడుతూ, పేదరికాన్ని దాచిపెడుతూ పాలనసాగించడం వాస్తవ అభివృద్ధా? ప్రపంచ సూచికల్లో అనేక రంగాల్లో మనం వెనుకబడిన సంగతి మరువరాదు. అదనపు భారాన్ని ప్రజలపై మోపకుండా ఆధునిక విధానాలు అమలు చేయడం ద్వారా రైల్వేలకు లాభాలు సంపాదించవచ్చు. ఉదాహరణకు మెట్రో రైలు ప్రయాణించడానికి టికెట్ లేకుండా ప్రయాణించడం దాదాపు అసాధ్యం. ఆ విధంగా దాదాపు అన్ని రైల్వే స్టేషన్లో దశలవారీగా ఈ విధానం అమలు చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ టికెట్ కొని ప్రయాణం చేయడం ద్వారా లాభాలు వస్తాయి. సరుకు రవాణాపై అవకాశం మేరకు ఛార్జీలు పెంచాలి. నిత్యావసరాలపై తగ్గించాలి. ధనికులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు ప్రోత్సాహకాలు తగ్గించాలి. ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగించే రీతిలో రైల్వేవ్యవస్థలో మార్పు చేస్తూ, మనదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వేలు భారతదేశ ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటుందని ఆశిద్దాం. ●

# బ్రిటన్ ప్రజలు పేదవారంటున్న ప్రముఖ ఆర్థిక వేత్త

## వాస్తవ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచన



**లండన్, ఏప్రిల్ 26:** బ్రిటన్ వాసులు పేదవారేంటి? అది అభివృద్ధి చెందిన దేశం కదా? అన్న సందేహాలు రావచ్చు. బ్రిటన్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త హ్యూ పిల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూకేవాసులు తాము పేదవారమన్న విషయాన్ని అంగీకరించాలని, లేదంటే ధరల పెరుగదల ఆగదని ఆయన హెచ్చరించారు. అయితే తాము పేదలమని అంగీకరించేందుకు ప్రజలు ఇష్టపడరు అని ఆయన అన్నారు. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. 2 శాతం పరిధిలో కట్టడి చేయాలన్నది బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ లక్ష్యం. కానీ మార్చి నెలకు ద్రవ్యోల్బణం 10.1 శాతంగా నమోదైంది. పెరుగుతున్న ధరలను కట్టడి చేయడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ రేట్లను పెంచు తోంది. ధరలకు బ్రేక్ వడక పోతే ఇక ముందు పెంచాల్సి వస్తుంది. ఈ తరుణంలో పెరిగిపోతున్న ధరలు, వేతనాలు పెంచాలనే డిమాండ్ల నేపథ్యంలో పిల్ ఇలా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదలతో వినియోగం తగ్గి, అలా అయినా ద్రవ్యోల్బణం దిగొస్తుందని అంచనా. ప్రజల వినియోగాన్ని తగ్గించడంపై అక్కడ సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెట్టింది. అయినా అక్కడ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రజలు తాము అధ్వాన పరిస్థితుల్లో ఉన్నామన అంగీకరించాలి. తమ వాస్తవ వినియోగ శక్తితో ధరలను పెంచడాన్ని ఆపివేయాలి అని పిల్ సూచించారు.

# ట్రిపుల్ తలాక్ చట్టానికి మరింత కఠిన నిబంధనలు జోడింపు

## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** సుప్రీంకోర్టు న2017లో ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చట్టం అమలవుతున్నా ఇప్పటికీ దేశంలో విభిన్న ప్రాంతాల్లో ట్రిపుల్ తలాక్‌అమలుచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనివల్ల ఇపుడు ముస్లిం మహిళల హక్కులు, వివాహ చట్టం 2019కి కొంతమేర మరింత కఠిన సవరణలు తీసుకురావాలని సూచిస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలుచేసింది. యి చట్టం అమలుకు వచ్చిప్పటికీ ట్రిపుల్ తలాక్ ఇప్పటికీ కొన్ని చోట్లఅమలవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అక్రమ వివాహాలు, చట్టబద్ధత లేని వివాహాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివలన ముస్లిం మహిళలకు రక్షణ లభిస్తుందని కేంద్రం సుప్రీంకు అఫిడవిట్ దాఖలుచేసింది. షాయరాభానోకేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అఃలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలుచేసిందని, దానిపై విడాకులకు కొన్ని మార్గదర్శకాలు పాటించాలన్న తీర్పు కూడా వచ్చిందన్నారు. ముస్లిం భర్తలు ట్రిపుల్ తలాక్‌ను అమలుచేయకూడదని సూచించిందని కేంద్రం స్పష్టంచేసింది. తలాక్ ఇ బిద్దత్‌ను చదువుకున్నవారు, ఉన్నత విద్యావంతులు కూడా వినియోగించి భార్యలకు విడాకులు ఇస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రసారమాధ్యమాల్లో వస్తున్నట్లు కూడా కేంద్రం స్పష్టం చేసింది. చట్టంలో కఠిన నిబంధనలు లేక పోవడం వల్లనే పోలీసులు కూడా చర్యలుచేపట్టేందుకు నిస్స హాయులుగా ఉన్నారని ఈనేపథ్యంలోనే వివాహిత ముస్లిం మహిళలకు భద్రత కోసం 2019లో ఈ చట్టం తెచామన్నారు. లింగ వివక్షనిర్మూలన, లింగసమానత్వం దిశగా వివాహిత ముస్లిం మహిళలు కూడా తమ ప్రాథమిక హక్కులు పొందేందుకు వీలుగా ఈచట్టం అమలుకు తెచ్చినట్లు తెలిపింది. ఈచట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 14,15,21, 25 అధికరణాలను ఉల్లంఘించిందని అందువల్ల ఈ చట్టం రద్దుచేయాలని కోరుతూ లెక్కలేనన్ని పిటిషన్లు సుప్రీంలో దాఖలయిన నేపథ్యంలో కేంద్రం తన అఫిడవిట్‌లో వివరాలను అందించింది. సుప్రీంకోర్టు షాయిరాబానో కేసులో మెజార్టీ నిర్ణయాలమేరకరు ట్రిపల్ తలాక్‌ను పక్కనపెట్టాలని తీర్పుచెప్పింది. ముస్లిం భర్తలు తమ భార్యలకు విడాకులు చట్టబద్ధంగా తీసుకోవాలని, సుప్రీం ఆదేశించింది. దీనితో ఒక బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టి ఆమోదింపచేసారు. అనంతరం 2019లో ముస్లిమ్ మహిలల హక్కులు, వివాహభద్రత చట్టం అమలుకు తెచ్చినట్లు కేంద్రం తన వాదనలు వినిపించింది.

ట్రిపుల్ తలాక్‌చట్టం చెల్లదన్న పిటిషన్లలో ఎంతమాత్రంవాస్తవాలు లేవని కేంద్రం తన వాదనను వినిపిస్తూ ఈ చట్టం అమలు అయినా కూడా దేశంలో ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో ట్రిపుల్‌తలాక్ అమలుచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కూడ సుప్రీంకు వివరించింది.

# బోర్నవిటాకు బాలల హక్కుల పరిరక్షణ సంస్థ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** జాతీయ స్థాయిలో పనిచేస్తున్న బాల లహక్కుల పరిరక్షణ సంస్థ పౌష్టికాహార డ్రింక్‌గా పేర్కొంటున్న బోర్నవిటాపై తప్పుడు ప్రచారం విరమించలని ఆదేశించింది. మాండలెజ్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో వస్తున్న బోర్నవిటాకు ప్రస్తుతం ప్రచారంచేస్తున్న




అన్ని వ్యాపార ప్రకటనలు తప్పు దారి పట్టించేవిగా ఉన్నాయని, పాకేజింగ్, లేబుల్స్ మొత్తం అన్నింటినీ ఉప సంహరిం చాలని ఎన్‌సిపిసి ఆర్ ఆదేశించింది. బోర్నవిటాలో చక్కెరశాతం ఎక్కువ ఉందని హక్కుల కార్యకర్తలు ఫిర్యాదులతో బాలల హక్కులపరిరక్షణ సంస్థ వెంటనే రంగంలోకి దిగి మాండలెజ్ కంపనీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రేవంత్ హిమత్‌సింగ్కా అన్ని ఫ్లాట్‌ఫామ్‌లపైనుంచి ఈ విడియోను తొలగించారు. మాండెలెజ్ కంపెనీ లీగల్‌నోటీసు జారీచేయడంతో ఈ హక్కుల కార్యకర్త విడియోను తొలగించారు. అప్పటికే 12 మిలియన్లమందికిపైగా ఈ విడియోను చూసారు. బోర్నవిటా తనంతతానుగానే ఆరోగ్యడ్రింక్‌గా ప్రచారంచేస్తోందని అయితే ఈ ఉత్పత్తిలో అధిక చక్కెర ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయని దీనివల్ల చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావంచూపిస్తుందని చెప్పారు. మీ ఉత్పత్తి ప్రచారం, లేబుల్, ప్యాకేజింగ్; డిస్‌ప్లే, వ్యాపారప్రకటనలు అన్నీ కూడా ప్రజలను తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని ఎన్‌సిపిసిఆర్ వెల్లడించింది. వెంటనే ఇలాంటి ప్రకటనలన్నింటినీ ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా బాలల హక్కులపరిరక్షణ సంస్థ స్పష్టంచేసింది. అయితే ఈ వైరల్ అయిన విడియోలపై బోర్నవిటా ఇప్పటికే స్పందించింది. తాము ఏడు దశాబ్దాలుగా ఈ ఉత్పత్తిని మార్కెట్ చేస్తున్నామని, వినియోగదారుల నమ్మకం, విశ్వాసాన్ని చూరగొన్నట్లు తెలిపారు. పౌష్టికాహార నిపుణుల బృందం ఆధ్వర్యంలో అన్నింటినీ పరిశీలించిన తర్వాతమాత్రమే తాము ఉత్పత్తికి విడుదల చేస్తామని అన్నారు. అలాగే ఆహార ఉత్పత్తుల శాస్త్రవేత్తల తనిఖీలుకూడా తప్పని సరిగా ఉంటాయన్నారు.

# భారత సంతతి తంగరాజును ఉరితీసిన సింగపూర్



**సింగపూర్, ఏప్రిల్ 26:** భారత సంతతికి చెందిన వ్యక్తి తంగరాజు సుప్పయ్య (46)ను సింగపూర్ అధికారులు ఉరి తీశారు. కాగా తంగరాజు సింగపూర్‌కు కేజీ గంజాయిని అక్రమంగా తరలించారనే కేసులో దోషిగా తేలిన విషయం విదితమే. ఈ క్రమంలో కోర్టు ఉరిశిక్ష విధించింది. దీంతో ఉరిశిక్షను అధికారులు అమలు చేశారు. వివరాల్లో వెళితే, సింగపూర్‌కు కిలోకిపైగా గంజాయిని రవాణా చేసేందుకు తంగరాజు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల్లో తంగరాజు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో తంగరాజుకు అక్టోబరు 9, 2018లో న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున చాంగి జైలులో తంగరాజు సుప్పయ్యను ఉరి తీసినట్లు ఆయనకుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సుప్పయ్య కుటుంబసభ్యులు, ఐక్యరాజ్య సమితి యాక్టివిస్టులు విజ్ఞప్తులు చేసినప్పటికీ సింగపూర్ అధికార యంత్రాంగం ఉరి శిక్షను అమలు చేసింది. ఇదిలా ఉండగా, తంగరాజు సుప్పయ్య కుటుంబ సభ్యులు, యాక్టివిస్టులు ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సింగపూర్ అధ్యక్షుడు హలిమా యాకోబ్‌కు చివరి నిమిషంలో లేఖ రాశారు. అయినప్పటికీ ఉరి శిక్షను అమలు చేయడం విశేషం. అయితే తంగరాజు నేరం చేయలేదనే బలమైన ఆధారాలు లేకపోవడంతో ఈ కేసులో దోషిగా తేలాడు. ఆయనకు విచారణ సమయంలో కూడా పరిమితంగా లీగల్ మద్దతు లభించిందని యాక్టివిస్టులు చెబుతున్నారు. మరోవైపు తంగరాజు ఉరిశిక్షపై ఆయన కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వారం తంగరాజు ఉరిశిక్షకు సంబంధించిన నోటీసు వచ్చిన తర్వాత ఛాంగి జైలులో గ్లాస్ కిటికీ మధ్యలో నుంచి తాము సుప్పయ్యను చూసేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఈ రోజు వస్తుందని తంగరాజు మానసికంగా సిద్ధమై ఉన్నారని, అన్యాయం జరిగిందని ఆయన భావిస్తున్నారని చెప్పారు. కాగా సింగపూర్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలున్నాయి. సమాజాన్ని సంరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందని సింగపూర్ చెబుతోంది. అందుకు ఇలాంటి చట్టాలు అవసరమని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు సరఫరా చేసిన వారికి కఠిన శిక్షలను అమలు చేస్తున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాంబు బెదిరింపు మెయిల్‌తో ఉలిక్కిపడింది. పాఠశాల ఆవరణలో బాంబులు ఉన్నాయని పేర్కొంటూ ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు ఆ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. అయితే అలాంటిదేమీ కనుగొనలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఢిల్లీలోని మధుర రోడ్‌లో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు తెలిపారు. బుధవారం పాఠశాల అధికారుల నుంచి ఈ విషయమై తమకు ఫోన్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తాము హుటాహుటినా సంఘటనా స్థలికి చేరుకుని పాఠశాలను వెంటనే ఖాళీ చేయించామని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి పేలుడు పదార్థాలు కనుగొనలేదన్నారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని సాదిక్‌నగర్‌లో ది ఇండియన్ స్కూల్‌కి ఇ-మెయిల్ ద్వారా వచ్చిన బాంబు బెదిరింపు మరువక ముందే అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకోవడం విశేషం. అయితే ఆ ఘటనలో బాంబు స్క్వాడ్, ఇతర ఏజెన్సీలు తనిఖీలు చేపట్టగా, అలాంటివేమీ కనిపించలేదు.

# ప్రపంచదేశాల్లో 68.66 కోట్లకుపెరిగిన కరోనా కేసులు

## 68.60 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 26:** ప్రపంచ దేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. కొత్త కేసులతో చిన్న చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,443 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమందివరకూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6563 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,678 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.04 కోట్లవరకూ నమోదుకాగామరో 1.44 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. మరో 10,148 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,14,870 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు కరోనా బాధితులుంటే 2,58,714 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకు నమోదు కాగా మరో 4,75,429పరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపదేశాల్లో 1.41 కోట్లకు కరోనా బాధితులుంటే వారిలో 27,119 చనిపోయారు.

# అత్యంత సంక్లిష్ట సమయాల్లోను భారత్ సాహస నిర్ణయాలు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

## ప్రధాని నరేంద్రమోడీ



**సోమ్‌నాథ్, ఏప్రిల్ 26:** అత్యంత సంక్లిష్టపరిస్థితుల్లో కూడా భారత్ సాహసోపేతనిర్ణయాలు తీసుకుని అన్ని క్లిష్ట సమయాలను అధిగమించ గలిగిందని వ్యతిరేక శక్తు లు ఓపక్క హెచ్చరిస్తున్నా అన్ని అడ్డంకులను అధిగ మిస్తూ ముందుకు పోతున్నదని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి అత్యంత అభి వృద్ధి చెందిన దేశంగా రూపు దాల్చేందుకు భారత్‌కు అన్ని శక్తులు ఉన్నాయని మోడీ చెప్పారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమ్ ముగింపు వేడుకలో వర్చువల్‌గా మోడీ ప్రసంగించారు. విభిన్న సంస్కృతులతో మేళవించిన దేశంగా భారత్ ఇప్పటికీ కొనసాగుతుందని, అన్ని మతాలు భాషలతో సంబందాలను పటిష్టంచేసుకుంటుందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమమ్ ఈసందర్భంగాప్రధాని ఏక్ భారత్ శ్రేష్‌భారత్ కార్యాచరణను ముందుకు తీసుకు వెళతామని ప్రకటించారు. గుజరాత్; తమిళనాడుల మధ్య మరింత సాంస్కృతిక స్నేహసంబంధాలను మరింత పెంపొందించేదిశగా పనిచేస్తామని వెల్లడించారు. అభివృద్ధిచెందిన దేశంగా 2047 నాటికి రూపుదిద్దే లక్ష్యంతోపనిచేస్తున్నామని ఈ లక్ష్యసాధనలో ఎవరు ఎన్ని అపోహాలు సృష్టించినా ముందుకు వెళతామని చెప్పారు. తమిళనాడు, సౌరాష్ట్ర సోదర స్నేహ సంబంధాలు ఆదిశగా మరింత ముందుకు తీసుకువెళతాయని అన్నారు. విభిన్న సంస్కృతుల మేళ వింపును మనం ముందుకు తీసుకెళుతున్నామని విభిన్న భాషలు, సంస్కృతుల మేళవింపుతో సంఘటితంగా ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్న భారత్ లో సంస్కృతి, వారసత్వ సాంప్రదాయాలు సుస్థి రంగా ఉన్నాయన్నారు. బానిస మనస్తత్వంనుంచి దేశ ప్రజలకు విముక్తి లభిస్తోందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్‌సంగమమంతో లక్షలాది స్వాతంత్ర్య సమరయోధుల కలల సాకారం అవుతున్నాయని, ఏక్ భారత్ శ్రేష్ఠభారత్‌ఆవిర్భావానికి ప్రాణత్యాగాలుచేసిన మహనీయుల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గుజరాత్, తమిళనాడులో అనేక అంశాల్లో సారూప్యత ఉందని అన్న మోడీ విదేశీయుల దండయాత్రలో సౌరాష్ట్రనుంచి తమిళనాడుకు వలస పోయిన చరిత్ర కొంతవరకే పరిమితమని అన్నారు. అంతకు ముందు నుంచి కూడా రెండురాష్ట్రాలమధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. పవిత్ర సోమ్ నాథ్‌పై విదేశీయుల దండయాత్ర జరిగినపుడు సౌరాష్ట్ర ప్రజలు తమిళనాడుకు పరారయ్యారని, వారి విశ్వాసాలు, గుర్తింపు పరిరక్షించుకున్నారన్నారు. తమిళనాడు ప్రజలు వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించారని, అన్ని వసతులు కల్పించి కొత్త జీవితాలకు నాందిని పలి కారన్నారు. ఏక్‌భారత్‌శ్రేష్ఠ్‌భారత్‌కు అంతకంటే ఉదా హరణ ఏముంటుందన్నారు. తమిళ సాధుపుంగడువు తిరువల్లువార్‌ను ఉటంకిస్తూ సాంస్కృతిక విభేదాలకు తావులేకుండా సామరస్య వాతా వరణం పెంపొందించేందుకు పరస్పరం కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. మీరంతా తమిళసంస్కృతిని ఆమో దించారని అదేసమయంలో సౌరాష్ట్రప్రాంత అభి రుచులు, భాష, సాంప్రదాయాలను మరువరాదన్నారు.

# ప్రచారానికి చిన్నబ్రేక్ రెస్టారెంట్‌లో దోసెలు వేసిన ప్రియాంక



**మైసూరు, ఏప్రిల్ 26:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన ప్రచారానికి చిన్న బ్రేక్ ఇచ్చి రెస్టారెంట్‌లో దోశ తీసుకున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్‌ప్రతినిధులను అడిగి దోశ తయారీ వివరాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్, పార్టీప్రధాన కార్యదర్శి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా మరికొందరుసీనియర్లతోకలిసి మైసూరులోని అత్యంత ప్రాచీన హోటల్ మైలారి హోటల్‌కు ఉపాహారం సేవించేందుకు వెళ్లారు. ఇడ్లీ, దోశ తిన్న తర్వాత ప్రియాంక దోశ తయారీ వివరాలు తెలుసుకునేందుకు ఆసక్తిచూపించారు. రెస్టారెంట్ యజమాని అందుకు వెంటనే అంగీకరించి కిచెన్‌లోకి ఆమెను తీసుకుని వెళ్లారు. దోసె బాణలిలో ఉన్న పిండిని ప్రియాంక పొయ్యిమీద ఉన్న తవ్వాపై వేసి దోసెలు తయారుచేసారు. అయితే నాలుగు దోసెలు వేస్తే వాటిలో రెండు మాడిపోయాయి. సకాలంలో తీయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, రెండుదోసెలు ఎంతో మంచిగా వచ్చాయని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ప్రియాంక ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని, ఆతని కుటుంబంతో సెల్ఫీ దిగారు. దోసె తయారీలో తనకు మెళకువలు నేర్పినందుకు ఆమె వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోడీకి, రాహుల్‌కి పోలికా: యెడియూరప్ప



**బెంగళూరు, ఏప్రిల్ 26:** లింగాయత్ సిఎం అవినీతిపరుడు అని ఆరోపణలు చేసిన మాజీ సిఎం సిద్ధరామయ్య లింగాయత్ కులం మొత్తాన్ని అవమానించారని మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప మండిపడ్డారు. కర్ణాటక గురించి రాహుల గాంధీకి ఏమీ తెలుసు? ఎన్నికల సమ యంలో యువరాజు అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాడని యడియూరప్ప ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఏమైనా పోలిక ఉందా, ఇద్దరి మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మోడీ ముందు రాహుల్ గాంధీ ఏమాత్రం పనికిరారని, ఈ విషయమ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సంచనల వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో ముస్లింల రిజర్వేషన్ల రద్దును మొదట తాను స్వాగతించానని, అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా తాము గౌరవిస్తామని యడియూరప్ప అన్నారు. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధించి మరోసారి మేమే అధికారంలోకి వస్తామని మాజీ సిఎం యడియూరప్ప ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో మేమే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, వారి కలలు నెలవేరవని మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప వ్యంగంగా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకు తాను ఎన్నికల ప్రచారం చేస్తానని, 70 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటానని యడియూరప్ప వివరించారు. కాంగ్రెస్‌లో వర్గ పోరు మొదలైయిందని, మాజీ సిఎం సిద్ధరామయ్య ఓ దిక్కు, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ మరో దిక్కు వెళుతున్నారని యడియూరప్ప ఆరోపించారు. 2013 నుంచి 2018 మధ్య కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటి పారుదల శాఖలో భారీ అవినీతికి పాల్పడిందని, బిడిఎ స్కామ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం పరుపులు, దిండ్లు కొనుగోలు చేయడానికి భారీ మొత్తంలో లంచాలు తీసుకుందని, ఆ మధ్యకాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 100కు 100శాతం అవినీతికి పాల్పడిందని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప విరుచుకుపడ్డారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9629, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,16,736

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9629 కేసులు నమోదయ్యాయి. మృతి 29 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 16, 736కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,23,045మంది కోలుకోగా 62,293మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,398 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,62,842కి చేరగా, 80,08,786మంది వరకు కోలుకున్నారు. 1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,88,580కి చేరింది. అందులో 68,01,635మంది కోలుకున్నారు. 71,766మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,259కి చేరింది. అందులో 40,43,020 మంది కోలుకున్నారు. 40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36 ,06,854కి చేరింది. అందులో 35,65,205 మంది కోలుకున్నారు. 38,064 మరణించారు.

# సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలం

## ప్రపంచంలోనే రెండో అతిపెద్దది



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మెక్సికో సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బిలమని తెలిపారు. దీనిని మెక్సికోలోని యుకాటన్ ద్వీపకల్పం తీరంలో చేటుమల్ బేలో కనుగొన్నారు. ఇది సుమారు 900 అడుగుల లోతు 1,47,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. దీనికి టామ్ జా అని పేరు పెట్టారు. టామ్ జా అంటే మయన భాషలో లోతైన నీరు అని అర్థం. వాస్తవానికి ఈ భారీ బిలాన్ని 2021లో కనుగొన్నారు. ఈ విషయాన్ని ఫ్రాంటియర్ ఇన్ మెరైన్ సైన్స్ అనే సైంటిఫిక్ జర్నల్ ఇటీవలే ప్రచురించింది. దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్న డ్రాగన్ బిలం ప్రపంచంలోనే అతి పెద్దది. దీని తర్వాతి స్థానం టామ్ జా ఆక్రమించింది. ఈ బిలాల్లో ఆక్సిజన్ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సూర్య కిరణాలు ఉపరితలం వరకే ప్రసరిస్తాయి. దీని అడుగుభాగంలో సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. బిలాల్లోని ప్రత్యేక పరిస్థితులు శిలాజాలను సంరక్షించడానికి తగిన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా అంతరించిపోయిన జాతులను గుర్తించడంలో ఇవి సహాయపడతాయి.

2012లో బహామాస్ దేశంలోని బిలాల్లో ఇతర జీవులు ఏవీ మనుగడ సాగించలేని చోట బ్యాక్టీరియాను కనుగొన్నారు. ఇతర గ్రహాలపైనా మనుగడ సాగించగల జీవరకాలపై కీలక సమాచారాన్ని అందించారు.

# మహారాష్ట్రలో పూర్తికాలం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే

## డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ స్పష్టీకరణ



**విజయపుర, ఏప్రిల్ 26:** మహారాష్ట్రలో ముఖ్యమంత్రిపదవినుంచి ఏక్‌నాథ్‌షిండేను బిజెపి తప్పిస్తుందన్న వార్తలకు ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెక్‌పెట్టారు. పూర్తికాలం పాటు మహారాష్ట్రముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే కొనసాగుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కాలపరిమితి పూర్తయ్యేంతవరకూ షిండే సిఎంగా కొనసాగుతారని తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలవరకూ ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని, తర్వాత మేం ఎన్నికల్లో పోరాడి మహారాష్ట్రలోమరోసారి విజయం సాధిస్తామని ఫడ్నవిస్ తెలిపారు. బాబలేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి విజయపురలో ప్రచారంచేసేందుకువచ్చిన ఫ్నడిస్ మాట్లాడుతూ మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిరాధారమని అంతా మీడియా సృష్టేనని ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరచూ బెలగావి సరిహద్దుపరంగా వివాదాలు ఎదుర్కొంటున్నదన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు. ఈ అంశంప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలోఉన్నందున వ్యాఖ్యానించలేనన్నారు. కర్ణాటకలో సరిహద్దుల్లో ఉన్న 865 సరిహద్దు గ్రామాలకు మహారాష్ట్రప్రభుత్వ ఆరోగ్యభద్రత పథకాన్ని అమలుచేస్తోంది, బిజెపి ప్రభుత్వం ఈస్కీంకోసం ఎలాంటి కొత్త ఉత్తర్వులు కూడా జారీచేయలేదన్నారు. గతకాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలుచేసారని, మా ప్రభుత్వం హయాంలో కాదని మేం ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు కూడా చూపించామన్నారు. సరిహద్దుగ్రామాల్లోని కన్నడ ప్రజలపట్ల మహారాష్ట్రప్రభుత్వం వివక్ష చూపిస్తోందన్న ఆరోపణలపై ఫడ్నవిస్ స్పందించారు. ఇవన్నీ నిరాధారమని ఆప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం నాలుగుశాం రిజర్వేషన్ల నిలిపివేతను ఫడ్నవిస్ సమర్థించారు. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించదని, బిజెపి ప్రభుత్వం ఈ పొరపాటును తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను సవరించిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి సానుకూల తీర్పు వస్తుందని విశ్వసిస్తున్నట్లు డిప్యూటిసిఎం ఫడ్నవిస్ తెలిపారు.

# టార్గెట్ ముఖ్తార్ అన్సారీ - యోగి లిస్టులో మరో పేరు!



**లక్నో, ఏప్రిల్ 26:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ ఎపిసోడ్ తర్వాత ముఖ్తార్ అన్సారీ కుటుంబం తెరపైకి వచ్చింది. దీంతో ముఖ్తార్ అన్సారీ, అతని కుమారుడు అబ్బాస్ అన్సారీలకు కష్టాలు పెరుగుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా జైల్లో ఉన్న తండ్రీకొడుకులను ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారించవచ్చని ప్రచారంజరుగుతోంది. రూ.125 కోట్ల వ్యవహారం కేసులో వీరిని విచారించే ఛాన్స్ ఉంది. మరోవైపు ముఖ్తార్ అన్సారీ భార్య అఫ్షాన్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు 50 వేల రివార్డును పెంచారు. ముఖ్తార్ అన్సారీ 2021 నుంచి బందా జైలులో ఉన్నారు. యూపితో పాటు పంజాబ్‌లో కూడా ముఖ్తార్‌పై కేసులు నమోదయ్యాయి. 1987లో ఓ కాంట్రాక్టు విషయంలో ముఖ్తార్‌పై మొదటిసారి హత్య ఆరోపణలు వచ్చాయి. ముఖ్తార్ అన్సారీపై ఇప్పటివరకు 61 కేసులు నమోదయ్యాయి. ఇటీవల యూపి పోలీసుల నేరస్థుల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పోలీసులు రివార్డు ప్రకటించిన 12 మంది నేరస్తుల పేర్లు ఉన్నాయి. ఇందులో ముక్తార్ అన్సారీ భార్య అఫ్షాన్ అన్సారీపై 406, 420, 386, 506 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. ముక్తార్ అన్సారీ, అఫ్జల్ అన్సారీలకు సంబంధించి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఘాజీపూర్ ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో ఏప్రిల్ 29న నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. 2005లో మౌ అల్లర్లకు సంబంధించి అన్సారీపై ఆరోపణలు వచ్చాయి.

# టిడిపి ప్రభుత్వంలో ప్రతి రైతును ఆదుకుంటాం

## ఆదోనిలో మిర్చియార్డు ఏర్పాటు - రైతులకు నారా లోకేష్ హామీలు - మంత్రాలయం మండలంలోకి ప్రవేశించిన పాదయాత్ర - అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**మంత్రాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** ఒక్క సంవత్సరం ఓపిక పట్టండి టిడిపి ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కరిస్తాం అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. నారాలోకేష్ యువగళం పాద యాత్ర బుధవారం మంత్రాలయం మండలంలోకి ప్రవేశించింది. కోసిగి మండలం దొడ్డి




బెళగల్ మీదుగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి పాదయాత్రగా వచ్చారు. పాదయాత్ర మార్గమధ్యంలో రైతులతో మాట్లాడారు. మిరప, పత్తి, ఉల్లి పంటలు సాగుచేసిన రైతులతో ముచ్చటించారు. తాము సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేద ంటూ రైతులు లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా లోకేష్ రైతులతో మాట్లాడుతూ పంటలకు గిట్టు బాటు ధరలతో పాటు రైతులకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. గ్రామాల్లోని రైతులకు సాగు, తాగునీరు అందించి రైతులకు లాభసా టి వ్యవసాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఆదోని పట్టణంలో మిర్చియార్డు నిర్మాణం చేపడతామన్నారు. టమోటా రైతులను ఆదుకోవడాని కి జూ ్యస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తా మన్నారు. రైతులకు పంటనష్ట పరిహారం అందించి ఆదుకుంటా మన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు బిగిస్తే వగులగొట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు టిడిపి పార్టీ అండగా ఉంటుం దన్నారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లో కష్ దృష్టికి తీసుకువచ్చారు. టిడిపి పాలనలో గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు పుష్కలంగా అందితే ప్రస్తుతం మోటర్లు పనిచేయక, నీరందక పం టలు పండడం లేదని చెప్పారు. వంక పక్కనే ఇంటిపట్టాలు మంజూరు చేయడంతో వరదల సమయంలో ముంపునకు గురయ్యే అవకాశం ఉందని వెల్లడిం చారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు వేయడ ం లేదన్నారు. తుంగభద్ర నది పక్కలోనే ఉన్నా ఇసుక దొరకడం లేదని లోకేష్‌కు తెలిపారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టాక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ పాడుబెట్టిందన్నారు. టిడిపి ప్రభుత ్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కి.మీ సిసి రోడ్లు, 30 లక్షల తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కర్నూలు జిల్లాలో ఎత్తిపోతల పథకాలు పాడుబడ్డాయన్నారు తుంగభద్ర ఎల్‌ఎల్‌సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాలకు గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను టిడిపి హ యాంలో చేపట్టామన్నారు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్ ప్రాజెక్టులు కడతామంటే ఎలా నమ్మాలి అంటూ ప్రశ్నించారు. లోకేష్ పాదయా త్రకు ప్రజలు, రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీమంత్రి భూమా అఖిలప్రియ, టిడిఎఇంఛార్జ్ తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యువనాయకులు దివాకర్‌రెడ్డి, నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, చావడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, మాధవరం అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, డిఎస్‌పి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

## అనధికారికంగా పనిచేస్తున్న ముగ్గురిపై ఆరా - స్టాంప్ రైటర్లను విచారించిన ఎసిబి - రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారిని కూడా విచారణ - రూ.5 లక్షలు నగదు స్వాధీనం

**బద్వేలు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కారా ్యలయంపై ఏసీబి అధికారులు ఒక్కసారిగా దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై ఫిర్యాదులు ఎక్కువ కావడంతో గత కొద్ది రోజులుగా ఏసీబి అధికారులు బద్వేలు కార్యాలయంపై నిఘా ఉంచారు. ఏక కాలంలో అనేక చోట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించిన నేపథ్యంలో బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై కూడా ఒక్కసారిగా దాడులు చేపట్టారు. కార్యాలయంలో అనధికారికంగా ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురు వ్యక్తులను ఎవరు నియమించారు? వీరికి జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారు? వీరు నిర్వహిస్తున్న విధులు ఏమిటి? ఎవరి నుండి ఎంత వసూలు చేశారనే దానిపై ఆరా తీశారు. అనధికారికంగా ఈ ముగ్గురు వ్యక్తులు పని చేస్తున్నట్లు సమాచారం మేరకే వారిని అదులపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ముగ్గురు స్టాంప్ రైటర్లను కూడా అదుపులోకి తీసుకొని విచారించారు. స్టాంప్ రైటర్లు ఎంత వసూళ్లు చేస్తున్నారు? ఆఫీసులో ఎంత చెల్లిస్తున్నారనే దానిపై క్షుప్తంగా వివరాలు సేకరించారు. ఇవన్నీ గత కొద్ది నెలలుగా ఫిర్యాదుల రూపంలో ఏసీబి అధికారులకు రావడంతో ఈ దాడులు చేసినట్లు తెలిపారు. అనధికారికంగా విధులు నిర్వహించిన వారి వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద, కార్యాలయంలో దొరికిన మొత్తం నగదు 5 లక్షల రూపాయలను సీజ్ చేశారు. ఈ డబ్బు ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు ఇచ్చారు? కార్యాలయంలోకి వచ్చిన వ్యక్తుల వద్ద ఎందుకు ఉన్నది? సబ్ రిజిస్ట్రార్ చేస్తున్న వ్యవహారం ఏమిటి? అనే వాటిపై క్షుప్తంగా రాత్రి వరకూ విచారించారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబి దాడులు చేయడం కొత్తేమి కాదు. గతంలో కూడా ఎన్నో మార్లు ఏసీబీ దాడులు జరిగాయి. ముఖ్యంగా బద్వేలు మున్సిపాలిటీలో రిజిష్టర్ భూములు తక్కువ శాతం ఉండడం వలన మార్కెట్ విలువ కూడా అధిక మొత్తంలో ఉన్నందున క్రయ విక్రయాలు వేగంగా జరుగుతుంటాయి. వీటికి తోడు ప్రభుత్వ భూములు కూడా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలు ఈ కార్యాలయంపై ఉన్నాయి. గతంలో దాడులు చేసినపుడు కూడా సిబ్బంది వద్ద, స్టాంప్ రైటర్ల వద్ద నగదు స్వాధీనం చేసుకొని విచారించారు. ఆ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ సెలవుపై వెళ్ళారు. కానీ పక్కా ప్రణాళిక ప్రకారం ఈ సారి అధికారులు, సిబ్బంది అందరూ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆకస్మిక దాడి చేశారు. ఈ సందర్భంగా ఏసీబి అధికారులు మాట్లాడుతూ బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి జరుగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల మేరకే దాడులు చేయగా ఇక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని రికార్డు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఇక్కడ అనధికారికంగా పనిచేసే వ్యక్తులకు జీత భత్యాలు ఎవరు ఇస్తున్నారనే వాటిపై రికార్డు చేశామని, దీని ఆధారంగా ఇక్కడ జరుగుతున్న అవినీతిపై పూర్తి సమాచారం సేకరించామని వారు తెలిపారు. వీటన్నిటినీ ఉన్నతాధికారులకు తెలియజేసి తదుపరి విచారణ అనంతరం అధికారులు, సిబ్బందిపై చర్యలుంటాయని తెలిపారు. అవినీతికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలు చేపట్టండి

## కేంద్ర సమాచార కమిషనర్ సమారియా

**సచివాలయం, ఏప్రిల్26, ప్రభాతవార్త:** ఏపీ సమాచార కమిషన్‌లో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా విచారణలు చేపడితే బాగుంటుందని కేంద్ర సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియా సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా విచారణలు నిర్వహించడం వల్ల అప్పీలు దారులు, ఫిర్యాదుదారులు, పీఐఓలు, ప్రథమ అప్పీలు అధికార్లకు వ్యయ ప్రయాసలు తగ్గిపోతాయని ఆయన అభిప్రాయపడ్డారు. హీరాలాల్ సమారియా గతంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ఏపీ ఉమ్మడి రాష్ట్రంలో అనేక కీలక పదవులు నిర్వహించారు. వ్యక్తిగత పనుల మీద రాష్ట్రానికి వచ్చిన సమారియా బుధవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఏపీ సమాచార కమిషన్ కార్యాలయాన్ని సందర్శించి గంటకు పైగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కమిషనర్లు, సిబ్బందితో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాడానికి వీలుగా ఈ-ఫైల్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వానికి బడ్జెట్ భారాన్ని తగ్గించడానికి కమిషన్‌కు సొంత భవనం ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాను గుంటూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసినప్పటి అనుభవాలను, అనుభూతులను ఆయన ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. కమిషన్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది.

# ఫ్యాన్‌కు ఉరివేసుకుని సర్పంచ్ వర్రే రేణుక ఆత్మహత్య

## - ముమ్మిడివరప్పాడులో విషాదఛాయలు

**రావులపాలెం, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త ):** రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు సర్పంచ్ వర్రే రేణుకాదేవి (41) ఆత్మహత్యకు పాల్పడటం సంచలనం రెకెత్తించింది. బుధవారం ఉదయం ఇంట్లోనే బెడ్రూంలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్మకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. రావులపాలెం ఎస్సై వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె భర్త వర్రే లక్ష్మీ నారాయణ మద్యానికి బానిసై అనారోగ్యానికి గురవ్వడంతో తన కుమార్తె ఆత్మహత్మకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి పెద్దింటి వీర్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు ్తన్నట్లు తెలిపారు. తెల్లవారుజామునే లేచి ఇంటిపనులు చేసుకుని మరలా వచ్చి పడుకుందని, తాను కూడా నిద్రపోయి ఉదయం లేచి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉందని భర్త లక్ష్మీనారాయణ కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెల్సుకున్న ప్రభుత్వ విప్, కొత్త ్పేట ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతదేహానికి నివాళులర్పించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఆమె వైఎసా ్రసిపి మద ్దతుతో సర్పంచ్‌గా గెలుపొందారు. ఆమెకు భర్త, ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గి రెడ్డి తో కలిసి ఉత్సాహంగా పాల్గ న్న ఆమె ఇంతలోనే ఆత్మహత్మకు పాల్పడటం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.

# యూసిఐఎల్ ఉద్యోగులకు సిబిఐ నోటీసులు

## - ఉదయ్‌కుమార్‌రెడ్డిపై ఆరా తీసేందుకే - రోజురోజుకు పెరుగుతున్న ఉత్కంఠ

పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలంలోని ఎం.తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న ముగ్గురు యూసీఐఎల్ అధికారులకు సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి ఆరో నిందితుడిగా చేర్చి గత కొన్ని రోజులుగా విచారణ చేసిన విషయం తెలిసిందే. గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియంలో ఉద్యోగిగా పనిచేస్తుండటంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి విషయాలపై ఆరా తీసేందుకే యూసీఐఎల్ అధికారులను సీబీఐ విచారణకు రమ్మని చెప్పినట్లు తెలిసింది. వివేకా హత్య జరిగిన సమయంలో ఉదయ్‌కుమార్‌రెడ్డి విధులకు హాజరయ్యారా, అలాగే గూగుల్ టేకౌట్ ప్రకారం ఎక్కడెక్కడ ఉన్నాడు, తదితర విషయాలు, ఉదయ్‌కుమార్‌రెడ్డిని విచారించి ఆయన చెప్పిన అంశాలను అధికారులు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే విచారణలో ఉదయ్‌కుమార్‌రెడ్డి చెప్పిన విషయాలు గూగుల్ టేకౌట్‌లో చూపించే అంశాలు పొంతన లేకపోవడంతో ఉదయ్‌కుమార్‌రెడ్డి గురించి ఇంటి పరిసర ప్రాంతాల్లోను, అతను పనిచేసే చోట, అతని వ్యవహార శైలిలో సీబీఐ అధికారులు గత మూడు రోజులుగా ఆరా తీస్తూ వస్తున్నారు. యూసీఐఎల్ కర్మాగారానికి వెళ్లి వివేకా హత్య జరిగిన రోజున విధుల్లో ఉన్నారా, లేదా తెలుసుకోవడంతో పాటు సహచర ఉద్యోగులను ఉదయ్‌కుమార్‌రెడ్డి వ్యవహారశైలిపై ఆరా తీయగా ఉదయ్‌కుమార్‌రెడ్డి మంచివాడని, తన పని తాను చేసుకునేవాడని అంటూ సమాధానాలు వచ్చినట్లు తెలిసింది.

# ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు - అగ్రగామి విద్యాసంస్థగా నారాయణ రికార్డ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్-2023 ఫలితాల్లో నారాయణ రికార్డుల మోత మోగించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపుల్లో స్టేట్ టాప్ మార్కులతో అదరగొట్టింది. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 989 మార్కులతో 17 మంది.. 988 మార్కులతో 18 మంది.. 987 మార్కులతో 46 మంది విద్యార్థులు స్టేట్‌లోనే అత్యుత్తమ మార్కులను సాధించగా.. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి గాను 466 ఆపైన 7 మంది.. 465 ఆపైన 26 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇటువంటి ఫలితాలు సాధించలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ మరియు బైపీసీ విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి రికార్డు నెలకొల్పామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్చ్యువల్ ఓరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వలనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగారని తెలిపారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్ మరియు సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకతగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా, నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ మరియు ఎయిమ్స్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల తరపున అభినందనలు తెలియజేశారు.

# రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాలి

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**ఆత్మకూరు(నెల్లూరు), ఏప్రిల్26ప్రభాతవార్త:** నేటి రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో దివంగత మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులకు శాశ్వత శత్రుత్వం ఉండరాదన్నారు. ఎన్నికైన తర్వాత పార్లమెంట్, శాసనసభ వంటి చట్ట సభల్లో హుందాతనంగా వ్యవహరించాలన్నారు. కొంతమంది ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధంగా జుగుప్సకరమైన రీతిలో తమ వ్యవహారశైలి ఉంటుందన్నారు. నాయకుల వ్యవహారశైలిని ప్రచార మాధ్యమాలద్వారా ఓట్లు వేసిన ఓటర్లు గమనిస్తుంటారన్నారు. ఇలాంటి నాయకులకు ఎన్నికల సమయాల్లో బటన్‌నొక్కి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. యువత మంచి వ్యక్తిత్వం ఉన్న ఆశయాలను అనుసరించి రాజకీయాల్లోకి ప్రవేశించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యుడిగా డాక్టర్ బి.సుందరరామిరెడ్డి నీతివంతమైన, నిరాడంబరంగా, క్రమశిక్షణతో కూడిన రాజకీయాలు చేశారన్నారు. ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజావైద్యునిగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరింపచేసిన బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు వెంకయ్యనాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్‌ఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు చంద్రా రాజగోపాల్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడి , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కొమ్మిలక్ష్మయ్యనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి బిఎస్‌ఆర్ కుటుంబ సభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని బిఎస్‌ఆర్ కుటుంబ అభిమానులు, పార్టీల కతీతంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అతిథులకు మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సారథ్యంలో వారి కుటుంబ సభ్యులు శాలువాలతో జ్ఞాపికలను అందజేశారు.

# వేదవిశ్వవిద్యాలయంలో జాతీయవిద్యావిధానం

## రేపు 7వ స్నాతకోత్సవం - మహామహోపాధ్యాయ, వాచస్పతి పురస్కారాలు - వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుంచి జాతీయ విద్యావిధానం (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ)అమలుచేస్తామని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి తెలిపారు. ఇందుకు అనుగుణంగా భోధనాంశాల్లో మార్పులు, చేర్పులకోసం మూడునెలలుగా కసరత్తు చేసినట్లు వివరించారు. వ్యాకరణం, న్యాయవిభాగాల్లో ఎంఎ కోర్సులు ప్రవేశ పెడుతున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో విశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. సర్టిఫికెట్ కోర్సుల నుండి పిహెచ్‌డి దాకా కోర్సులు పూర్తిచేసుకున్న 550మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలు బహుకరిస్తామన్నారు. అలాగే ఇద్దరు ప్రముఖులకు మహామహోపధ్యాయ,మరో ఇద్దరికి వాచస్పతి పురస్కారాలు ప్రదానం చేస్తామని ఆయన వివరించారు. స్నాతకోత్సవానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారన్నారు. 7వ స్నాతకోత్సవం ఏర్పాట్లు, పురస్కారాల ప్రదానంపై బుధవారం ఉదయం వేదవిశ్వవిద్యాలయంలోని ఛాంబర్‌లో ఉపలకుపతి ఆచార్య రాణిసదాశివమూర్తి మీడియాప్రతినిధులకు వివరాలు వెల్లడించారు. వేదపరిరక్షణ,వేదప్రచారం కోసం టిటిడి 2006వ సంవత్సరంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్థాపించిందన్నారు. వేదవిశ్వవిద్యాలయంలో బోధన పరంగా వసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుచేసే అంశాలపై అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సంస్కృతం నుండి ఆంగ్లం, తెలుగు భాషలోకి అనువాదాలు చేయడం కోసం అనువాద అభ్యసన కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. వివిధ ధ్యాన ప్రమాణాలు, ప్రాచీన మనో విజ్ఞాన విశేషాలు సమాజానికి అందించడానికి సూపర్ సెన్సరీ నాలెడ్జ్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు. దీంతోబాటు యోగలో ప్రస్తుతం సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నామని, ఇకపై డిప్లొమో కోర్సులు ప్రారంభిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు, తాళపత్రాల పరిరక్షణకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బంకర్లునిర్మించి, లాకర్లు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. తాళపత్రాలను చదివి, అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభిస్తామని ఆచార్య రాణిసదాశివమూర్తి తెలిపారు. ఈ మీడియాసమావేశంలో వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, విశ్వవిద్యాలయం పిఆర్‌ఒ ఆచార్య బ్రహ్మాచార్యులు, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని గద్దె దింపుదాం

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** రాబోయే ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మతోన్మాద బిజెపి గద్దె దింపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో బుధవారం సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో దేశాన్ని కాపడుకుందాం అనే ప్రచారభేరిని నిర్వహించారు. స్థానిక బీరప్ప గుడి నుండి గాంధీచౌక్ వరకు ఎడ్లబండ్లు, గుర్రాలపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు ఎస్.గోపినాథ్, బి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. దేశంలో ప్రమాదకర రాజకీయాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల లౌకిక రాజ్యంలో అన్ని మతాల వారు ఐక్యంగా వుంటున్నామన్నారు. అయితే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కులమతాల మధ్య చిచ్చురేపుతూ భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. ప్రజలను విస్మరించి ఆదాని, అంబానీలను పెంచి పోషిస్తున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని మోడి హటావో దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని పెద్దఎత్తున తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. దేశప్రజలు ఐక్యమై రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి దీవాలా తీసిందని ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కేవలం పార్టీ ప్రచారాల ఆరా ్భటాలకు పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఏమి సాధించారని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో తన కుటుంబసభ్యులే సంతోషంగా లేరని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రా ష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్, సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం నాయకులు నల్లప్ప, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, సిపిఐ జిల్లా నాయకులు గోవిందు, సిపిఎం నాయకులు డి.శ్రీనివాసులు, నాయకులు వీరభద్రస్వామి, రామదాసు, మారుతి, రాముాయల్, దాసరి శ్రీనివాసులు, చిరంజీవి, ఎస్‌ఎండి గౌస్, రామాంజినేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు

## మాజీ సిఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతి దేవి గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పేద ముస్లింలకు దుల్హన్ పథకం, విదేశీ విద్య, మక్కా యాత్ర, చంద్రన్న రంజాన్‌తోఫా ఇలా అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. నేడు వైకాపా ప్రభుత్వం ఆ పథకాలన్నీ తొలగించిందని తెలిపారు. ముస్లింలను ఓటు బ్యాంక్‌గానే వాడుకున్నారని తెలిపారు. రానున్నది తెలుగుదేశం పార్టీయేనని ఆ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరిస్తామని నారా చంద్రబాబునాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, జి.వి.ఆంజనేయులు, షేక్.ముంతాజ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# గంగజాతరకు ముందే ఎమ్మెల్యే భూమన కర్రసాము



**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే ఎంతో విశేషంగా, తలమానికంగా వారంరోజులు జరిగే తిరుపతితాతయ్యగుంట గంగమ్మ జాతర పర్వదినం వేడుకలు మొదలయ్యాయి. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా త్వరలోనే మహాకుంబాభిషేకానికి ఆలయం ముస్తాబవుతోంది. మేనెలలో జాతర పర్వదినం కూడా మొదలుకానుండటంతో ఇందుకు సంబంధించి అమ్మవారికి కుంకుమార్చన చేయించిన కుంకుమను, జాతర కరపత్రాలను బుధవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఒ మునికృష్ణయ్య, భక్తులతో కలసి ఇంటింటికి అందజేశారు. కుంకుమ ప్యాకెట్లతోబాటు మూడులక్షల జాతర ఆహ్వానపత్రికలను అందిస్తున్నట్లు చెప్పారు. వివిధ మార్గాలద్వారా గంగజాతర ప్రాశస్త్యం గురించి విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని భూమన తెలిపారు. దేశంలోనే అతిపురాతమైన గ్రామదేవత ఆలయంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మఆలయం నిర్మితమైనట్లు పురాణ ఇతిహాసాల్లో పేర్కొన్నారు. జాతరకు ముందే గంగమ్మ ఆలయంవద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో పులివేషగాళ్ళు, కర్రసాము విన్యాసాలను ఎమ్మెల్యే భూమన అభినందించారు .వైసిపి నాయకుడు దొడ్డారెడ్డి సిద్దారెడ్డితో కలసి ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి కర్రసాము విన్యాసాల్లో పాల్గొన్నారు.

# ప్రేమించి మోసం చేసినందుకు యువతి ఆత్మహత్య

**తణుకు-ప్రభాతవార్త.** ప్రేమించి పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతిఅయ్యాక మోసం చేయడంతో ఇరగవరం మండలం ఐతంపూడి గ్రామనికి చెందిన రాయి దివ్య ఫ్యాన్‌కు ఉరి వెసుకోని ఆత్మహత్య చేసుకోంది తణుకు రూరల్ సిఐ సిహెచ్ ఆంజనేయులు తెలిపి సమాచారం ప్రకారం దివ్య ఉల్లంపర్రులో నర్సి ంగ్ చదువుతుంది. ఇంటి సమీపంలోగల కోమ్మర సతిష్ అనే వ్యక్తి సంవత్సరం నుండి ప్రేమిస్తున్నాడు. దీనితో దివ్య నాలుగు గర్బిణి కావడంతో తను పెళ్లి చేసుకోవాలని కోరింది. తండ్రి సోదరుడుబావ కుడా పెళ్లి చెసుకోవాలని కోరినప్పటికి నిరాకరించాడని తెలిపారు. సతిష్ తండ్రి పినతండ్రి కుడా అంగికరించలేదని అన్నారు. దీనితో మనస్తాపం చేందిన దివ్య మంగళవారం సాయింత్రం ఫ్యాన్‌కు చూన్నితో ఉరి వెసుకోని ఆత్మహత్య చేసుకోందని తెలిపారు. దివ్య సోదరుడు రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురుపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ ఆంజనేయులు తెలిపారు.

# నాడు- నేడు నా హయాంలోనే పట్టణ అభివృద్ధి...

## మీ హయంలో జరిగిన అభివృద్ధి చూపించండి. - ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే గ్రంధి..

భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త : భీమవరం పట్టణాన్ని నాడు నేడు తాను మాత్రమే అభివృద్ధి చేశానని, తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజలకూ కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అయితే మీ హయంలో జరిగిన అభివృద్ధికి సంబంధించి ఒక్క ల్యాండ్ మార్క్ చూపించాలని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. బుధవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 32వ వార్డులో రూ 39 లక్షల 90 వేల రూపాయలతో నిర్మించిన కరణం వీధిలో ఇందిరా గాంధీ బొమ్మ నుండి విజయా నివాస్ వరకు సీసీ రోడ్,సీసీ డ్రైన్, ఆర్సీసీ స్లాబ్ కల్వర్టులను ఆయన ప్రారంభించారు అనంతరం రూ 49 లక్షల 70 వేలతో నిర్మించనున్న 32 వ వార్డులోని చెట్టు కింద సాయిబాబా గుడి వద్ద నుండి రాయలం వంతెన వరకు సీసీ రోడ్, సీసీ డ్రైన్, కల్వర్టు పనులకు, 37వ వార్డులో రూ 32 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించనున్న చెక్క వారి వీధిలో సీసీ రోడ్,సీసీ డ్రైన్, ఆర్సీసీ స్లాబ్ కల్వర్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా తాను పనిచేస్తున్నానని అన్నారు. అయితే ప్రతిపక్షాలు అభివృద్ధి జరగలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. తాను చేసిన అభివృద్ధి ప్రజల కళ్ళకు కనిపిస్తుందని, ప్రతిపక్షాలకు కనిపించినా, కనిపించకపోయినా పర్వాలేదని అన్నారు. ఏడు నెలల పాటు ఏకధాటిగా వర్షాలు కురవడం తో అభివృద్ధి పనులకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయని, వర్షాలు తగ్గడంతో పనులు చేయడం ఆరంభించడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రాన్ని సాధించడంతోపాటుగా భీమవరం పట్నాన్ని అన్ని హంగులతో



తీర్చి దిద్దుతున్నామని అన్నారు. ప్రజల కోరిక మేరకు వారి సూచనల మేరకు, పట్టణాభివృద్ధి జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ,రెండోవ

పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

## ఆక్వా కల్చర్ కు కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తే ఎవర్ని ఉపేక్షించం : కలెక్టర్ హెచ్చరిక

### -ఆక్వా రైతులను ఇబ్బంది పెట్టే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరిక



ప్రభాతవార్త-ఏలూరు : పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు ఆక్వా కల్చర్ ను విషపూరితం చేస్తున్న కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తే ఎటువంటివారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. ఆక్వారంగాన్ని పర్యావరణ పరంగా, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా లాభదాయకమైన, సామాజికంగా కలుపుకొని అభివృద్ధిని తీసుకురావడానికి అందరి సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఆక్వారంగం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గురించి రైతులు, ట్రేడర్స్, మేతల షాపుల యూనియన్స్ తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో తన దృష్టికి వచ్చిన విషయాలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఆక్వా రైతులకు జిల్లా యంత్రాంగం అన్నివిధాలా సహకరిస్తుందన్నారు. అయితే

## నరసాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు






నరసాపురం ప్రభాతవార్త : నర్సాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ మెరుపు దాడి జరిగింది . కార్యాలయం పరిసర ప్రాంతాల్లోనే సిబ్బందిఉండి జరుగుతున్న రిజిస్ట్రేషన్లువ లావాదేవీలు గుట్టును బాగా గుర్తించి నాలుగు ఐదు గంటల మధ్యలో ఒక్కసారిగా దాడి జరిపారు రిజిస్టర్ బయటకు వెళ్ళిపోతున్న సమయంలో ఆయనను పట్టుకొని ఆఫీసు లోపలికి తీసుకెళ్లారు ఏసీబీ డీఎస్పీ సిబ్బంది ఒక్కసారిగా తనిఖీలు చేశారు ప్రాథమిక సమాచారం మేరకు 50 వేల రూపాయలు వరకు ఆఫీసులో దొరికినట్లు తెలిసిం ది. కొంతమంది దస్తావేజులు వ్రాసే లేఖర్లను కూడా ఆఫీసులో డీఎస్పీ ప్రశ్నించారు కొంతమంది లేఖరుల వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చిన పార్టీలను ఎవరికైనా లంచాలు ఇచ్చారా ఇచ్చారా ఏ మేరకు డిమాండ్ చేశారు .అనే ప్రశ్నలను వారిని అడిగి సమాధానాలు రాబట్టారు సబ్ రిజిస్టర్ ఎం వీరభద్రరావు ఆఫీసు సిబ్బంది ఈ సమయంలో ఆఫీసులోనే ఉన్నారు రాత్రి 10 గంటల వరకు దర్యాప్తు కొనసాగింది. ఏసీబీ డి జిపి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం సబ్ రిజిస్టర్




కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి ఈ దాడులలో ఏసీబీ డీఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొన్నారు. ఈ దాడులలో సుమారు 50 వేల రూపాయలు సబ్ రిజిస్టర్ వద్ద దొరికిందని డీఎస్పీ ప్రసాద్ తెలిపారు అలాగే తదుపరి చర్యలు ఉన్నతాధికారులు తెలిపి వారి ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు కడతామని డిఎస్పి ప్రసాద్ తెలిపారు ఈ దాడులలో సిఐ భాస్కర్ రావు సీఐ ఏసుబాబు సిఐ నాగేంద్ర బాబు సి ఐ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## అదికధరలతో ఇదేంకర్మ మనకి - తోట సీతారామలక్ష్మి

భీమవరం ఏప్రిల్ 26 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం మండల అధ్యక్షుడు రేవు వెంకన్న అధ్యక్షతన భీమవరం మండలం అనకోడేరు గ్రామంలోఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గ్రామములోని ప్రతి ఇంటివద్దకు వెళ్లి స్థానికుల సమస్యలను తెలుసుకొని నమోదు చేశారు.ఈసందర్భంగా జిల్లాపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చెత్తపన్ను వసూలు చేస్తున్న జగన్ ప్రభుత్వం అధిక ధరలు అదుపుచేయక పోవడంతో ఇదేంకర్మ మనకని స్థానికులు వాపోతున్నారని విమర్శించారు.రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు,వెంద్ర శ్రీనివాస్ లు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళ్ళం పాదయాత్రకు ఇదేంకర్మ మనరాష్ట్రనికి చంద్రబాబు యాత్రలకు ప్రజల నుండి పెద్దఎత్తున విశేషస్పందన లభిస్తుందనే కారణంతో జగన్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం అన్యాయమన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ



ప్రధానకార్యదర్శి కౌరు పృధ్వీశంకర్ నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు పడమట సోమేశ్వరరావు ఐ.టి.డి.పి మండల అధ్యక్షుడు బొద్దు మోహన్ తెలుగుయువత అధ్యక్షులు కోయ్యాలగడ్డ గణపతి అనాకోడేరు గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్ల వెంకటసుబ్బయ్య పార్టీ సీనియర్ నాయకులు బాపిరాజు గోర్తి గణపతి సీడేకృష్ణ కోయ్యలగడ్డ నాగరాజు కోళ్ల సీతారాం కోయ్యాలగడ్డ చింతా రావు మొల్లి గంగాధర్ అనకోడేరు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు, పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టాలి : కలెక్టర్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు ప్రతి మండలానికి రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించి అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండలస్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఏ ఒక్క గ్రామ పంచాయతీలో కూడా జీరో మాన్ డేస్ నమోదు కాకూడదని అన్నారు. అలాగే జిల్లాకు నిర్దేశించబడిన 1.45 కోట్ల పని దినాలు లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపిడిఒ లు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని, ఉపాధి కూలీలకు చెలించే వేతనాలు చెల్లింపు విషయంలో ఎటువంటి సమస్యలు ఉండకూడదన్నారు. పనిచేసే ప్రాంతాలలో మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్, షామియానాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ క్రింద అభివృద్ధి చేస్తున్న చెరువులను మే 15 కల్లా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యంపై కలెక్టర్ సమీక్షిస్తూ గ్రామాలలో పారిశుధ్యం లోపం స్పష్టంగా కనబడుతుందని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. మండలంలో విజిబల్ శానిటేషన్ కు రోజువారీ ప్రణాళికలను సిద్ధం చేసుకుని మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలోని మెయిన్ రోడ్డు, బ్లాక్ స్పాట్, స్కూల్, కాలేజీ పరిసరాలలో పారిశుధ్య పనులను చేపట్టాలని ఎంపిడిఒ లను ఆదేశించారు. చెత్త సేకరణ చేసి గ్రామ పంచాయతీలో ఉన్న ఎస్డబ్ల్యుపిసి షెడ్ ద్వారా చెత్త నుండి సంపదను తయారు చేసే కేంద్రం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది అని అన్నారు. గ్రామ పంచాయతీ భూములు ఆక్రమణలు లో ఉన్న వాటిని గుర్తించిసంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయితీలలోని డ్రెయిన్స్ డీసిల్టింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎస్ ఇ జిసి భాస్కరరెడ్డి, డ్వామా పిడి రాము, డిపిఓ విజయలక్ష్మి,డిఎల్ డిఓ రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ క్లినిక్ లతో పేదలందరికీ వైద్యసేవలు

### - మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : సంక్షేమం, అభివృద్ధి ఫలాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి పేదలందరికీ అందించే క్రమంలో నవరత్నాలు కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేయడం జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసపురంలో నూతనంగా రూ. 39. 30లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ భవనాలను చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాతో కలిసి ప్రారంభించారు. ఇదే గ్రామంలో పేదలందరికీ ఇళ్ళు జగనన్న కాలనీల్లో నిర్మించిన ఇంటి గృహ ప్రవేశం చేశారు. అనంతరం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలోనే సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రం విద్యారంగంలో గతంలో 14వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం రెండవ స్థానంలోకి దేశం మొత్తంలో వచ్చిందన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రజలకు మేలైన వైద్య సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ గ్రామంలో సుమారు రూ. 23 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ శ్రీనివాసపురం పంచాయతీ ఏ విధంగా అభివృద్ధి చెందిందో అంకెలతో సహా వివరించారు. ఇది అభివృద్ధి కాదా ? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఇన్‌ఛార్జ్ సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎమ్పీటీసీ జుజ్జవరపు తాతారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబబు, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, హౌసింగ్ డీఈ రంగారావు, అగ్రికల్చర్ ఏడీఏ



బుజ్జిబాబు, వైసీపీ నాయకులు పిపిఎన్.చంద్రరావు, పడమటి గిరిబాబు, గురజాల పార్థసారథి, సాయిల స్వాతి, ధనకుమార్, ఎల్ఆర్.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమిషనర్ను చుట్టుముట్టిన పాత సమస్యలు

### మా నమ్మకం మీరే కమిషనర్



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం జరిగింది ఈ సమావేశంలో సభ్యులు కొత్తపల్లి నాని వై కే ఎస్ కోటిపల్లి సురేష్ తోట అరుణ కావలి రామసీత తదితర కౌన్సిలర్లు మున్సిపాలిటీని వేధిస్తున్న పలు సమస్యలను కమిషనర్ ముందుకు తెచ్చారు. ఇందులో రెండు సంవత్సరాలుగా వెయ్యలే ని వీధి దీపాల స్తంభాలు అంశం తీవ్రంగా జరిగింది రిజర్వాయర్ వద్ద మట్టి పూడిక పనులపై వై కేఎస్ ప్రశ్నించారు. జాతీయ రహదారి నుండి మున్సిపల్ రోడ్డుకు వేయాల్సిన రాంపులపై కొత్తపల్లి నాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు .దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరారు .స్కూలు పన్ను విషయంపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. కేబుల్ వైర్లు డ్రైన్లు వీధి దీపాలు తదితర సమస్యలను సభ్యులు సమావేశం దృష్టి కి తెచ్చారు. వీటన్నిటి పైన తాను సమగ్రంగా దర్యాప్తు చేసి తప్పనిసరిగా ఒక్కొక్కటి పూర్తి చేస్తానన్నారు సమావేశం అనంతరం పలువురు సభ్యులు కమిషనర్ తో సంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడారు.మీరే పట్టణాన్ని కొలిక్కి తేవాలని తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. సభ్యులు అడిగినప్పుడు ప్రశ్నలకు కొత్తగా వచ్చిన కమేషనర్ ప్రతి అంశానికి ఎంతో ఓపికగా బదులిచ్చారు .పలు సచివాలయాల పరిస్థితి సిబ్బంది పనితీరు సభ్యులు సమావేశంలో ఎండగట్టారు





## మానవవనరులు సద్వినియోగం చేయాలి

భీమవరం.ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మన దగ్గర ఉన్న మానవ వనరులను సక్రమంగా వినియో గించుకున్నపుడే మంచి ఫలితాలు సాధించ కలుగుతామని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయం లోని స్పందన సమావేశ మందిరం లో జిల్లా, మండల అధికారులు లతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టరు సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాది హామీ పధకంలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ 50 నుండి 60 రోజులు పనిదినాలు కల్పించాలని ఆమె ఆదే శించారు.ఎస్ సి/ ఎస్ టి పాపు లేషన్ అందరికి జాబ్ కార్డులు ఇవ్వాలని, జాబ్ కార్డులు కలిగి ఉండి పనికిరాని వారి కార్డులు తీసేయాలన్నారు. ఉపాధి హామీ పధకంలో రూరల్ కనెక్టివిటీ రోడ్లు, స్మశానంలో అంతర్గత రోడ్డులు, పాంపాడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. హార్టీ కల్చర్ పంటలతో స్టాగ్ ట్రెంచ్ లు తవ్వకాలు , రైతుల గుంతలు డిసిల్టింగ్ చేయాలని, ఈ పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసి పంపించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. అమృత్ పధకంలో గుర్తించిన చెరువులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె అన్నారు. జిల్లా లో గృహాలు నిర్మాణం చేసేందుకు లేఅవుట్ లలో మౌలిక సదుపాయాలు రోడ్డులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజి, మంచినీటి సరఫరా పూర్తి చేసి నిరంతరం పని జరిగినప్పుడే గృహాలు స్టేజ్ కన్వర్షన్ జరుగు తుందని కలెక్టరు అన్నారు. ప్రతి లేఔటకి ఆర్చ్ విధిగా నిర్మించాలని కలెక్టరు అదేశించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ప్రజలలో వెళ్లేందుకు మండల అధికారులు కృషి చేయాలని ఆమె అన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం జరిగే ప్రాంతాలకు వెళ్లి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం గురించి మాట్లాడాలని ఆమె



అన్నారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆఫ్ డేషన్ చేయించాలి, ఆయుష్ మాన్ భవ , కన్విసిటింగ్ రితమ్స్ , స్పందన తది తర కార్యక్రమాలను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పి డి యస్ టి వి రాజేశ్వరరావు, డి పి ఓ మల్లి కార్జున రావు, డి ఎల్ డి ఓ కె సి హెచ్ .అప్పారావు, జిల్లా అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలి

భీమవరం టౌన్ఏ ప్రిల్ 26 ప్రభాతవార్త : పంచాయతీ కార్మికులకు జీతాలు తగ్గించడం, చేస్తున్న పనిని మాన్పించడం, వేరే పనికి మళ్ళించడం వంటి వేధింపులను ఆపాలని పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో చింతా రాజారెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీవోలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం టెండర్ తో సంబంధం లేకుండా ఉద్యోగాలను కొనసాగించాలని తెలియజేశారు. పంచాయతీలలో కార్మికులకు పనిముట్లు పంచాయితీలే కొని ఇవ్వాలని, యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు ప్రతి సంవత్సరం ఇవ్వాలని అన్నారు. గుర్తింపు కార్డులు తయారుచేసి కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని పంచాయితీలలో కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, చేస్తున్న పనిని ఆపి వేరే పని చేయాలని చెప్పడం, వేతనాలు తగ్గించి ఇస్తామనడం, పెత్తందారులు గౌరవ మర్యాదల కోసం కార్మికుల పొట్ట మీద కొట్టడం వంటి వేధింపులను ఆపకపోతే ఆందోళన చేయడం తప్పదని అన్నారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న గౌరవం లేకుండా, కనీస వేతనం లేకుండా, పర్మినెంట్ ఉద్యోగం లేకుండా వెట్టి చేయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. కరోనా టైంలో పంచాయతీ కార్మికుల సేవలను కొనియాడిన ప్రభుత్వం కార్మికుల యోగక్షేమాలను




పట్టించుకోకుండా వ్యవహరించడం సరైనది కాదన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లుల ఏసుబాబు, రాజబాబు, శివ, కిరణ్, నాగార్జున, బాపనయ్య, శ్రీను తదితరులు మాట్లాడారు.



## మంత్రికి యాదవ సంఘం ఘన స్వాగతం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామిని దర్శించేందుకు వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావుకు యాదవ మహాసభ చింతలపూడి నియోజకవర్గ నూతన కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికింది. యాదవ సంఘ ప్రమాణ స్వీకారోత్సవానికి తప్పక విచ్చేస్తానని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు మిండ వెంకటనాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు నీలపాల అనిల్ యాదవ్, ఉపాధ్యక్షుడు పాకనాటి వీరబాబు, టి.సోమరాజు, మండల అధ్యక్షుడు విర్ల విజయ్, ఉపాధ్యక్షుడు గురజాల అంజి, మండల యూత్ అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పిడి

అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం ఉనికిలి గ్రామంలో జరుగుతున్న అమృత్ సర్వర్ మంచినీటి చెరువు త్రవ్వకం పనులను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్జీటీ.రాజేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ చెరువు త్రవ్వకం పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బందిని ఆదేశించారు. చెరువులో సిమెంట్ తూములు ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ ప్రణాళిక సిద్ధం చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.వేసవి కాలం దృశ్య శాశ్వత మజ్జిగ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఉన్న గ్రూపులు అన్నిటికీ ప్రథమ చికిత్స పెట్టులు పంపిణీ చేశారు. కూలీలు పని ప్రదేశంలో గాయపడితే ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకెళ్లాల చర్యలు తీసుకోవాలని మేట్లకు సూచించారు . తగిన ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ ఎన్ ఎం ఎం ఎస్ అటెండెన్స్ పై మెట్లకు అవగాహన ఉండాలని , హాజరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివిఎస్ రామారావు ,గ్రామ సర్పంచి వట్టికూటి అనంతలక్ష్మి , సొసైటీ అధ్యక్షులు వట్టికూటి సూర్యనారాయణ , కార్యదర్శి ఫణి రాజు ఫీల్డ్ అసిస్టెంట్ శాంతి స్వరూప్, టి ఏ నవ్య లత ,ప్రకాష్ గిరి లావణ్య,మార్కండేయులు పాల్గొన్నారు.

## దివ్యంగుల క్రికెట్ సంఘ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి



తణుకు – ప్రభాత వార్త :మే 26 నుండి 28 వరకు భీమవరం డిఎన్నార్ కాలేజీ గ్రౌండ్ లో జరగబోవు డా. కారుమూరి దివ్యాంగ్ ప్రీమియర్ లీగ్ అంతర్ జిల్లాల దివ్యాంగుల క్రికెట్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ని ఆంధ్ర క్రికెట్ ఫెడరేషన్ ఫర్ డిజేబుల్డ్ గౌరవ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదరుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు .తణుకు లో మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో దివ్యంగుల క్రికెట్ సంఘ రాష్ట్ర కార్యదర్శి యడ్లపల్లి సూర్యనారాయణ ,జీఆర్ ఎల్ సూర్యనారాయణరాజు, కొండా సత్యవర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## మైనర్ బాలికపై అత్యాచారం: నిందితుడి అరెస్ట్

తణుకు – ప్రభాత వార్త :13 ఏళ్ల బాలికను గర్భవతిని చేసిన ఆటో డ్రైవర్ఘటన. తణుకులో ఆలస్యంగా వెలుగు చూసింది. పట్టణానికి చెందిన ఏడో తరగతి చదువుతున్న బాలికను మాయమటలతో లోబర్చుకొని ములగాల దుర్గాప్రసాద్ పలుమార్లు అత్యాచారం చేశాడు. ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న దుర్గాప్రసాద్ గత మూడు నెలలుగా పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక ఆరోగ్యం క్షీణించడంతో బాలిక తల్లి ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించింది .బాలిక గర్భం దాల్చినట్లు వైద్యులు వెల్లడించడంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు ములగాల దుర్గా ప్రసాద్ ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడి పై ఫోక్సొ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నరసాపురం డి.ఎస్.పి మనోహరాచారి పర్యవేక్షణలో తణుకు పట్టణ సిఐ ముత్యాల సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

## రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు మిగిలేది సున్నా...!

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కారుమూరి వెంకటనాగేశ్వరరావు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : గత ఎన్నికల్లో 23 సీట్లు వచ్చాయని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు మిగిలేది సున్నా అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. బుధవారం జంగారెడ్డిగూడెంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గాది కింద పందికొక్కుల్లా బొక్కేశారని ఆరోపించారు. నాటి ప్రభుత్వ హయాంలో శ్రీనివాసపురం గ్రామంలో రూ. 5కోట్లు కూడా అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 20కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబుకు మైండ్ పోయిందని, రాజకీయ సమాధి అయిపోయిందనే భావనలో ఉన్నాడన్నారు. అతనిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై ఇరుకున్న ట్రాక్టర్



మండవల్లి ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) : రైలు పట్టాలపై ట్రాక్టర్ ఇరుక్కు పోవడంతో ప్రజలు ఆందోళనకు గురయిన సంఘటన బుధవారం సాయంత్రం మండవల్లి మండలం లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కైకలూరు నుండి మండవల్లి వెళ్లే రహదారిలో భైరవపట్నం రైల్వే గేట్ వద్ద కైకలూరు వైపు వెళుతున్న ట్రాక్టర్ ఇంజన్ లోపం వలన రైలు పట్టాలపై నిలిచి పోయింది. ఎంత సేపటికీ స్టార్ట్ కకపోవడం తో రహదారి ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. స్థానికులు, రైల్వే సిబ్బంది సహాయంతో ట్రాక్టర్ ను బయటకు తీయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు గంట సేపు రాక పోకలకు అంతరాయం కలిగింది రైల్వే సిబ్బంది అప్రమత్తం అయి రైళ్ల రాక పోకలను గంట పాటు నియంత్రించటం జరిగింది.


## మండవల్లి సర్పంచి మెండా జాన్సి కి అభినందన వెల్లువ




మండవల్లి ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) మండవల్లి గ్రామ పంచాయతీ జిల్లాలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన సందర్భంగా సర్పంచి మెండా ఝాన్సి ని పలువురు అభినందించారు. మండవల్లి వ్యవసాయ శాఖ కార్యలయంలో బుధవారం సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, కార్యవర్గ సభ్యులు, అభినందన సభ నిర్వహించారు. ఈ సదర్భంగా సర్పంచ్ ఝాన్సి,సురేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సహకారం, అధికారుల సమిష్టి బాధ్యతతోనే ఉత్తమ అవార్డు సాధ్యమౌతుందని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీగా అవార్డు సాధించాలని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో ఎల్ఎస్ భాస్కరరావు, విజయ్కుమార్, గంగులేని వరప్రసాద్ తరతరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతంలో మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది...

### షార్ట్ సర్క్యూట్లో రేకు షెడ్ దగ్ధం





పెనుగొండ ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతంలో విద్యుత్తు పార్ట్ సర్క్యూట్లో లేరు షెడ్ దగ్ధమైన సంఘటన బుధవారం చోటు సిద్ధాంతం కరణంగారి వీధిలో మధ్యాహ్నం సమయంలో రేకు షెడ్ నుంచి పొగలు రావడంతో తణుకు అగ్నిమాపక కేంద్రానికి ఫిర్యా సిబ్బంది హుటహుటిన చేరుకుని మంటలను సకాలంలో అదుపు చేయగలిగారు. ఈ షెడ్ గోనె సంచులు, పండ్లు ట్రేలు ఉన్నాయని ఎస్ఎస్పి ఆజేయుమార్ తెలిపారు' సుమారు రూ. 600 వేలు ఆస్తి నష్టం జరిగిందని, రూ. లక్షా మేర ఆస్తిని కాపాడినట్లు చెప్పారు. అప్పారావు ఎ సన్యాసిరావు, హేమంత్, బి. కూర్మరావు పాల్గొన్నట్లు చెప్పారు.

## ఏలూరు జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్సి జయమంగళ.



కైకలూరు ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) ఏలూరు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ని ఎమ్మెల్సి జయమంగళ వెంకట రమణ బుధవారం ఎస్పీ కార్యలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఎస్పీ కి మొక్క ను అందజేసి పలు అంశాలపై చర్చించారు.ఆయన వెంట వైసీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు వున్నారు.

## కారుమంచి ఫౌండేషన్ అద్వర్యం లో అన్నదానం

.తణుకు – ప్రభాత వార్త :కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేశెట్టి నాని రెండో వర్ధంతి సందర్భంగా తణుకు మురికివాడల్లో జీవిస్తున్న వృద్ధులకు, అనాధలకు, పిల్లలకు భోజన ప్యాకెట్స్ అందించారు. తన సోదరుడు రెండో వర్ధంతి సందర్భంగా పేదలకు ఆహారం అందించి వారి ఆకలి తీర్చిన తణుకు పట్టణ వైస్సార్ సిపి యూత్ ప్రెసిడెంట్ చేశెట్టి లలితశంకర్ కు వారి కుమారులు గణేష్, గుణశేఖర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

### గోపాల స్వామి వారి ఆలయంలో శంకర జయంతి



అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి వేణుగోపాలస్వామి వారి ఆలయంలో శంకర జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకుడు వాడపల్లి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ప్రముఖ సంస్కృత పండితుడు సుబ్రహ్మణ్యం పూజా కార్యక్రమాలు జరిపారు .సుబ్రహ్మణ్యం ను ఆలయం తరపున సన్మానించారు .విఠాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

## నాడు– నేడు


పట్టణ జెసిఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొల్లి ప్రసాద్, చెన్ను చంటి, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, మున్సిపల్ ఎం ఈ త్రినాథరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్ రాజు, కానుబోయిన వెంకటరమణ,వేంద్ర విజయ దుర్గ, ముత్యాల బుజ్జి, బొర్రా వాసు, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, బాలజ్యోతి మూర్తి, కృష్ణంరాజు, మండలి నరేంద్ర,గన్నాబత్తుల పూర్ణ, భూపతి రాజేష్, నొడగల జోగారావు,జూలూరి పండు,చవ్వా హనుమంతరావు, అల్లూరి నరసింహారాజు,కైలా పాండు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్లో మాట్లాడే స్వేచ్ఛ లేదు




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఈ కౌన్సిల్లో లేదని పలువురు టీడీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. బుధవారం జంగారెడ్డిగూడెం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ కౌన్సిలర్లు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరుటూరి రమాదేవి మాట్లాడుతూ తమ వార్డు సమస్యలు, అభివృద్ధి గురించి ప్రతిపాదనలు పంపిస్తే అజెండాలో చేర్చకుండా చైర్పర్సన్ తన వార్డుకు రూ. 50లక్షలు ఖర్చు చేశామని, ఎలక్ట్రికల్ పోల్స్ వేయించామని చెప్పారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మరో కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ వైసీపీ కౌన్సిలర్ పిపిఎన్. చంద్రరావు వ్యాఖ్యలకు గత టీడీపీ కౌన్సిల్ పాలకవర్గంలో వార్డుల్లో పనులు ఏయకుండా ఎవరికి కావలస్తే వారికి కమిషన్లకు తమ వార్డు నిధులను ఇచ్చేశారని విమర్శించడం తగదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బొబ్బర రాజ్పాల్కుమార్, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, పాతూరి అంబేద్కర్, చిట్రోజు తాతాజీ, అల్లూరి రామకృష్ణ, చేను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం డీఎస్పీగా ధనుంజయుడు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్ర డీజీపీ కేవి. రాజేంద్రనాథ్రెడ్డి రాష్ట్రంలోని పలువురు డీఎస్పీలను బదిలీ చేశారు. దీనిలో భాగంగా 2022 జనవరి 12 నుంచి ఖాళీగా ఉన్న జంగారెడ్డిగూడెం డీఎస్పీ పోస్టులో సీఐడీ డీఎస్పీగా ఉన్న ధనుంజయుడును నియమించారు. ఇప్పటి వరకు ఇన్ఛార్జ్ డీఎస్పీగా కేవీ. సత్యనారాయణ పనిచేశారు. పోలవరం డీఎస్పీ కె. లతాఉమారిని పెద్దాపురం డీఎస్పీగా బదిలీ చేశారు. పోలవరం డీఎస్పీగా విజయవాడ వెస్ట్ డీఎస్పీ కె. హనుమంతరావును నియమించారు.

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



గోపాలపురం ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన గోపాలపురం నుంచి భీమోలు వెళ్లు ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు బుధవారం పరిశీలించారు. 5 కిమీ రోడ్డు నిర్మాణానికి రూ. 80 లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరు కాగా, నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు నిర్మాణా నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. గడచిన కొన్నేళ్లలో గత ప్రభుత్వాలు ఈ రోడ్డును పట్టించుకున్న దాకలాలు లేవని, తమ ప్రభుత్వ హయంలో నిర్మిస్తున్న ఈ రోడ్డును మంచి నాణ్యత ప్రమాణాలతో పటిష్టంగా నిర్మించాలని ఎమ్మెల్యే తలారి సూచించారు. ఆయనతో పాటు ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, ఏస్కె ఖాదర్ వలి, శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఆక్వా కల్చర్ కు కోళ్ల వ్యర్ధాలు వినియోగిస్తే ఎవర్ని ఉపేక్షించం : కలెక్టర్ హెచ్చరిక

చేపల చెరువుల సాగులో కోళ్ల వ్యర్ధ పదార్థాలను వినియోగిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వీటివల్ల ఆక్వా ఉత్పత్తులు విష పూరితమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా ఇటువంటి కోళ్ల, ఇతర వ్యర్ధ పదార్థాలను సరఫరా కాబడే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడినట్టు గుర్తిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఆ చెరువుల లైసెన్స్ లు కూడా రద్దుచేసి ధ్వంసం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కొద్దిమంది రైతులు బయటి నుండి కోళ్ల వ్యర్ధ పదార్థాలను తీసుకువచ్చి చేపలకు వేస్తున్న విషయం గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆక్వా రైతులను ఏ అధికారులైనా డబ్బుల కోసం ఇబ్బందులకు గురిచేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే 8 మంది ఫిషరీష్ అసిస్టెంట్లు, ఒక ఎఫ్ డిఓపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ నూతన విధానం ద్వారా ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ నోటిఫై చేయడం జరిగిందన్నారు. ఆక్వాయేతర జోన్ లో ఎట్టి పరిస్థితుల్లో కొత్త చెరువులు త్రవ్వకానికి అనుమతులు జారీచేయబడవని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో 1,38,969 ఎకరాల్లో ఆక్వాకల్చర్ ఉందన్నారు. రొయ్యల విత్తనాల ఉత్పత్తి, ఆక్వాసాగులో వివిధ అంశాల్లో ఆర్ అండ్ డి నిపుణులను భాగస్వాములను చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్రూడ్ బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వ విత్తన క్షేత్రాల్లో విత్తనోత్పత్తి చేపట్టాలని సూచించారు. ఆక్వా ఉత్పత్తుల దిగుమతిదారుల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఫార్మాలిన్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేసేందుకు మత్స్యసరుకు రవాణా నియంత్రణ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వారంగంలోని ఉత్పత్తిదారులు స్టేక్ హోల్డర్స్ సిఎస్ఆర్ ద్వారా సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. ఇప్పటికే రైస్ మిల్లర్స్ సిఎస్ఆర్ కింద సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు వచ్చారన్నారు. అదే విధంగా ఆక్వా రంగంలోని స్టేక్ హోల్డర్స్ ఉత్పత్తిదారులు తమకు వచ్చే లాభాల్లో కనీసం 2 శాతం సిఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలన్నారు. ముందుకు వచ్చేవారు ఏవిధమైన సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావచ్చో తెలియజేస్తామన్నారు. తమతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా తమ సమస్యలు పరిష్కారానికి ప్రయత్నాలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆక్వా కల్చర్ పై చక్కటి అవగాహన కలిగివుండటం చాలా సంతోషం కలిగించిందని డెల్టా ఫిషరీష్ ఫార్మర్స్ అసోషియేషన్ సెక్రటరీ పి. బోసురాజు, సభ్యులు ఐవి. సుబ్బరాజు అన్నారు. అక్వా రంగంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆక్వా చెరువులకు ప్రత్యేకంగా వేసవి కాలంలో కొన్నిరోజులు నీటిని విడుదల చేయాలని వర్షాకాలం వరదలు వచ్చిన సమయంలో కొవ్వలి, పూళ్ల, నారాయణపురం, ఎస్కేప్ ఛానల్స్ ద్వారా నీటిని కొల్లేరు లోకి వదిలి పెట్టాలని దాని వలన కొన్ని వేల ఎకరాలకు నీటిని అందించవచ్చన్నారు. కొంతమంది టోకు వ్యాపారులు చేపలు, రొయ్యలు కొనుగోలు చేసి డబ్బులు ఎగవేసి పారిపోతున్నారని అటువంటి వారిపై కేసులు పెట్టడానికి జిల్లాలో ప్రత్యేక పోలీస్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎ. చంద్రశేఖర్, డెల్టా ఫిషరీష్ ఫార్మర్స్ అసోషియేషన్ సెక్రటరీ పి. బోసురాజు, సభ్యులు ఐవి సుబ్బరాజు, ఫీడ్ కంపెనీ సంబంధించి డివి సుబ్బరాజు, కె. గజపతి వర్మ, డివి రాంబాబు, హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ డీలర్స్ అసోషియేషన్ ప్రతినిధి కెకె. బాబు, కె. కృష్ణంరాజు, ఎన్ వివిఎస్ కె. వర్మ, ప్రసాదరాజు, పలువురు మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత జాగ్రత్తలు పాటించండి: వైద్యాధికారి గులాబ్ రాజ్ కుమార్

కాళ్ల , ఏప్రిల్ 26 (ప్రభాతవార్త) : ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించటం... దోమతెరలు వాడటం.. దీర్ఘకాలంగా నిలిచి ఉన్న నీరుని తొలగించటం ...పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం... చెత్తని ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ మన గ్రామాన్ని పరిసరాలని శుభ్రంగా ఉంచుకుంటే దోమ కాటు బారిన పడకుండా ఉంటారని కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి గులాబ్ రాజ్ కుమార్ అన్నారు . ప్రపంచ మలేరియా దినోత్సవం లో భాగంగా మండల కేంద్రమైన కాళ్ళలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డెంగు మలేరియా రోగాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ దేవర విజయవతి ఎంపీహెచ్ ఈఓ లు హరి వెంకటేశ్వర్లు విలియం హెన్రీ, పాల్సన్, సూపర్వైజర్లు పంతగాని పరంజ్యోతి, పెద్ది సుబ్బలక్ష్మి, ఎమ్మెల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాలమ్మ వెంకమ్మ అమ్మవారు అమ్మవార్ల తెప్పోత్సవం



కాళ్ల ఏప్రిల్ 26: (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కాళ్ళ గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా పెదపాపాయమ్మ చెరువులో అమ్మవార్ల తెప్పోత్సవం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన గనిశెట్టి శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులుచే వేదమంత్రాలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా కాల్పులు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, వివిధ వేంకటేశ్వరస్వామి, వినాయక, కనకదుర్గమ్మ తదితర ఆకృతుల్లో లైటింగ్ ఏర్పాటు చేసారు. జాతర సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన భక్తులతో ఆలయ కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు



పెనుమంట్ర ఏప్రిల్-26, ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా లో జిల్లా నూతన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికల్లో పశ్చిమగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులసంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి , డిఆర్ఓ శ్రీమతి కృష్ణవేణి, ఏవో దుర్గా కిషోర్ ను జిల్లా అధ్యక్షులు. భూపతి రాజు రవీంద్ర రాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ. అసోసియేట్ అధ్యక్షులు గుమ్మడి జకరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వీరి వెంట జిల్లా ట్రెజరర్ గుర్రం చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు, ఏసుబాబు, శ్రీనివాసరావు, రాంబాబు, ఆకుల బాబు రాజేంద్రప్రసాద్. జిల్లా జాయింట్ సెక్రెటరీలు కొల్లాటి లక్ష్మి, యార్లగడ్డ రాజు, పద్మశ్రీ ముత్యాలు, శ్రీహరి, వీర వెంకట సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు, పెంటయ్య, వెంకట సూర్యనారాయణ, జయరామ్, క్రీడలు ప్రచార కార్యదర్శి, మందలంక శీను, జిల్లా ఈసీ మెంబర్లు, నాగేశ్వరరావు, అప్పారావు, దాసు, కృష్ణ స్వామి, విజయలక్ష్మి, మరియు భీమవరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కెనడీ, పంపన సురేష్, నర్సాపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, సత్తిబాబు, శ్రీనివాసు, తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, చెల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే...



పెనుగొండ ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పెనుగొండ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను కార్మికుల హక్కుల పరిరక్షణ దినోత్సవంగా కార్మికులు ఘనంగా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు, పెనుగొండ ఏరియా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోణాల భీమారావు పిలుపునిచ్చారు. భీమవరం స్థానిక సోమేశ్వర నరసింహ రైస్ మిల్ ఆవరణలో పెనుగొండ ఏరియా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన భీమారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు అరుణ పథకాలను ఆవిష్కరించి. సభలు సమావేశాలు ప్రదర్శనలు నిర్వహించి మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని భీమారావు పిలుపునిచ్చారు.

## ఘనంగా హౌసింగ్ బోర్డు సాయిబాబా వార్షికోత్సవం



భీమవరం టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త : భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో వేంచేసి ఉన్న, శ్రీ వెంకట సాయి బాబా మందిరం 12వ, వార్షిక మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మెంటే పార్థసారథి, వసంత విజయలక్ష్మి దంపతులచే అష్టోత్తర కలసారాధన, క్షీరాభిషేకం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించామని ఆలయ అర్చకులు నారాయణ శేష కుమార్ ఆచార్యులు తెలిపారు. ఈరోజు లక్ష్మీ గణపతి హోమం, ద్వాదశ జ్యోతిర్లింగార్చన ,మహా పూర్ణాహుతి, నవగ్రహ హోమం, మహా మృత్యుంజయ హోమం, లక్ష్మీనారాయణ హోమం కార్యక్రమాలు ఘనంగా జరిగాయని, ఈ కార్యక్రమాల్లో కాకులపాటి భానుమూర్తి, శ్రీమతి సీతామహాలక్ష్మి మరియు గంధం వెంకటేశ్వరరావు, శ్రీమతి ధనలక్ష్మీ దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారని , మూడవరోజు,గురువారం నాడు జరిగే పూజా కార్యక్రమాలు ,అన్నాభిషేకం, అన్న సమారాధన కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి సాయినాధుని దర్శించుకుని, అన్నప్రసాదాలు స్వీకరించాలని ఆలయ వ్యవస్థాపకులు మల్లినీడి తిరుమలరావు ( బాబి ),సుధాకర్ సోదరులు ఆహ్వానం పలికారు.

## గ్రామ అభివృద్దే మా ఎజెండా - సర్పంచ్ ముప్పిడి విజయ్ కుమారి

కొయ్యలగూడెం, ఏప్రిల్-26, ప్రభాతవార్త: పరింపూడి పంచాయతీ అభివృద్ధికి పంచాయతీలోని అందరు ప్రజాప్రతినిధులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని రాబోవు 30 సంవత్సరాల తర్వాత కూడా ఇప్పుడు జరిగే అభివృద్ధి గురించి ఇప్పుడున్న ప్రజాప్రతి నిధుల గురించి ప్రజలు చెప్పుకున్నప్పుడే నిజమైన అవార్డు దక్కినట్లని సర్పంచ్ ముప్పిడి విజయకుమారి అన్నారు. కొయ్యలగూడెంలో సుమారు 40 లక్షలు పంచాయతీ నిధులతో చేపట్టే సిసి రోడ్ల నిర్మాణం సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీ మంతెన సోమరాజు శ్రీమతి మట్టా వనజ శ్రీ సంకుకొండ శ్రీ మట్టా సత్తిపండులు మాట్లాడుతూ గౌరవ ఎంపీ గారు గౌరవ ఎమ్మెల్యే వారి సహకారంతో సుమారు కోటి రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు తొందరలోనే చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పూసల దివ్య రాజేష్ మాడుగుల సువార్త మండా నాగేశ్వరరావు, రాచూరి మదన్, పూలపల్లి రవి, సమైక్య యూత్ అధ్యక్షులు గంగిరెడ్ల సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క బాబి, పి ఆర్ ఏ ఈ రాఘవేంద్రరావు, వర్క్ ఇన్స్పెక్టర్ మంతెన రామరాజు గారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టి.నరసాపురంలో సిపిఐ ప్రచార భేరి



టి. నర్సాపురం, ఏప్రిల్-26, ప్రభాతవార్త: మోడీహటావో భారత్ బచావో పేరిట దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రచార భేరి కార్యక్రమం బుధవారం టి. నర్సాపురం లో నిర్వహించబడింది. స్థానిక హైస్కూల్ దగ్గర నుంచి ప్రచార యాత్ర ప్రారంభమై కరపత్రాలు పంపిణీ చేసుకుంటూ ప్రధాన కూడళ్లలో బహిరంగ సభ నిర్వహించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రసంగిస్తూ 9ఏళ్ళమోదీ పాలన దేశాన్ని దారిద్ర్యం లోనికి నెట్టిందన్నారు. నల్ల ధనాన్ని వెలికి తీస్తానని, నోట్ల రద్దు కార్యక్రమం ప్రవేశపెట్టి సామాన్యులను హింసించారన్నారు. గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు రెండింతలు చేశారన్నారు. ఫలితంగా ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు మధ్యతరగతి ప్రజలు నానా హింసలు అనుభవిస్తున్నారన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్న బాబు ప్రసంగిస్తూ 9ఏళ్ళ మోదీ పాలన మతాల మధ్య చిచ్చు పెట్టి దేశంలో అసహనాన్ని పెంచుతోందన్నారు. చింతలపూడి మండల పార్టీ కార్యదర్శి కంచర్ల గురవయ్య ప్రసంగిస్తూ రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి ఏడువందలమంది రైతులను పొట్టన పెట్టుకొని చివరికి వాటిని రద్దు చేసి రైతులకు క్షమాపణ చెప్పిన ఘనత మోడీదన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు తుర్లపాటి బాబు మాట్లాడుతూ మోడీ పాలన లో దళితులు, మైనారిటీ లపై పాశవికంగా దాడులు పెరిగాయన్నారు. భవిష్యత్తులో గాడ్సేను కీర్తిస్తూ పిల్లలకు పాఠాలు బోధించే పరిస్థితులొస్తాయన్నారు. అ.ర.సం నేత బి. యస్. సాగర్ ప్రసంగిస్తూ ఆరెస్సెస్ సంఘ్ పరివార్ స్వైరాచార గూండాయిజం దేశంలో పెచ్చు మీరిందన్నారు. సంస్కృతి ని మార్చే ప్రయత్నం లో పాఠ్యాంశాలలో విజ్ఞానదాయక విషయాలను తొలగించి అభూత కల్పనలను, అబద్ధాలను చేర్చి చిన్నారుల మెదళ్ళను విషపూరితం చేసే కుట్రజరుగుతుందన్నారు. ఈ అంశంపై దేశంలో ఉన్న ప్రగతి శీల శక్తులన్నీ ఏకతాటిపైకి రావలసిన ఆవశ్యకత ను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 28,29 వ తేదీలలో గోదావరి మండల పరిశోధన మరియు విస్తరణ మండలి సమావేశాలు

పెనుమంట్ర, ఏప్రిల్-26, ప్రభాతవార్త: ఈనెల 28 29 తేదీలలో గోదావరి మండల పరిశోధన మరియు విస్తరణ మండలి సమావేశాలు రాజమండ్రిలోని ఆర్ అండ్ బి . సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు సహ పరిశోధన సంచాలకులు డా. ఎం భారతలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి ఆచార్య ఎన్.జి. రంగా విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకులు డా. ఎల్.ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డా. సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేస్తారని తెలిపారు. అంతేకాక వివిధ పంటలకు చెందిన ప్రధాన శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు చెందిన విస్తరణ అధికారులు, వివిధ రంగాలలో ప్రగతి సాధించిన అభ్యుదయ రైతులు పాల్గొని వివిధ పంటలలోని సాగు సమస్యల గురించి చర్చించి, తదుపరి సంవత్సరానికి పరిశోధన మరియు విస్త రైతుల సాగు సమస్యలపై పరిశోధన చేయడానికి ఈ సమావేశం మేలు చేకూరాలని ఉందని తెలిపారు. ఈ పరిశోధనాస్థానం నుండి ఇప్పటి వరకు 66 సూటి రకాలు మరియు 2 సంకర రకాలను రూపకల్పన చేసి రాష్ట్ర రైతులకే కాక, దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా అందించడం జరిగిందన్నారు. ఇక్కడ రూపొందించిన స్వర్ణ, విజేత, కాటన్దొరసన్నాలు అనే రకాలు ఎంతో ప్రాచుర్యం పొంది ఆంధ్ర, తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాలలో కూడా సాగు చేస్తున్నారన్నారు. దేశంలోని మొత్తం వరి విస్తీర్ణంలో మారుటేరు నుండి విడుదలైన ఈ మూడు రకాలే 20 శాతం విస్తీర్ణంలో సాగుచేయబడుతూ వేలకోట్ల రాబడిని సాధిస్తూ ఆర్థిక పరిపుష్టికి ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. ఈ స్థాయికి ఎదగడానికి ఇక్కడి శాస్త్రవేత్తల కృషి ఎంతగానో వుంది. ఇటు వరి వంగడాల రూపకల్పనలోనే కాకుండా వరిసాగులో రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధిగమించడానికి అవసరమైన పూర్తి స్థాయి యాజమాన్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వరిలో అధిక దిగుబడులు సాధించే దిశగా ఈ పరిశోధనా సంస్థ ఎంతగానో కృషి చేస్తుందన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో పిల్లలకు గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రాలు అందజేత




లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్త ఏప్రిల్ 26... చింతలపూడి లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో బుధవారం ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం జరిగింది . పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.సత్యనారాయణ గారు చేతుల మీదుగా యూకేజీ పూర్తి చేసుకొని మొదటి తరగతికి అర్హత పొందిన పిల్లలకు, అదేవిధంగా ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతికి ప్రమోట్ అయిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ మరియు ప్రశంసాపత్రాలను ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే వీరికి చక్కని విలువలను, క్రమశిక్షణను ,జ్ఞానాన్ని అందిస్తే వారు ఈ దేశ భవిష్యత్తు రూపశిల్పులు కాగలరని మరియు విద్యార్థులు సాధించిన విజయాలకు నిరంతర ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా వారితో మంచి ఫలితాలు తీసుకురావచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు . ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జి పార్థసారధి, ప్రైమరీ ఇన్చార్జ్ ఝాన్సీ మేడం , డీన్ మధుబాబు సార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నేడు మంత్రి కారుమూరి రాక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని శ్రీనివాసపురంలో బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించనున్నారని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మంగళవారం విలేఖర్లకు తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అధ్యక్షతన జరిగే స భలో మంత్రి కారుమూరితో పాటు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు పాల్గొంటారన్నారు. అనంతరం అక్కంపేటలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలీజాతో కలిసి పాల్గొంటారు.

## అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీలో వైద్యం



ఉంగుటూరు (నిడమర్రు), ఏప్రియల్ 26, ప్రభాతవార్త : అత్యవసర పరిస్థితుల్లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్యం చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామంలో వేన్ స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని వారు సకాలంలో వైద్య పరీక్షలు చేయించడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలను ముందుగా గుర్తించి తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చన్నారు. అనంతరం వేన స్పైన్ సెంటర్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీపుల్స్ సర్వే పట్ల ఉలిక్కిపడుతున్న ప్రతిపక్షాలు - ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఉంగుటూరు (నిడమర్రు), ఏప్రియల్ 26, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న మా భవిష్యత్ పేరిట నిర్వహిస్తున్న పీపుల్స్ సర్వే పట్ల ప్రతిపక్షాలు ఉలిక్కిపడుతున్నాయని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉంగుటూరులో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని మొత్తం 1.65కోట్ల కుటుంబాలను నూరు శాతం సందర్శించడమే వైసీపీ లక్ష్యం అన్నారు. కుల, మత, వర్గ వివక్ష లేకుండా ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయని భావించే ప్రాంతాలపై దృష్టి సారించి, సీఎం జగనన్న పాలనలో అక్కడి ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశ్యంతో వైసీపీ ముందుకు సాగుతుందన్నారు. ఈ సర్వేలో అద్భుత ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రజలకు సీఎం జగన్‌పై ఉన్న నమ్మకం మాటల్లో చెప్పలేనిదన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన భాష్యం విద్యార్థులు



దేవరపల్లి ఏప్రియల్ 26(ప్రభాతవార్త): సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి సి వి రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్న దేవరపల్లి భాష్యం స్కూల్ పదవ తరగతి విద్యార్థి జి.యశ్వంత్ , మూడవ తరగతి విద్యార్థిని పి.పూర్ణ దుర్గ సాయి సుధలను భాష్యం జోనల్ ఇంచార్జ్ జి . ఎన్ సత్యనారాయణ ,ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు,చాంప్స్ ప్రిన్సిపాల్ షబానా ,ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

## మద్దిని దర్శించుకున్న మంత్రి కారుమూరి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానాన్ని బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు , చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి ఆలయ ముఖ మండపంలో వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, గుర్వాయిగూడెం సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎమ్పీటీసీ కొయ్యా రమారెడ్డిలతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసర సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్తలు మానికల బ్రహ్మానందరావు, బల్లే నాగమణి, పాములపర్తి యువరాణి, పరపతి భాగ్యలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు కర్పూరం రవి పాల్గొన్నారు.

## ప్రతిపక్ష వార్డులకు నిధులు కేటాయించలేదు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని ప్రతిపక్షాలైన తెలుగుదేశం, జనసేన పార్టీల కౌన్సిలర్ల వార్డులైన 4, 5, 10, 17 వార్డుల్లో మంగళవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో తాము ఇచ్చిన పనుల నిమిత్తం ఇచ్చిన ఒక పనికి కూడా నిధులు కేటాయించలేదని ఆ పార్టీ కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, వలవల తాతాజీలు ఆరోపించారు. అనంతరం వారు విలేఖర్లతో మాట్లాడుతూ రాబోయే వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణ నిమిత్తం, డ్రెయినేజీ శానిటేషన్ సమస్యలను పరిష్కరించమని ఇచ్చిన ప్రతిపాదనపై స్పందన లభించలేదన్నారు. 29 వార్డులకు తొమ్మిది వార్డులు మాత్రమే అజెండాలో చేర్చడం శోచనీయం. దీనిపై తాము చైర్‌పర్సన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు.

## ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవం

జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యతనిస్తున్నామని చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి తెలిపారు. తన చాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో చైర్‌పర్సన్‌తో పాటు పట్టణ వైసీపీ అధ్యక్షుడు కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు ఏయే వార్డులలో ఏయే పనులు చేశామో వివరించారు. సమావేశంలో వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, అధికార పక్ష కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన వాడివేడిగా సాగింది. అధికారపక్షమైన వైసీపీ కౌన్సిలర్లు, ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన పార్టీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సమావేశం జరుగుతున్నంత సేపు టీడీపీ కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీలు నిలబడి తమ వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపిస్తూ గంటకు పైగా నిలబడే నిరసన తెలియపర్చారు. టీడీపీ కౌన్సిరల్ నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ ఇటీవల ఇంటి పన్ను, కుళాయి పన్ను, ఆస్తి పన్నుల రూపంలో రూ.7.5 కోట్లు వసూలైందని, దీనిలో ప్రతీ వార్డుకు రూ.10లక్షలు చొప్పున అభివృద్ధికి గ్రాంటు ఎందుకు మంజూరు చేయరని ధ్వజమెత్తారు. తాము ఎన్నికై రెండేళ్లయినా వార్డుల అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. దీంతో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి మాట్లాడుతూ అన్ని వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నామని, లేనిపోని ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు, రాబోయే కాలం వర్షాకాలం అని, మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తుందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపాల్టీ ఏ విధంగా అభివృద్ధి చెందిందో గ్రాంట్లు, పనులతో సహా వివరించారు. ఒకానొక దశలో కౌన్సిలర్ నంబూరి, వైస్‌చైర్మన్ అంజి మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. కౌన్సిలర్ కరుటూరి రమాదేవి మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి ఏ మాత్రం జరగడం లేదని, తాము ఎందుకు ఎన్నికయ్యామా ? అని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. కౌన్సిలర్ వలవల తాతాజీ తన వార్డులోని డ్రెయిన్ల సమస్య తీర్చలేదని విమర్శించారు. కౌన్సిలర్లు తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి, అయినాల రమణమూర్తి తదితరులు మాట్లాడారు. అన్ని వార్డుల అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం కృషి చేస్తుందని చైర్‌పర్సన్ నాగలక్ష్మి తెలిపారు. కమిషనర్ పి.భవానీప్రసాద్, సమావేశ మందిరం మధ్యలోకి వచ్చి వీడియో



తీయడానికి అంగీకరించలేదు. ఏఈ సంధ్య మున్సిపాల్టీలో చేపట్టిన పనులను వివరించారు. వైస్‌చైర్‌పర్సన్ కంచర్ల వాసవీరత్నంతో పాటు పలువురు కౌన్సిలర్లు సమావేశంలో పాల్గొన్నారు. కాగా, టీడీపీ, జనసేన కౌన్సిలర్లు కొన్ని అంశాలపై డిసెంట్ ఇస్తున్నట్లు ప్రకటించి, చైర్‌పర్సన్ నాగలక్ష్మికి సమర్పించారు.

# సాంకేతిక నిపుణులతో అనన్య చిత్ర నిర్మాణం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, సినిమా రంగంలో ముందంజలో ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ ఆకాంక్షించారు. సినీ పరిశ్రమకు అవసరమైన అన్ని హంగులు ఈ ప్రాంతంలో ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక్కడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో బుధవారం శ్రీసిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న అనన్య చిత్రం మూడవ షెడ్యూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దేవుళ్ళ పటాలపై తీసిన ముహూర్తం షాట్‌కు కమిషనర్ భవానీప్రసాద్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. నిర్మాత జంధ్యాల గంగాధర శర్మ, సహ నిర్మాత బుద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న సినిమాగా మొదలుపెట్టిన అనన్య చిత్రం స్టోరీ ఎంతో కొత్తగా హర్రర్ నేపథ్యంలో కుటుంబం అంతా చూసే విధంగా ఉందన్నారు. దీనిలో పెద్ద తారాగణంతో ప్రముఖ సాంకేతిక నిపుణులతో భారీగా చిత్రీకరణ చేస్తున్నామన్నారు. ఇంత



వరకు 70శాతం సినిమా పూర్తయిందని, రాబోవు రెండు, మూడు మాసాల్లో మిగితా చిత్రాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ అనంతరం థియేటర్లలో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. డైరెక్టర్ ప్రసాదరాజు మాట్లాడుతూ ఇంత వరకు జంగారెడ్డిగూడెం పరిసరాల్లో అనేక సినిమాలు నిర్మాణం జరుపుతున్న అనన్య చిత్రం మాదిరిగా లొకేషన్లు చూపించలేదన్నారు. నాలుగు పాటలు, ఫైట్స్ కొంత ప్యాచ్ వర్క్ ఉందన్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలకు పనిచేసిన కోడైరెక్టర్ హర్ష, సీనియర్ ఎడిటర్ నందమూరి హరి, ప్రముఖ ఫైట్ మాస్టర్ దేవరాజ్, సీనియర్ కొరియోగ్రాఫర్ బ్రదర్ ఆనంద్, ప్రముఖ సినీ ఫొటోగ్రాఫర్ ఏఎస్.రత్నం, మ్యూజిక్ త్రినాథ్ మంతెన, ఈ చిత్రానికి సాంకేతిక బృందంగా ఉన్నారు. సమావేశంలో హీరో వెంకట్, విలన్ రాజేష్, సాంకేతిక బృందం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిటి న్యూస్ చైర్మన్ చిన్ని రామసత్యనారాయణ, వైసీపీ సీనియర్ నేత మేడవరపు విద్యాసాగర్, టిడిపి నాయకులు డాక్టర్ రాజాన సత్యనారాయణ, ఎస్ఆర్ గ్రూపు అధినేత శింగంశెట్టి సత్తిరాజు, మాజీ సర్పంచ్‌లు మరీదు వెంకటేశ్వరరావు, కనుపర్తి వేణుగోపాల్, సీనియర్ నటుడు పోల్నాటి దుర్గాప్రసాద్, రాజేశ్వరి కుమారి, చిత్ర బృందం పాల్గొన్నారు. పీఆర్వో కేఎస్.శంకరరావు తొలుత స్వాగతం పలికి, చివరగా వందన సమర్పణ చేశారు.

## పౌష్టికాహారాన్ని అందించాలి



కామవరపుకోట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: అంగన్ వాడి చిన్నారులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని జెడ్పిటిసి తడిమి రమేష్ అన్నారు. బుధవారం తడికలపూడి గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా రెడ్డిగూడెంలో గల అంగన్వాడి సెంటర్ సందర్శించివివరాలను సేకరించారు. అంగన్వాడిలో చేరిన చిన్నారులు పట్ల నిర్లక్ష్యం వహించిన, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజనీ శ్రీనివాస్, ఎంపీటీసీ గంగుల కడియాలు, వార్డు మెంబర్ బసవ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కోటి గృహాల సందర్శన -ఎమ్మెల్యే తలారి



గోపాలపురం ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) : 'మా నమ్మకం జగన్' అనే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద కోటి గృహాలను దిగ్విజయంగ సందర్శించిన సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సర్పంచులందరనీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పూల మాలలతో ఘనంగా సన్మానించి ప్రసంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా సర్పంచులు ఎమ్మెల్యేను తలారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి 65 లక్షల గృహాలు ఉండగా.. సుమారు కోటి గృహాలను మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా సందర్శించామన్నారు. ఇందులో భాగంగా ప్రజలు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న నేపథ్యంలో గృహ సారధులు, నాయకులకు ఎదురొచ్చి పథకాలను కొనసాగించాలంటూ స్టిక్కర్లను తమ గృహాలకు అతికించాలని వారే.. స్వయంగా కోరడం విశేషంగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసి సభ్యురాలు కాకులపాటి లలిత, కళాశాల చైర్మన్ వెలగా శ్రీరామమూర్తి, చెరుకుమిల్లి సొసైటీ చైర్మన్ దుగ్గిరాల రమేష్ బాబు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసినందుకు యువతి ఆత్మహత్య

తణుకు - ప్రభాత వార్త :ప్రేమించి పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతి అయ్యాక మోసం చేయటం తో ఇరగవరం మండలం ఐతంపూడికి చెందిన రాయి దివ్య ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.తణుకు రూరల్ సిఐ సీహెచ్ ఆంజనేయులు తెలిపిన సమాచారం మేరకు దివ్య ఉల్లంపర్రు లో నర్సింగ్ చదువుతోందని తెలిపారు .ఇంటి సమీపంలో గల కొమ్మర సతీష్ అనే వ్యక్తి సంవత్సరం నుండి ప్రేమిస్తున్నాడు .దీనితో దివ్య 4 నెలల గర్భిణీ కావటంతో తనను పెళ్లి చేసుకోవాలిని కోరింది .తండ్రి , సోదరుడు బావ కూడా పెళ్లి చేసుకోవాలని కోరినప్పటికీ నిరాకరించాడని తెలిపారు .సతీష్ తండ్రి , పినతండ్రి కూడా అంగీకరించలేదన్నారు .దీనితో మనస్తాపం చెందిన దివ్య మంగళవారం సాయంత్రం ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దివ్య సోదరుడు రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురి పైన కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఆంజనేయులు తెలిపారు.

## ఉపాధ్యాయులకు సోషల్ ఆడిట్ పై శిక్షణ



ఉండి. ఏప్రిల్26. ప్రభాతవార్త : ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం అందించే శిక్షణ తీసుకొని తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సమగ్ర శిక్షణ ప్రోగ్రాం అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఏపీసి పి. శ్యాంసుందర్ అన్నారు .స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు సోషల్ ఆడిట్ మూల్యాంకనంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి ఎ.రవీంద్ర అధ్యక్షత వహించారు .ఈ సభలో శ్యాంసుందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు .ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,తమ విలువైన సమయాన్ని విద్యార్థులు అభివృద్ధికి పాటువడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సీఎంఓ రామకోటేశ్వరరావు ,ఏ ఎం డి ,ఎం.కె శ్రీమన్నారాయణ ,మండల విద్యాశాఖ అధికారి ఎ. రవీంద్ర ,మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు ..

## గోపాలపురంలో ధాన్యం రైతుల ఆందోళన

గోపాలపురం ఏప్రిల్ 26, (ప్రభాతవార్త) : రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తూ నష్టపరుస్తున్నారని గోపాలపురం మండల బీజేపీ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల వైఖరికి నిరసనగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యాన్ని మిల్లులకు తీసుకెల్తుంటే తేమ శాతం ఉందని, బియ్యం విరిగిపోతున్నాయని పలు సాకులు చెప్తూ 5 నుంచి 15 కేజీల వరకు తగ్గించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం లోడుని మిల్లు వద్దకు తీసుకెళ్ళిన చాలా సేపటికి కొనుగోలు చెయ్యకుండా ఉండటంతో లారీ యజమానుల నుంచి రైతులకు అదనపు భారం పడుతుందని ఆవేదన చెందారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నినాదాలు చేస్తూ వినతి పత్రాన్ని తహసీల్దార్ కు బీ.రవీంద్రనాథ్ కు అందజేసారు. బీజేపీ మండల అధ్యక్షులు గెల్లా శ్రీను బాబు అధ్యర్యంలో



జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటాయపాలెం, చిట్యాల, చేరుకుమిల్లు గ్రామాలకు చెందిన రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు కొండేపాటి రత్నాజి చౌదరి, పిల్లి వెంకటేశ్వరరావు, ముత్తనబోయిన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట: రాజ్య సభ సభ్యులు బీదా మస్తాన్ రావు



వీరవాసరం, ప్రభాతవార్త, ఏప్రిల్ 26: ఆక్వా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దాని అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని రాజ్యసభ సభ్యులు భీదా మస్తాన్ రావు తెలిపారు. వీరవాసరం తులసి కన్వెన్షన్ సెంటర్లో బుధవారం మండల రొయ్యల రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా రొయ్య రైతుల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాటుపడుతున్నారన్నారు. అప్పడా వైస్ చైర్మన్ వడ్డే రఘురాం మాట్లాడుతూ రొయ్య రైతుల కష్టాలను ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికి వివరించగానే తక్షణం స్పందించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన మంచి నాయకుడు ముఖ్యమంత్రి అని కొనియాడారు. కరోనా సమయంలో రొయ్యల రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆక్వా రంగం మీద లక్షలాదిమంది ఉపాధిని పొందుతున్నారని, దేశానికి అధిక ఆదాయం ఆక్వా రంగం ద్వారానే వస్తుందని వివరించారు. అటువంటి ఆక్వారంగ పురోభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ రొయ్యల, చేపల రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణం ప్రభుత్వం స్పందిస్తుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చెరువులకు విద్యుత్ సబ్సిడీపై ఉన్న సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన ప్రజాప్రతినిధులకు వీరవాసరం మండల రొయ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, రొయ్య రైతుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మళ్ల రాంబాబు, జిల్లా అధ్యక్షులు సుబ్బరాజు , వైసిపి మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, తోట బుజ్జి , భోగి రెడ్డి శ్రీనివాసరావు ,పోలిశెట్టి సత్యనారాయణ ,నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు ,వీరవల్లి చంద్రశేఖర్, గుండా నరసింహారావు, గంధం కేసు బాబు, మన్నే శ్రీనివాసు, గుడాల వెంకటేశ్వరరావు, మానుకొండ ప్రదీప్ కుమార్, రైతుల సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి మండలంలో జిల్లా పౌరసరఫరాల జిల్లా అధికారి శివరాం ప్రసాద్, తాసిల్దార్ ఏవి రామాంజనేయులు , వ్యవసాయ అధికారి టికే రాజేష్ ముగ్గురు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు . రైతులందరూ కోసిన వెంటనే తేమ చెక్ చేయించుకుని 17 శాతం ఉన్నప్పుడే మిల్లులకు పంపించాలని తెలిపారు. ఎక్కువగా ఎండబెట్టినట్లయితే నూక శాతం పెరుగుతుందని తెలిపారు. రైతులందరూ కూడా కోసిన వెంటనే తేమశాతం ఆర్బికేల్లో పరిశీలించుకుని వెంటనే మిల్లులకు పంపించాలని కోరారు. బల్లిపాడు , అత్తిలి ఆర్బికే కేంద్రాలను , వెంకటేశ్వర రైస్ మిల్లులను తనిఖీ చేసారు .





## రైస్ మిల్లర్ల సంఘ జిల్లా ఉపాధ్యక్షునిగా కొత్తపల్లి

అత్తిలి - ప్రభాత వార్త :అత్తిలి కి చెందిన కొత్తపల్లి సూరిబాబు పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పదవి పొందినందుకు అత్తిలి లయన్స్ క్లబ్ వారు శుభాభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షుడు పట్నాల బాబు , బిటికే ప్రసాద్ , యాతం రాంబాబు తదితరులు అభినందించారు .

# అరంగేట్రంలోనే సిక్సర్ సాధించిన అర్జున్ టెండూల్కర్



**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లోభాగంగా అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో గుజరాత్ ముంబయి జట్లమధ్య జరిగినపోటీలో దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడు అర్జున్‌టెండూల్కర్ ఒక రికార్డుసాధించాడు. ఈ సీజన్‌లోనే ఐపిఎల్‌లో అరంగేట్రం చేసిన జూనియర్ టెండూల్కర్ తొలిసిక్సర్ కటొట్టాడు. తొమ్మిదోనెంబరుగా బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ మ్యాచ్‌లో తొమ్మిది బంతులాడిన జూనియర్‌సచిన్ 13 పరుగులుచేసి మోహిత్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. బౌలర్‌గా ఆకట్టుకున అర్జున్ బ్యాటింగ్‌లోనూ ఆకట్టుకోవడంపై సచిన్‌ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తున్నారు. మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ సిక్సరే హైలైట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

బ్యాటింగ్‌లోప్రమో షన్ ఇవ్వాలని చెపుతున్నారు. అర్జున్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపితే ముంబయి జట్టుకు మంచి మేలుజరు గుతుందని సిఫారసులు పోస్టులుపెడుతున్నారు. తండ్రిలాగే తనయుడు కూడా అంటూ ట్వీట్లు వైరల్ అవుతున్నాయి. సచిన్ టెండూల్కర్ తొలిసిక్స్, అర్జున్ టెండూల్కర్ తొలిసిక్స్ కొట్టిన ఫోటోలు షేర్‌చేస్తున్నారు. 2008 మే 14వ తేదీ సచిన్ తొలిసిక్స్ కొట్టాడని, అర్జున్‌టెండూల్కర్ 2023 ఏప్రిల్ 25న తొలిసిక్స్ కొట్టాడని సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# డబ్ల్యుటిసి ఫైనల్ ప్రాక్టీస్ విస్మరించిన టీమిండియా!



**ముంబయి:** టీమిండియాకెప్టెన్ రోహిత్ శర్మ మాట తప్పాడని ప్రచారం. ఐపిఎల్ మోజులోపడి టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్ సన్నాహకాలను గాలికొదిలేసాడని విమర్శలుపెరిగాయి. ఐపిఎల్ 2023సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వేదికగా ఆసీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్ మ్యాచ్ ఆడాలి. జూన్ ఏడునుంచి 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్‌జరుగుతుంది. పదేళ్లుగా టీమిండియా ఒక్క ఐసిసి టైటిల్‌కూడా గెలవలేదు. 2013 ఛాంపియన్స్‌ట్రోఫీ విజయం తర్వాత 2015 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2021 టి20 ప్రపంచకప్ లీగ్‌దశలోనే తిరిగి వచ్చేసింది. 2021 వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌తోపాటు 2022 టి20 ప్రపంచకప్‌లోనూ సెమీస్‌లోనే ఓటమి పాలయింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని సాధించి డబ్ల్యుటిసి ఫైనల్ చేరిన టీమిండియా ఈమ్యాచ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలిచి ఐసిసిట్రోఫీలలేమిని భర్తీచేస్తామని కెప్టెన్ రోహిత్ అన్నాడుకూడా. ఐపిఎల్ సీజన్ జరుగుతున్నా డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ కొనసాగుతాయని ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను బిసిసిఐ ప్రత్యేకంగాపర్యవేక్షిస్తుందనికూడా చెప్పాడు. పేసర్లు ఏజట్టులో ఉన్నా డ్యూక్‌బాల్స్‌తో నెట్‌ప్రాక్టీస్‌చేస్తారన్నాడు. ఐపిఎల్‌కారణంగా డబ్ల్యుటిసి ఫైనల్‌కుఎలాంటి లోటురాకుండాచూస్తామన్నాడు. కానీ ఐపిఎల్‌ప్రారంభం అయిన వెంటనే ఈ మాటలన్నీ రోహిత్ మరిచిపోయాడు. డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ మరిచిపోయాడన్న విమర్శలు వెల్లువెత్తారు. అలాగే బిసిసిఐకూడా పెద్దగా పట్టించుకన్నట్లు లేదు,. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టును కూడా ముందురోజే ప్రకటించింది. నాకౌట్‌చేరిన జట్లలోని ఆటగాళ్లు ఇంగ్లండ్ బయలుదేరి టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొంటారని బోర్డు వర్గాలు తెలిపాయి. 23నుంచి ఈప్రాక్టీస్ క్యాంప్ మొదలవుతుందని కోచ్‌రాహుల్‌ద్రవిడ్ 20నే ఇంగ్లండ్ బయలుదేరుతారని సమాచారం. మరోవైపు ఆసీస్‌మాత్రం తమ ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించి కౌంటీక్రికెట్ ఆడిస్తోంది. ఐపిఎల్ ఆడుతున్న క్రికెటర్లను మే 20లోపు ఇంగ్లండ్‌చేరాలని ఆదేశించింది.

## ఆట



# విక్టరీ ట్రాక్‌పైకి సిద్ధమవుతున్న రాజస్థాన్

## నేడు సిఎస్కేతో రాజస్థాన్ రాయల్స్ ఢీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన రాజస్థాన్‌రాయల్స్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అవుతోంది. సొంతగడ్డపై గురువారం చెన్నై సూపర్ కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆర్సీబీతో గత మ్యాచ్‌లో తృటిలో విజయం చేజార్చుకున్న రాజస్థాన్ చెన్నైతోజరిగే మ్యాచ్‌లో గెలుపొంది మళ్లీ విజయాల ట్రాక్‌లోకి రావాలనిచూస్తోంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ వరుసవిజయాలతోజోరుమీద ఉంది.

ఇరుజట్లమధ్య గురువారంనాటిపోరు ఉత్కంఠభరితంగా మారుతోంది. రాజస్థాన్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. ఆర్సీబీతో దేవదత్ పడిక్కల్ అర్ధసెంచరీతో చెలరేగడంతో రియాన్‌పరాగ్‌మరోసారి బెంచ్‌కే పరిమితం అవుతాడు. తొలి మ్యాచ్‌ల్లో వరుసగా అవకాశాలు అందుకున్న రియాన్‌పరాగ్ దారుణంగా విఫలం అవడంతో జట్టునుంచి తప్పించారు.

గత రెండుమ్యాచ్‌ల్లోరాజస్థాన్ ఓడినా ఆతడినిమళ్లీ జట్టులోకి తీసుకొచ్చే ప్రయత్నం రాజస్థాన్ టీమ్‌మేనేజ్‌మెంట్‌చేయక పోవచ్చు. ఓపెనర్లుగా జోస్ బట్లర్, యశస్విజైస్వాల్‌లు అదిరిపోయే ఆరంభాలు అందిస్తున్నారు. అయితే రెండు మ్యాచ్‌ల్లో జోస్‌బట్లర్ ఘోరంగా విఫలం అయ్యాడు. దీనితో జట్టు ఛాన్స్‌లు దెబ్బతీసింది. ఫస్ట్‌డౌన్‌లో సంజూశాంసన్ ఆడుతుండగా నాలుగోస్థానంలో దేవదత్‌పడి క్కల్ బరిలోకి వస్తున్నాడు. ఐదో స్థానంలో షిమ్రాన్ హెట్‌మెయిర్, ఆరోస్థానంలో ధృవ్ జురేల్ ఫినిషర్‌పాత్రలో ఉన్నారు.

విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్‌కు విజయాలు తెచ్చిన హెట్మెయిర్‌ఖ గత మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆతడు బ్యాట్ వదిలితే రాజస్థాన్‌కు తిరుగుండదు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ ఆడుతుంటే పేసర్లుగా ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, జాసన్ హోల్డర్‌లు బరిలోకి దిగనున్నారు.

సిఎస్కేతో రాజస్థాన్ తుదిజట్టు జోస్ బట్లర్, యశస్విజైస్వాల్, సంజూశాంసన్, దేవదత్‌పడిక్కల్, షిమ్రాన్ హెట్మెయిర్, ధృవ్‌జురేల్, రవి చంద్రన్ అశ్విన్, జాసన్ హోల్డర్, ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు.

# నాలక్ నా మేహా!

## బ్యాటింగ్‌లో నా క్రెడిట్ అంతా ఆమెదే: అక్షర్‌పటేల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్‌కు దక్కిన రెండు వరుసవిజయాలతో మంచి జోరుమీద ఉంది. సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అటు బ్యాట్‌తో పాటు బంతితోను మంచి ఆటను ప్రదర్శించిన అక్షర్‌పటేల్ విజయంలో కీలకపాత్రపోషించాడు. 34 పరుగులుచేసి జట్టు గౌరవప్రదమైన స్కోరుసాధించడంలో అక్షర్‌సపోర్టు ఎంతో ఉంది. ఆ తర్వాత రెండు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. విజయంపై జట్టుపేసర్‌ముఖేష్‌కుమార్‌తో



అక్షర్‌మాట్లాడుతూ ఈక్రెడిట్ అంతా తన భార్య మేహాకు దక్కుతుందన్నాడు. లేడీ లక్ అవును నా విజయాల వెనుక రహస్యం ఆమే. అలాగే ఆటతీరుపై నా కాన్ఫిడెన్స్. గత ఏడాదిగా నా బ్యాటింగ్ సామర్థ్యంపై నాకు విశ్వాసం పెరిగింది. దీన్ని ఇలాగే కొనసాగిస్తాను. నిలకడగా ఫామ్‌ను ముందుకు తీసుకువెళతా. ఇక నా లేడీ లక్.ఓ డైటీషియన్‌కూడా. అంటూ అక్షర్ వివరించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐపిఎల్ ట్విట్టర్‌లో పంచుకుంది. ఈ ఏడాదిజనవరిలో అక్షర్ మేహా వివాహబంధంతో ఒక్కటి అయిన సంగతి తెలిసిందే. రెండు వికెట్లు పడగానే ఇక బ్యాటింగ్ వంతు వచ్చిందని, డగౌట్‌లో కాఫీ ఆర్డర్‌చేసానని, నా చేతిలో కాఫీ కప్పు ఉండగానే ఇద్దరుక్రికెటర్లు పరుగున వచ్చి భాయ్ నీవంతు వచ్చింది. బ్యాటింగ్‌కువెళ్లు అన్నారు. కాఫీకూడా చల్లారింది. నేను బ్యాటింగ్‌కువెళ్లానని ఆరోజు అనుభవాన్ని అక్షర్ గుర్తుచేసుకున్నాడు. ఇక ఢిల్లీ కేపిటల్స్ తర్వాత మరోసారి హైదరాబాద్‌జట్టుతోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆటతీరు ఎలా ఉంటుందన్నది వేచిచూడాల్సిందే.

# మేరా భాయ్, మేరాజాన్..

## సారా సపోర్టు ఎవరికి గిల్‌కా, అర్జున్‌కా?

**ముంబయి:** టీమిండియా ఆటగాడు గుజరాత్‌టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్, సచిన్ ముద్దుల తనయ సారా టెండూల్కర్‌లమధ్య మంచి ఫ్రెండ్‌షిప్ ఉన్నమాట నిజమే సోషల్‌మీడియాలో వీరిద్దరికీ మంచి ఫాలోయింగ్ ఉంది. గిల్, సారాలు ప్రేమాయణం సాగిస్తున్నారని ఎప్పటినుంచోప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ ఎప్పుడూ స్పందించకపోయినా వీరిపై సోషల్‌మీడియాలో పోస్టులు తెగ వైరల్ అయ్యాయి. గిల్ మంచిఫామ్‌లో ఉన్నపుడల్లా సారాపేరు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గుజరాత్ ముంబయి మ్యాచ్ తర్వాత వీరిద్దరిపై మళ్లీట్రోలింగ్ మొదలయింది. సారా సోదరుడు అర్జున్ ఈసీజన్‌లోముంబయి తరపున



అరంగేట్రంచేసాడు. గిల్ గుజరాత్ టైటాన్స్ తరపున ఓపెనర్‌గా ఉన్నాడు. ఈపోరులో గిల్, అర్జున్ టెండూల్కర్ ప్రత్యర్థులుగా బరిలోకి దిగారు. గుజరాత్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో అర్జున్ వేసిన బంతులను గిల్ ఎదుర్కొన్నాడు.ఆ తర్వాత మళ్లీ ఛాన్స్‌రాలేదు. ముంబయి మ్యాచ్‌లో సారా ఎవరికి సపోర్టుచేసిందంటూ నెటిజన్లు ట్విట్టర్‌లోమీమ్స్ వైరల్‌చేస్తున్నారు. సారా సపోర్టు సోదరుడికా లేదా బాయ్‌ఫ్రెండ్‌కా అంటూ కామెంట్లు పెట్టారు. ఎవరికి సపోర్టుచేయాలో తెలియక గందరగోళంలో ఉందంటూ నెటిజన్లు మీమ్స్‌పోస్టుచేస్తున్నారు. ఈమ్యాచ్‌లో గిల్ అర్థసెంచరీచేయగా సారా సంతోషపడిందంటూ సినిమాల్లోని క్లిప్పింగ్‌లను ఎడిట్‌చేసి సందర్భానికి అనుగుణంగా మార్చి పోస్టులుపెట్టారు. ముంబయి, గుజరాత్ జట్లు రెండూ గెలవాలని సారా కోరుకుంటున్నట్లు మీమ్స్ సృష్టించి వదులుతుండటం విశేషం.

# వాణిజ్యం

# లక్షల కోట్లతో బంగారం కొంటున్న ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థలో రిస్క్ అవర్షన్ ఏర్పడింది. దీని వల్ల ఆర్థికవ్యవస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఇలాంటి అనిశ్చితులను ఎదుర్కోవడంలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనేం దుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన వద్ద బంగారం నిల్వలను పెంచుకుంది. ఆర్‌బిఐ డేటాను పరిశీలిస్తే మార్చి 2020లో విదేశీ నిల్వల్లో కేవలం బంగారం వాటా 6 శాతంగా ఉంది. అయితే మార్చి 24, 2024న రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలు 7.85 శాతానికి పెరిగాయి. అంటే విలువ ప్రకారం రూ.2.09లక్షల కోట్లు విలువైన బంగారం 2020లోఉండగా, ప్రస్తుతం దాదాపు రూ.3.75లక్షల కోట్ల ఖరీదైన గోల్డ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు కొనసాగుతున్న తరుణంలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ నిల్వలకు దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైన 1,136 టన్నుల బంగారాన్ని జోడించాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. అనిశ్చితితో కూడిన ఆర్థిక పరిస్థితుల్లో బంగారం అత్యంత సురక్షితమైనది, క్రాస్ బోర్డర్ కరెన్సీ మాదిరిగా పనిచేస్తుంది కాబట్టి సెంట్రల్ బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకున్నాయి. విదేశీ



పెట్టుబడిదారులు తమడబ్బును వెనక్కి తీసుకోవడం, యుఎస్ ఫెడ్ దూకుడుగా రేట్ల పెంపు వంటి కారణాలతో రూపాయి విలువ 2022లో భారీగా పడిపోయింది. డాలర్‌తో మారకపు విలువ 83 మార్కును దాటడం ఆందోళనను కలిగించింది. అలాగే బంగారం నిల్వలు భారీగా పెరగడానికి కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు వంటి అనేక కారణాలుగా నిలిచాయి. ఈ తరుణంలో బంగారం నిల్వలు పెరిగే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. చాలా సెంట్రల్ బ్యాంకులు కేవలం విదేశీ మారక నిల్వల్లో కరెన్సీలనే కాకుండా బంగారాన్ని కలిగిఉండేందుకు మొగ్గు చూపడమే కొనుగోళ్లకు అసలు కారణంగా నిలుస్తోంది.

# దాయాదికి ఆర్థికవేత్తల సలహా..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోంది. మోయలేని అప్పుల భారానికి ద్రవ్యోల్బణం తోడై ఖర్చులు అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో తనను తాను కాపాడుకుందుకు పాక్ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫాలో అయిన మార్గాన్నే ఎంచుకోవాలని చూస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు చలామణిలో ఉన్న అత్యధిక విలువ కలిగిన 5వేల రూపాయల నోటును రద్దు చేయాలని పాకిస్థాన్‌కు చెందిన ఆర్థిక వేత్త ఒకరు సూచించారు. ఈ మార్గాన్ని అనుకరించిన భారతదేశంలో అద్భుత ఫలితాలు రావడంతో పాటు పన్ను వసూళ్లు కూడా పెరిగాయని వారు అన్నారు. విదేశీ మారక నిల్వల



క్షీణతను ఎదుర్కొంటున్న పాక్ ద్రవ్యోల్బణంతో పాటు పన్ను రాబడి తగ్గడాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ నుంచి నిధులు రాకపోతే శ్రీలంక మాదిరిగానే డిఫాల్ట్ అయ్యే ప్రమాదంలో పడనుందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. భౌతిక కరెన్సీ చెల్లింపుల వినియోగం వల్ల పన్నులు చెల్లించని అనధికారిక ఆదాయం పాక్ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువైందని ఆర్థిక వేత్త చెప్పారు. ఈ క్రమంలో అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను చెలామణి నుంచి రద్దు చేయాలని వీటిని ఎక్కువగా కలిగి ఉండేది ధనవంతులేనని వారు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఎక్కువగా పన్ను చెల్లించని డబ్బురొటేట్ అవుతోందని ఆర్థికవేత్త అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లావాదేవీలకు పాకిస్థాన్ కరెన్సీ వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలని అన్నారు. దీనికి ముందు భారతప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 కరెన్సీనోట్లను రద్దు చేసింది. ఆర్థిక వ్యవస్థలోని నల్లధనాన్ని వెలికి తీయటమే లక్ష్యంగా మోడీప్రభుత్వం ఈ సాహసాన్ని చేసింది. ఆతర్వాత యుపిఐ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో డిజిటల్ చెల్లింపుల యుగం విజయవంతంగా కొనసాగుతోంది.

# కాగ్నిజెంట్ సిఇఒ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 26:** బ్రియాన్ హంఫ్రీస్‌ను సిఇఒ పదవి నుంచి తొలగించినట్లు అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ ప్రకటించింది. స్టాక్ ఎక్ఛేంజీ ఫైల్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన కంపెనీ, హంఫ్రీస్ తొలగింపునకు గల స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు. ఈ యేడాది కాగ్నిజెంట్ బోర్డ్ సభ్యులు సంస్థ వేగంగా పురోగమించడం, వ్యాపార కార్యకలాపాల్ని వేగవంతం చేయడం, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించింది. కాబట్టే సిఇఒ పదవీ బాధ్యతల్లో మార్పులు అవసరమని తాము విశ్వసిస్తున్నట్లు ఆ సంస్థ బోర్డ్ చైర్మన్ స్టీఫెన్ జె రోవ్హెడర్ తెలిపారు. సిఇఒ పదవి నుంచి తొలగించడంతో జనవరి 12 నుంచి మార్చి 15 వరకు కాగ్నిజెంట్‌లో సలహాదారులుగా పనిచేశారు. హంఫ్రీస్ సిఇఒ పదవి నుంచి తొలగించడంతో



ఆయన స్థానాన్ని భారత్‌కు చెందిన టెక్ జాయింట్ ఇన్ఫోసిస్‌కు ప్రెసిడెంట్‌గా పని చేసిన రవికుమార్ భర్తీ చేసిన విషయం విదితమే. హంఫ్రీస్‌ను ఫైర్ చేయడానికి అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆదాయం పడిపోవడం, వైస్ ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు సంస్థను విడిచిపెట్టడం, వార్షిక ప్రాతిపదికన అట్రిషన్ రేటు పెరిగిపోవడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఇఒగా బాధ్యతలు నిర్వహించే సమయంలో హంఫ్రీస్‌కు చెల్లించే పరిహారం భారీగా తగ్గినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. 2021తో పోలిస్తే 2022లో హంఫ్రీస్ పరిహారం 9శాతం తగ్గిందని ప్రకటనలో తెలిపింది.

# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, ఏప్రిల్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం భయాలతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, తర్వాత క్రమంగా కోలుకుని వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 170 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగింది. ఉదయం 60,087 పాయింట్ల వద్ద సెన్సెక్స్ స్వల్ప నష్టాలతో ప్రారంభమై చివరికి 60,300.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగి 17,813.60 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి. మంగళవారం ముగింపుతో పోలిస్తే బుధవారం డాలరుతో మారకంలో రూపాయి విలువ 15పైసలు పెరిగి 81.76 రూపాయల వద్ద నిలిచింది.




# దేశంలో తగ్గిపోతున్న బ్లూ కాలర్ ఉద్యోగులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగాల ఖాళీలు ఈ యేడాది మార్చి నాటికి 57.1 లక్షలకు పెరిగాయని ఓ నివేదిక తెలిపింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఖాళీల సంఖ్య 53.3 లక్షలుగా ఉండేది. గత కొన్నేళ్లలో బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరీర్స్ డేటా వెల్లడించింది. దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగుల సంఖ్య 2021-22లో 33.4 లక్షల నుంచి గత ఆర్థిక సంవత్సరానికి 20.1 లక్షలకు తగ్గిందని డేటా తెలిపింది. ముఖ్యంగా డెలివరీ సేవలు, డ్రైవర్, బిపిఒ, కస్టమర్ కేర్, డేటా ఎంట్రీ వంటి ఉద్యోగాలకు గిరాకీ తగ్గింది. ఫీల్డ్ సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, హెచ్‌ఆర్, అడ్మిన్, సెక్యూరిటీ గార్డ్ వంటి విభాగాల్లో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఈ యేడాది ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో ఈ ఉద్యోగాలు క్షీణించాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలకు అత్యధిక డిమాండ్ ఢిల్లీలో 54 శాతం పెరగ్గా, ఇ-కామర్స్, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల ఢిల్లీలో గిరాకీ పుంజుకుందని కూడా గణాంకాలు తెలిపాయి. బెంగళూరు, హైదరాబాద్, పుణె నగరాల్లో గిరాకీ క్షీణించిందని బిలియన్ కెరీర్స్ నివేదిక తెలిపింది. ఇక దేశంలోని మొత్తం బ్లూ కాలర్ ఉద్యోగుల్లో మహిళలు కేవలం 15.74శాతం మాత్రమే ఉన్నారని, 84.26శాతం మంది పురుషులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# రతన్ టాటా వద్దకు పైలట్ల పంచాయతీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మానవ వనరుల విభాగం ఏకపక్ష నిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ యేడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించేజీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిరిండియా సవరించింది. ఈనిర్ణయాన్ని పైలట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోసియేషన్, ఇండియన్ పైలట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.



సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవంలేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని పిటిషన్‌లో వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగాతీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాములమేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.

# రెట్టింపవుతున్న టిసిఎస్ జీతాలు!

**ముంబై, ఏప్రిల్ 26:** అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో టెక్ కంపెనీలు ఎలాంటి సంచలన ప్రకటనలు చేస్తాయోనని ఉద్యోగులు కొంత కాలంగా భయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ గుడ్‌న్యూస్ అందించింది. ఇటీవల నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన అతిపెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడం, వారి వేతనాలను రెట్టింపు చేయాలని చూస్తోందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 6 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉన్న సంస్థ జీతాల విషయంలో ఉన్న అసమానతలను తగ్గించాలని కంపెనీ యోచిస్తోంది. కరోనా తర్వాత అట్రిషన్ భారీగా పెరిగిన తరుణంలో క్రొత్త నియామకాలకు ఎక్కువ వేతనాలు ఆఫర్ చేయడం కంటే ఉద్యోగులకు మంచి హైక్స్ ఇవ్వడం ఉత్తమంగా భావిస్తోంది.




కరోనా వల్ల పెరిగిన ఐటి ఉద్యోగుల డిమాండ్ కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగులు మరో కంపెనీలో ఎక్కువ శాతం జీతం ఆఫర్ చేస్తున్నారంటూ కంపెనీలు మారుతూ వచ్చారని టిసిఎస్ ముఖ్య మానవ వనరుల అధికార మిలింద్ లక్కడ్ అన్నారు. అయితే ప్రస్తుతం కంపెనీ అంతర్గతంగా ఉద్యోగుల్లో ఉన్న జీతాల అసమానతను తగ్గించేందుకు పరిహారాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతున్న సమయంలో వారి జీతం రెండింతలు అయ్యేందుకు అవకాశం కల్పిస్తూ, కంపెనీలోని వివిధ ప్రోగ్రాముల్లో ఎక్కువ మందిని ప్రవేశపెడుతోంది. వీటిని క్లియర్ చేసి ఉద్యోగుల సంఖ్య దాదాపు యేడాదికి కేవలం 10శాతంగానే ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 150 దేశాలకు చెందిన ఉద్యోగులు ఉండగా, వారిలో మహిళలసంఖ్య దాదాపు 35.7శాతమని కంపెనీ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.